కరీంనగర్ వార్త
మంగళవారం 18, అక్టోబర్ 2022 16 పేజీలు

## పంచాయతీ అవార్డులకు పోటీ పడాలి



16లో...

# లాభాల బంతి





**కోనరావుపేట,ప్రభాతవార్త:** వ్యవసాయ రంగంలో వస్తున్న ఆధునిక పద్ధతులను అవలంభిస్తూ రైతులు లాభాల బాట పడుతున్నారు. సంప్రదాయ పంటల సాగుకు స్వస్తి పలికి, ప్రత్యామ్నాయ పంటల సాగు పై రైతులు దృష్టి సారిస్తున్నారు. అధిక పెట్టుబడులు పెట్టి, పంట దిగుబడులు రాక, నష్టాల ఊబిలో కూరుకుపోకుండా వ్యవసాయాధికారుల సూచనలు, సలహాలను పాటిస్తూ, వ్యవసాయంలో ప్రత్యామ్నాయ పంటల పై మొగ్గు చూపుతున్నారు. అందులో భాగంగా ప్రత్యామ్నాయ పంట అయినా బంతి పూల తోటలను సాగు చేస్తూ, రైతులు రూ. లక్షల్లో లాభాలు గడిస్తున్నారు. కోనరావుపేట మండల కేంద్రంలో పలువురు బంతి పూల తోటలు సాగు చేస్తూ పలువురికి ఆదర్శంగా నిలుస్తున్న వారి పై 'వార్త' ప్రత్యేక కథనం.

2వ పేజీలో...

- సంప్రదాయ పంటల సాగుకు స్వస్తి
- ప్రత్యామ్నాయ పంటల పై దృష్టి
- తక్కువ పెట్టుబడి
- రూ. లక్షల్లో లాభసాటి
- ఆదర్శంగా నిలుస్తున్న కోనరావుపేట రైతులు
- పంటల మార్పిడి మేలంటున్న వ్యవసాయాధికారులు

## సెస్‌కు ఎన్నికలు

- నవంబర్‌లో నిర్వహిస్తామని తెలిపిన సహకార శాఖ
- ఎన్నికల కోసం ఎదురు చూస్తున్న ఆశావాహులు
- ఇప్పటి వరకు ఎలాంటి సమాచారం లేదు
- జిల్లాలో ప్రోటోకాల్, పలుకుబడి ఉన్న పదవులు

# ఎప్పుడో..?




2లో..

**సిరిసిల్ల బ్యూరో, అక్టోబర్ 17, ప్రభాతవార్త:** సహకార విద్యుత్ సరఫరా సంఘం (సెస్)కు పాలకవర్గ ఎన్నికలు ఎప్పుడు నిర్వహిస్తారనే అంశంపై గందరగోళం నెలకొంది. ఇప్పటి వరకు రాష్ట్ర సహకార శాఖ నుంచి సెస్‌కు ఎలాంటి సమాచారం లేకపోవడంతో ఎన్నికల నిర్వహణపై స్పష్టత లేకుండ పోయింది. సెస్‌కు నవంబర్‌లో ఎన్నికలు నిర్వహిస్తామని రాష్ట్ర సహకార శాఖ హైకోర్టుకు ఆఫిడవిట్ సమర్పించడంతో ఎన్నికలు జరుగుతాయని బావించారు. ఎన్నికల నిర్వహణకు సంబంధించిన వివరాలను సహకార శాఖ కోర్టుకు అందజేసింది. సెస్‌కు ఎన్నికలు జరుగుతాయనే ఉద్ధేశ్యంతో అన్ని పార్టీల నాయకులు పోటీపై ఆశలు పెంచుకున్నారు. సెస్ ఎన్నికల్లో పోటీకి ఈ సారి గతంలో ఎప్పుడు లేని విదంగా పోటీ నెలకొంది. సెస్ డైరెక్టర్‌గా పోటీ చేసేందుకు అనేక మంది ఆశావాహులు ఉత్సాహంగా ముందుకు వస్తున్నారు.

### ఆర్ఎఫ్‌సిఎల్ జాబ్స్ మాఫియాలో తెరపైకి వచ్చిన

## మరో రెండు వివాదాలు

- సొసైటీ సభ్యుల నుంచి లక్షల రూపాయలు వసూలు చేయడం ?
- ఫైవ్ స్టార్ కంపెనీ సబ్ కాంట్రాక్ట్ ఏ విధంగా ఇచ్చింది ?



16వ పేజీలో...

**గోదావరిఖని, ప్రభాతవార్త:** రామగుండం ఫర్టిలైజర్స్ కెమికల్స్ లిమిటెడ్ (ఆర్ఎఫ్‌సిఎల్) వివాదం కేసులో రోజుకో కోణంలో కొత్త కేసులు వస్తున్నాయి. తాజాగా సొసైటీ కార్మికుల నియామకంపై డబ్బులు వసూలు చేసే ప్రక్రియపై తీవ్రంగా చర్చ జరుగుతుంది. మరోకటి ఆర్ఎఫ్‌సిఎల్ నుంచి అధికారికంగా టెండర్ పొందిన ఫైవ్ స్టార్ లాజిస్టిక్స్ కంపెనీ కోట్లాది రూపాయలు తీసుకొని మరో ఇద్దరికి సబ్ కాంట్రాక్ట్ ఇవ్వడం ఏమిటనీ చర్చ జరుగుతుంది.

### ప్రజావాణిలో వచ్చిన సమస్యలను

## వెంటనే పరిష్కరించాలి

- జగిత్యాల జిల్లా కలెక్టర్ జి.రవి

**జగిత్యాల బ్యూరో, ప్రభాతవార్త :** ప్రజావాణి కార్యక్రమంలో ప్రజల నుండి వచ్చిన సమస్యలకు అధిక ప్రాధాన్యత ఇచ్చి వెంటనే పరిష్కారం చూపాలని జగిత్యాల జిల్లా కలెక్టర్ జి.రవి అధికారులను ఆదేశించారు.



16వ పేజీలో...

# లాభాల బంతి

మొదటి పేజీ తరువాయి...

కోనరావుపేట మండల కేంద్రానికి చెందిన నేరేళ్ల లింబయ్య గౌడ్ వృత్తి రీత్యా గీతాకార్మికుడు అయినప్పటికి, వ్యవసాయాధికారుల సూచన మేరకు తనకున్న 30 గుంటల్లో బంతి పూల తోట సాగు చేశాడు. దీంతో తోట పూలు అధిక దిగుబడులు రాకవడంతో ఒకే సీజన్‌లో రూ. లక్ష 50 వేలు లాభాలు పొందాడు. అదేవిధంగా అదే గ్రామానికి చెందిన ముదాం రవి తనకు ఎకరం భూమిలో బంతి తోట సాగు చేశాడు. తక్కువ పెట్టుబడి సాగిన ఈ పంటకు రూ.2 లక్షల 20 వేలు లాభాలు అర్జించాడు. పిట్టల శేఖర్ కూడా తన 10 గుంటల భూమిలో సైతం తోట సాగు చేసి, రూ. 20 వేల పైగా లాభం పొందినట్లు తెలిపారు. తెలంగాణ ప్రభుత్వం పంటల మార్పిడి పై రైతులు ప్రత్యేక దృష్టి సారించాలని సూచిస్తుండడంతో, వ్యవసాయాధికారులు, స్థానిక ప్రజాప్రతినిధుల సహకారంతో రైతుల్లో అవగహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. దీంతో వారి కల్పిస్తున్న అవగహనతో పంటల మార్పిడి చేయడంతో సత్ఫాలితాలు సాధిస్తున్నారు. బంతి పూల సాగుతో పలువురికి ఆదర్శంగా నిలుస్తున్న రైతులకు పాలకవర్గం ఆధ్వర్యంలో ఘనంగా సన్మానం చేశారు. గతంలో పత్తి , వరి , మొక్కజొన్ని,మిర్చి పంటలు సాగు చేసి తీవ్రంగా నష్టపోయారు. పంటల సాగు కోసం చేసిన అప్పులు సైతం మీదపడే పరిస్థితి నెలకొంది. దీంతో వ్యవసాయాధికారులు, ఉద్యానవన శాఖ అధికారులు ఇచ్చిన సలహాల మేరకు రెండేళ్లుగా బంతి పూల తోటలను సాగు చేస్తున్నారు. గతయేడాది ఎక్కువ లాభాలు వచ్చినప్పటికి, ఈ యేడాది కూడా పెట్టుబడుల కంటే ఎక్కువ లాభాలు పొందినట్లు రైతులు సంతోషం వ్యక్తం చేస్తున్నారు. ఇతర రైతులు సైతం సంప్రదాయ పంటల సాగును వదిలిపెట్టి, ప్రత్యామ్నాయ పంటల సాగు పై దృష్టి సారించాలని రైతులు, అధికారులు చెబుతున్నారు.

**లాభాసాటి పంటల పై దృష్టి సారించాలి: పోకల రేఖ సంతోష్, సర్పంచ్ కోనరావుపేట**



రైతులు సంప్రదాయ పంటల సాగు పై దృషి సారించకుండా లాభాసాటి పంటల పై ప్రత్యేక దృష్టి సారించాలి. అధికారుల సూచనలు పాటిస్తూ, వ్యవసాయ పద్ధతులను అవలంభించాలి.ఉద్యానవన శాఖ ఆధ్వర్యంలో పండ్ల. పూల,సుగంధ ద్రవ్యాలు,అయిల్‌పామ్ లాంటి పంటల పై రైతులు ఆసక్తి చూపాలి. టమాటా పంట సాగుకు రైతు రూ.1500లు చెల్లిస్తే, 8 వేల మొక్కల వరకు సబ్సీడి పై అందిస్తుంది. మిర్చి కోసం రూ.1280 రైతు చెల్లిస్తే, 6400 నారు అందిస్తుంది. వీటితో పాటు పనిముట్లు కూడా సబ్సీడి పై అందిస్తుంది.



**బంతి తోటతో లాభాలు: నేరేళ్ల లింబయ్య, రైతు కోనరావుపేట**



నాకున్న కొద్ది పాటి భూమిలో రెండేళ్లుగా బంతి పూల తోట సాగు చేశాను. మూడు నెలలు ఉండే ఈ పంటతో నాకు లాభాలు బాగానే వచ్చాయి. 30 గుంటల్లో పంట సాగు చేస్తే రూ. లక్షల పైగా లాభం వచ్చింది. ఉద్యానవన శాఖ, వ్యవసాయాధికారులు పూర్తి సహకారంతో ఈ లాభాలు గడించాను రైతులు కూడా ఒకే పద్దతితో పోకుండా ఇలాంటి పంటల పై దృష్టిసారించాలి.

**ప్రత్యామ్నాయ పంటల సాగు పై దృష్టి పెట్టండి:**
**- వెంట్రావమ్మ, వ్యవసాయాధికారి కోనరావుపేట**

రైతులు పంటల మార్పిడిలో భాగంగా ప్రత్యామ్నాయ పంటల సాగు పై దృష్టిపెట్టండి. వ్యవసాయశాఖ ఇచ్చే సలహాలు,సూచనలు పాటించడంతో పాటు సబ్సీడిని కూడా పొందాలన్నారు. కంది పంట, కూరగాయాల సాగులతో పాటు తక్కువ కాలవ్యవధి ఉన్న పంటల పై ప్రత్యేక దృష్టి సారించాలి. రైతుల సందేహాలుంటే ఫోన్‌లో కూడా సంప్రదించవచ్చు. లేక దగ్గరలో ఉన్న రైతు వేధికలో ఉన్న వ్యవసాయాధికారులను రైతులు కలువ వచ్చు.



# సెస్‌కు ఎన్నికలు ఎప్పుడో..?

మొదటి పేజీ తరువాయి...




నవంబర్ లేదా డిసెంబర్‌లో ఎన్నికలు ఉంటాయనే ఉద్దేశ్యంతో ప్రధాన రాజకీయ పార్టీలు టిఆర్ఎస్, బిజెపి, కాంగ్రెస్ నాయకులు సిద్దమవుతున్నారు. డైరెక్టర్‌గా పోటీ చేయాలని ఆశిస్తున్న అభ్యర్థులు తెరపైకి వస్తున్నారు. పార్టీల రహితంగా ఎన్నికలు జరుగుతున్న సెస్ ఎన్నికలు మాత్రం రాజకీయ రంగు పులుముకొంటుంది. ఈ సారి ఎన్నికలు పోటాపోటీగా జరిగే అవకాశం ఉంది. జిల్లాలో సెస్ పదవులకు ప్రోటోకాల్, గౌరవం ఉండడంతో ఎన్నికల షెడ్యూల్ ప్రకటిస్తే రసవత్తరంగా మారనుంది. సెస్ పరిధిలో 255 గ్రామాలు, రెండు మున్సిపాలిటీలు సిరిసిల్ల, వేములవాడ ఉన్నాయి. సెస్ సంస్థలో మొత్తం 2.69 లక్షల మంది సభ్యులున్నారు. జిల్లాలో విద్యుత్ బిల్లులు చెల్లించే వారు 1.60 లక్షల మంది వినియోగదారులు, ప్రతి నెలా 14 కోట్ల 70 లక్షల విద్యుత్ వినియోగం జరుగుతోంది. ప్రతి నెలా 12 కోట్ల 50 లక్షల విద్యుత్ బిల్లులు వసూలవుతాయి. సంస్థలో 372 మంది సిబ్బంది పని చేస్తున్నారు. సిబ్బందికి నెలనెలా జీతాలు 2.60 కోట్లు ఖర్చు అవుతుంది. సెస్ సంస్థకు జిల్లాలో శాశ్వత ఆస్తులు సుమారు 200 కోట్లపైనే ఉన్నాయి. ఇటీవల ప్రభుత్వం నియమించిన సెస్ పర్సన్ ఇంచార్జి కమిటీని హైకోర్టు రద్దు చేయడంతో ఎన్నికలు తప్పని సరిగా నిర్వహించాల్సి ఉంది. డిసెంబర్ మాసంలో ఎన్నికలు నిర్వహించే అవకాశాలు కనిపిస్తున్నాయి. అధికార టిఆర్ఎస్ పార్టీతో పాటు బిజెపి, కాంగ్రెస్ నాయకులు సెస్ ఎన్నికలపై ఆసక్తి చూపిస్తు ప్రత్యేక దృష్టి సారించారు. సెస్ పరిధిలో 1.96 లక్షల మంది ఓటర్లు ఉన్నారు. మునుగోడు ఉప ఎన్నికల తరువాత డిసెంబర్‌లో ఎన్నికలు నిర్వహిస్తారని బావిస్తున్నారు.

# ఆర్ఎఫ్‌సిఎల్ జాబ్స్ మాఫియాలో తెరపైకి వచ్చిన మరో రెండు వివాదాలు

మొదటి పేజీ తరువాయి...

మరోటి ఆర్ఎఫ్‌సిఎల్ నుంచి అధికారికంగా టెండర్ పొందిన ఫైవ్ స్టార్ లాజిస్టిక్ స్ కంపెనీ కోట్లాది రూపాయలు తీసుకొని మరో ఇద్దరికి సబ్ కాంట్రాక్ట్ ఇవ్వడం ఏమిటనీ చర్చ జరుగుతుంది. ఆర్ఎఫ్‌సిఎల్‌గా నామకరణం కాక ముందు భారత ఎరువుల కర్మాగారం (ఎఫ్‌సిఐ) ఆధీనంలో రామగుండం ఎరువుల కర్మాగారం కొనసాగింది. 1980 నుంచి యూరియా ఉత్పత్తి ప్రారంభం అయినప్పటికీ 1996 వరకు కొనసాగిన ఎఫ్‌సిఐ భరించలేని నష్టాల వల్ల శాశ్వతంగా మూసివేశారు. ఆ తరువాత 2011 తరువాత కేంద్రంలో నరేంద్ర మోడీ అధికారంలోకి వచ్చాక అప్పటి ఎంపీ జి.వివేక్ వెంకటస్వామి చేసిన రాజకీయ ఒత్తిళ్ల మూలంగా ఆర్ఎఫ్‌సిఎల్‌గా ఎరువుల కర్మాగారం పునర్ ప్రారంభించారు. మూతపడే నాటికి ఎఫ్‌సిఐలో ఉన్న 120 మంది హమాలీ కార్మికులను తిరిగి ఉద్యోగంలో చేర్చుకోవడానికి వారి వద్ద నుంచి సబ్ కాంట్రాక్టర్లు డబ్బులు వసూలు చేయడం, అది కూడా లక్షలాది రూపాయలు వసూలు చేయడం చర్చ నీయాంశం అయ్యింది. ఈ వివాదంపై రూపొందిన అఖిల పక్షం నాయకులు గత నాలుగు రోజుల క్రితం విలేకరుల సమావేశంలో 120 మంది సొసైటీ కార్మికుల నుంచి ఒక్కొక్కరికి 2లక్షల 35వేల రూపాయల చొప్పన వసూలు చేసినట్లు ప్రకటించారు. మొత్తం 120 మందికి 2.35లక్షల చొప్పన వసూలు చేసిన మొత్తం 2.82కోట్ల రూపాయలు అవుతుంది. ఈ మొత్తం వసూలు చేసిన సొసైటీ పెద్ద మనుషులు కంపెనీ సబ్ కాంట్రాక్టర్లు అయిన గుండు రాజు, మోహన్ గౌడ్‌కు 2,43,50,000 రూపాయలు ఇచ్చినట్లు సొసైటీ నాయకులు సిహెచ్.ఉపేందర్, స్థానిక పాత్రికేయుడు వంశీ సమక్షంలో సదరు కాంట్రాక్టర్లుకు ఇచ్చినట్లు, ఎమ్మెల్యేకు ఇచ్చిన లేఖలో హమాలీ సంఘం బహిరంగంగా ప్రకటించింది. అయితే 2.82కోట్ల రూపాయల నుంచి సబ్ కాంట్రాక్టర్లకు కూడా 120 మంది డబ్బులు అందలేదనేది తెలుస్తుంది. ఈ 120 మంది డబ్బులు ఇచ్చారా... లేదా అనేది స్పష్టం చేయాల్సిన బాధ్యత ఎఫ్‌సిఐ హమాలీ వర్కర్స్ సంఘంపై ఉంది. ఇందులో కొంత మంది ఇతరులకు ఉద్యోగాలు అమ్ముకోవడం






జరిగింది. వారు అమ్ముకున్న సొత్తు కూడా లక్షల రూపాయల చొప్పన వసూలు చేయగా అదీ కూడా కోట్ల రూపాయలకు చేరింది. ఇదంతా 120 మంది లెక్క స్పష్టం కావాల్సిన అవసరం ఉంది. ఇక సబ్ కాంట్రాక్టర్ల విషయానికి వస్తే 720 మందికి గేటు పాసులు ఇప్పించిన సబ్ కాంట్రాక్టర్లు ఎవరి నుంచి ఎంత వసూలు చేశారనేది కూడా స్పష్టత చేయాల్సి ఉంది. ఆర్ఎఫ్‌సిఎల్ నుంచి అధికారికంగా కాంట్రాక్టు పొందిన ఫైవ్ స్టార్ కంపెనీకి, ఇతరులకు సబ్ కాంట్రాక్ట్ ఇచ్చే అధికారం ఉందా అనేది ప్రధాన చర్చనీయాంశంగా మారింది. ఈ సబ్ కాంట్రాక్ట్ విషయంలో కూడా మోహన్ గౌడ్, గుండు రాజు ఫైవ్ స్టార్ కంపెనీకి సబ్ కాంట్రాక్ట్ పొందేందుకు 3.90కోట్ల రూపాయలు చెల్లించినట్లు ఇటీవల జరిగిన విలేకరుల సమావేశంలో అఖిల పక్షం కమిటీ నాయకులు వెల్లడించారు. ఇదంతా ఇలా ఉండగా, మరో 84 మంది దళారులు కూడా ఉన్నారని అఖిల పక్షం నాయకులు విలేకరులకు వెళ్లడించారు. అయితే వీరు దీపావళి వరకు డబ్బులు చెల్లిస్తామన్న డెడ్ లైన్ పెట్టడంతో దీపావళి పండుగ మరో వారం రోజుల గడువు ఉందని, ఈ సమస్య సత్వరం పరిష్కారం కావాల్సిన అవసరం ఉందని అఖిల పక్షం నాయకులు మాత్రం ఆందోళన చెందుతున్నారు. ఈ విషయంపై డబ్బులు చెల్లించాల్సిన సబ్ కాంట్రాక్టర్లు, సైలెంట్‌గా ఉన్న పైరవీకారులు, మధ్యవర్తులు డబ్బులు చెల్లించడంలో ఏ మేరకు ప్రయత్నం కొనసాగిస్తున్నారనేది తెలియడం లేదు. ఈ దీపావళి లోగా బాధితులకు డబ్బులు చెల్లించకుంటే తాము అఖిల పక్ష కమిటీ నుంచి స్వచ్ఛందంగా విరమించుకుంటామని అఖిల పక్ష కమిటీలో ఉన్న వామపక్షాల నాయకులు బహిరంగంగా ప్రకటిస్తున్నారు. కాగా ఆర్ఎఫ్‌సిఎల్ బాధితులు మాత్రం తమకు ఎప్పుడు ఎంత డబ్బు వస్తుందని ఆశగా ఎదురు చూస్తున్నారు.

# ప్రజావాణిలో వచ్చిన సమస్యలను వెంటనే పరిష్కరించాలి

మొదటి పేజీ తరువాయి...

**- ప్రజావాణికి 24 ధరఖాస్తులు - జగిత్యాల జిల్లా కలెక్టర్ జి.రవి**



సోమవారం జగిత్యాల జిల్లా కేంద్రంలో స్థానిక ఐఎంఏ హాల్లో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో జిల్లాలోని వివిధ ప్రాంతాలకు చెందిన 24 మంది ప్రజల సమస్యలకు సంబంధించిన ధరఖాస్తులను అదనపు కలెక్టర్లు బిఎస్.లత,అరుణశ్రీలతో కలిసి జిల్లా కలెక్టర్ స్వీకరించారు.ప్రజల నుండి అందిన ధరఖాస్తులను వెంటనే పరిష్కరించుటకు సంబంధిత శాఖలకు కలెక్టర్ తెలిపారు.ప్రజావాణిలో వచ్చిన ధరఖాస్తులను ప్రాధాన్యతతో వెంటనే పరిష్కరించాలని సంబంధిత అధికారులను జిల్లా కలెక్టర్ ఆదేశించారు. పెండింగ్‌లో ఉన్న సమస్యలకు అధిక ప్రాధాన్యత ఇచ్చి పరిష్కరించాలని సంబంధిత శాఖల అధికారులకు కలెక్టర్ సూచించారు.ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్లు బిఎస్.లత,అరుణశ్రీ,జగిత్యాల ఆర్‌డివోలు మాధురి, వినోద్‌కుమార్, జిల్లా అధికారులు,మున్సిపల్ కమిషనర్లు, కలెక్టరేట్ సిబ్బంది, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.



# తపాలా భీమాపై ప్రజలకు అవగాహన

## పలువురుకి తపాలా భీమా నమోదు

రామగిరి, అక్టోబర్ 17, ప్రభాతవార్త

తపాలా భీమాతో కుటుంబంకు కలిగే ప్రయోజనాలను సెంటీనరీకాలనీ పోస్టల్ కార్యలయ మేనేజర్ నరేంద్రచారి లద్నాపూర్ గ్రామ ప్రజలకు వివరించారు. వివరాల్లోకి వేళ్ళితే సోమవారం రామగిరి మండలంలోని లద్నాపూర్ గ్రామా పంచాయితీ కార్యలయంలో సర్పంచ్ బడికెల విజయ ఆధ్వర్యంలో తపాలా భీమాపై పథకంపై సెంటీనరీకాలనీ పోస్టల్ శాఖ వారు అవగాహనలు కల్పించారు. ముందుగా వారు మాట్లాడుతూ పేద, మధ్యతరగతి ప్రతి ఒక్కరు



తపాలా భీమాను కలిగి ఉండాలన్నారు. తపాలా భీమాతో ప్రతి భీమా దారుడి కుటుంబంకు భారోసా ఉంటుందన్నారు. తక్కువ ప్రీమియంతో తపాలా శాఖ నుంచి కల్పింస్తున్న భీమా ద్వారా కలిగే ప్రయోజనాలను ప్రజలకు వివరించారు. తపాల నుంచి కల్పిస్తున్న రెండు రకాల భీమాలకు 18సంవత్సరాల వయస్సు నుంచి 65సంవత్సరాల వయస్సు వారు అర్హులని అన్నారు మొదటిది రూ.399ల పథకంలో కలిగే ప్రయో జనాలు, అదే విధంగా రూ.299ల సంవత్సర కాలంలో పథకంలో కలిగే ప్రయోజ నాలను వివరించారు. అనంతరంలో గ్రామంలోని పలువురికి భీమాను నమోదు చేశారు. ఈ కార్యక్రమంలో పోస్టల్ శాఖ ఎస్‌పీఎం వనం రవీందర్ రావు, వెంకన్న, శ్రీనివాస్, శిరీష, సుష్మిత, జహూర్, అబ్బ శ్రీనివాస్, అనిల్, రమేష్, చాంద్ పాషా. తదితరులున్నారు.

## కళాకారుడి కుటుంబానికి ఆర్థిక సాయం అందజేత

చిగురుమామిడి, ప్రభాతవార్త



చిగురుమామిడి మండలం ఒగులాపూర్ గ్రామానికి చెందిన కళాకారుడు శాంకరి అశోక్ గత వారం రోజుల కిందట అకాల మరణం చెందగా వారి కుటుంబాన్ని సోమవారం రోజున గాగిరెడ్డిపల్లి కళాకారుల సంఘం పరామర్శించి కుటుంబానికి 11వేల రూపాయల ఆర్థిక నగదు సాయాన్ని అందజేశారు. తోటి కళాకారుడు అశోక్ మృతిపట్ల సంతాపాన్ని వ్యక్తం చేసి, చిత్ర పటానికి పూలమాల వేసి శ్రద్ధాంజలి ఘటించారు. భవిష్యత్‌లో వారి కుటుంబానికి తోచినంతలో కళాకారుల సంఘం అండగా ఉంటుందని అన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ బోయిని శ్రీనివాస్, కళాకారుల సంఘం సన్నీ పాల్గొన్నారు.

## ముదిరిన వివాదం, ఇద్దరి ఆత్మహత్యాయత్నం

### -పోడు భూమల సర్వేలో గొడవ

వీర్నపల్లి, ప్రభాతవార్త:



వీర్నపల్లి మండలం భూక్యతండా పరిధిలోని రాశిగుట్టతండాలో పోడు భూమల సర్వే వివాదం ముదిరింది. సోమవారం ఇద్దరు పోడు రైతుల ఆత్మహత్యాయత్నంతో ఉద్రిక్తత నెలకొంది. రాశిగుట్టతండాలో శివరాం, గంగారాం, భోజ్యా, రవిలు శివారులోని భూమిని సాగుచేస్తున్నారు. అయితే భూక్యతండాకు చెందిన పలువురు వ్యక్తులు ఉద్దేశ్య పూర్వకంగానే తమ భూమిని కబ్జాకు యత్నిస్తున్నారని బాధిత రైతులు ఆరోపించారు. భూమి సర్వేకు వచ్చిన అధికారులను వెనక్కి పంపించారని తండాలో పంచాయతీ నిర్వహించారు. తమకు న్యాయం జరగదేమోనన్న మనస్థాపంతో బాదవత్ శివరాం, కమలవ్వలు పొలంలో పురుగుల మందుతాగి ఆత్మహత్యా యత్నానికి పాల్పడ్డారు. గమనించిన స్థానికులు 108 వాహనంలో ఎల్లారెడ్డిపేటలోని ఓ ఆసుపత్రికి తరలించారు. చికిత్సకు నిరాకరించిన మహిళను ఎస్సై గూడ అపూర్వరెడ్డి పోలీసు వాహనంలో ఆసుపత్రికి పంపించారు. సర్వే విషయంలో గొడవలు పడొద్దని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎస్సైలు శేఖర్, మహేష్ తదితరులు పాల్గొన్నారు.

**-రంగంలోకి ప్రభుత్వ ఉద్యోగులు**

పల్లెల్లో పోడు భూములకు హక్కులు దక్కించుకోవాలనే ఉద్దేశ్యంతో ప్రభుత్వ ఉద్యోగులు సైతం పోటీ పడుతున్నారు. తమ కుటుంబ సభ్యుల పేర్లను నమోదు చేయించి సర్వే చేయిస్తున్నారు. తాయిలాలలను ఆశగా చూపుతూ ప్రలోభాలకు గురిచేస్తున్నారన్న ఆరోపణలు ఉన్నాయి. మండలంలోని బావుసింగ్‌నాయక్‌తండాలో కొందరు ప్రభుత్వ ఉద్యోగులు హక్కుల కోసం దరఖాస్తు చేసుకున్నారని పలువురు ఆందోళనకు దిగారు. అసలైన లబ్ధిదారులకు న్యాయం చేయాలని కోరారు.

## హోమియో వైద్య శిబిరానికి అనూహ్య స్పందన

### - హోమియో పతి వైద్యురాలు డాక్టర్ శ్రీవాణి

ముత్తారం, ప్రభాతవార్త.



మండలంలోని సీతంపేట గ్రామంలో సోమవారం నిర్వహించిన హోమియో వైద్య శిబిరానికి అనూహ్య స్పందన లభించింది. హోమియో వైద్య శిబి రాన్ని ఎంపిపి జక్కుల ముత్తయ్య పటేల్ ప్రారంభించారు. అనంతరం అయుష్ కర దీపిక పుస్తకాలను పంపిణీ చేశారు. ఈ వైద్య శిబిరంలో 350 మందికి ఉచితంగా వైద్య పరీక్షలు నిర్వహించి మందులను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో రామగుండం హోమియో డిస్పెన్సరీ వైద్యురాలు డాక్టర్ వినయ కుమారీ, సర్పంచ్ పులిపాక నగేష్, పంచాయతీ కార్యదర్శి శ్యాంపటేల్, ఉప సర్పంచ్ జక్కుల ఓదెలు, ఎఎన్‌ఎం దుర్గ, వైద్య సిబ్బంది, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

## మాజీ ఎమ్మెల్యే స్వర్గీయ దేశిని చిన్నమల్లయ్య జయంతి వేడుకలు

### గౌరవెల్లి ప్రాజెక్టుకు దేశిని పేరుపెట్టాలని జడ్పీటీసీ డిమాండు

చిగురుమామిడి, ప్రభాతవార్త





చిగురుమామిడి మండలం బొమ్మనపల్లి గ్రామ వాస్తవ్యులు స్వర్గీయ మాజీ ఎమ్మెల్యే దేశిని చిన్న మల్లయ్య 89వ జయంతి వేడుకలు సోమవారం రోజున గ్రామంలోని వారి విగ్రహం వద్ద కుటుంబ సభ్యులు, వివిధ రాజకీయ పార్టీల నాయకుల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా హాజరైన జడ్పీటీసీ గీకురు రవీందర్ దేశిని చిన్న మల్లయ్య విగ్రహానికి పూలమాల వేసి నివాళీ అర్పించారు. అనంతరం జడ్పీటీసీ మాట్లాడుతూ చిగురుమామిడి మండలం నుండి నిరాడంబర, నిస్వార్థ రాజకీయ నాయకుడిగా ఎదిగన చిన్న మల్లయ్య బొమ్మనపల్లి గ్రామానికి నాలుగు సార్లు సర్పంచ్‌గా, ఇందుర్తి పాత నియోజక వర్గానికి వరుసగా నాలుగు మార్లు ఎమ్మెల్యేగా గెలిచిన ఘనత చిన్న మల్లయ్యది అని కొనియాడారు. వారి పరిపాలన సమయంలో మండలంలో చేసిన అభివృద్ధి పనులు నేటి ప్రజాప్రతినిధులకు ఆదర్శమని అన్నారు. హుస్నాబాద్‌కు వరద కాలువ ద్వారా నీళ్ళు ఇవ్వాలని నాలుగు దశాబ్దాల ఉద్యమాన్ని కొనసాగించిన ఘనత చిన్న మల్లయ్య గారిదని, ప్రస్తుతం నిర్మాణం పూర్తి కావస్తున్న గౌరవెల్లి ప్రాజెక్టుకు స్వర్గీయ దేశిని చిన్న మల్లయ్య పేరు పెట్టాలని డిమాండు చేశారు. అనంతరం వారి సతీమణి దేశిని రాజేశ్వరమ్మను శాలువాతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ కానుగంటి భూంరెడ్డి, ఎంపిటీసీ మిట్టపల్లి మల్లేశం, ఫ్యాక్స్ చైర్మన్ జంగ వెంకట రమణారెడ్డి, గౌడ సంఘం మండల అధ్యక్షుడు తాళ్ళపెల్లి తిరుపతి, మాజీ ఎంపిటీసీ కత్తుల రమేష్, నాయకులు పన్యాల శ్యాంసుందర్‌రెడ్డి, బుర్ర శ్రీనివాస్, ఎండీ సర్వర్‌పాషా, ముంజ ప్రకాష్, దేశిని రాజయ్య, మామిడి వెంకటేష్, బుర్ర పర్శరాములు, తోడేటి శ్రీనివాస్, చట్ల సమ్మయ్య, దేశిని చిన్న మల్లయ్య కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# నేరాలు-దారుణాలు



## మాజీ సీఎండి కీశే.బిఎన్ రామన్‌కు నివాళ్ళు

రామగిరి, అక్టోబర్ 17, ప్రభాతవార్త



సింగరేణి సంస్థ మాజీ చైర్మెన్ కీశే.బిఎన్ రామన్‌కు ఆర్జీ3 ఏరియాలోని సింగరేణి అధికారులు నివాళ్ళు సోమవారం అర్పించారు. వివరాల్లోకి వేళ్ళితే రామగిరి మండలంలోని సింగరేణి సంస్థ ఆర్జీ3 ఏరియా కార్యలయంలో ముందుగా గత 1974 నుంచి 1978 వరకు సంస్థలో సీఎండిగా పని చేసిన బిఎన్ రామన్ ఆదివారం మరణించారని, ఈ క్రమంలో వారు చేసిన సేవలను గుర్తు చేసి వారికి నివాళ్ళు అర్పించారు. ఈ కార్యక్రమంలో ఆర్జీ3 ఏరియా ఫైనాన్స్ ఏజీయం శ్రీనివాసులు, స్థానిక డిస్పెన్సరీ డాక్టర్ కళ్యాణి చక్రవర్తి, పర్సనాల్ డిజియం విలాస్ శ్రీనివాస్ పొద్దార్, ఐఈడి చంద్రశేఖర్, సివిల్ ఎస్ఈ పద్మరాజు, ఎస్ఎస్ఓ ఇనుగాల లక్ష్మినారాయణ, ఈమని నాగేశ్వర్ రావు, పిడి సుధాకర్, ఉద్యోగులు తదితరులున్నారు.

## మత్స్య కార్మికుల అభివృద్ధి కొరకు ప్రభుత్వం కృషి

### -ఎంపీపీ బాలాజీరావు

సుల్తానాబాద్, ప్రభాతవార్త:



మత్స్య కార్మికుల అభివృద్ధి కొరకు ప్రభుత్వం నిరంతరం కృషి చేస్తుందని ఎంపీపీ పొన్నమనేని బాలాజీరావు అన్నారు. మున్సిపల్ పరిధిలోని స్థానిక వ్యవసాయ మార్కెట్ కమీటీ గ్రేప్స్ కార్మికులకు చేపపిల్లలు పంపిణీ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ 15బ్రౌసర్ గాను 73వేల చేపపిల్లలను పంపిణీ చేసినట్లు, మండల వ్యాప్తంగా 10లక్షల 80వేలు పంపిణీ జరుగుతుందన్నారు. ప్రభుత్వం ముదిరాజ్ కార్మికులకు చేపపిల్లలను అందిస్తూ వారికి పనిముట్లు సైతం అందించిందన్నారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ బుర్ర శ్రీనివాస్, ముత్యం రమేష్, డిఎఫ్ఓ భాస్కర్, మత్స్య పారిశ్రామిక సహకార సంఘం అధ్యక్షుడు శ్రీనివాస్, గరిగే శ్రీనివాస్, అంజయ్య, విశ్వనాథం, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## మద్యం బాటిల్లను దొంగిలించిన యువకుల అరెస్టు

సుల్తానాబాద్, ప్రభాతవార్త:

ఇటీవల మండలంలోని గర్రెపల్లి, సుల్తానాబాద్ వైన్‌షాప్‌లలో మద్య




బాటిల్లను దొంగతనం చేసిన ఘటనలో మున్సిపల్ పరిధిలోని శాస్త్రినగర్‌కు చెందిన యువకుడు సాయికిరణ్, మరొక మైనర్ జస్వంత్‌లను పోలీసులు పట్టుకొని అరెస్టు చేశారు. రాయల్‌స్టాగ్ 4ఫుల్ బాటిల్స్, రాయల్‌చాలెంజ్ ఒక ఫుల్ బాటిల్స్, బ్లెండర్స్‌ప్రైడ్ ఒక ఫుల్ బాటిల్ మొత్తం 6బాటిల్స్ వాటి విలువ 5,760రూపాయలు ఉంటుందని సీఐ ఇంద్రసేనారెడ్డి తెలిపారు. ముద్దాయిలను పట్టుకోవడంలో చాకచక్యంగా వ్యవహరించిన ఏఎస్సై తిరుపతి, శాంతయ్య, ముదావత్ తిరుపతినాయక్, గణేష్, అనితలను సీఐ అభినందించారు. ఈ కార్యక్రమంలో ఎస్సైలు ఉపేందర్‌రావు, వినీతలు ఉన్నారు.

# తెలంగాణ ఉద్యమకారులను ప్రభుత్వం ఆదరించాలి

### - వర్ధిల్లు తెలంగాణ కార్యనిర్వాహక అధ్యక్షురాలు జ్యోతిరెడ్డి

మంథని - ప్రభాతవార్త



తెలంగాణ రాష్ట్రం ఏర్పాటు కోసం తెలంగాణ మలివిడుత ఉద్యమంలో పాల్గొని జైలుకు వెళ్లినవారిని ఉద్యమంలోపోరాటం చేసినవారిని ప్రభుత్వం గుర్తించి వారికి అన్ని రకాలసౌకర్యాలు కల్పించాలని వర్ధిల్లు తెలంగాణ కార్యనిర్వాహక అధ్యక్షురాలు జ్యోతిరెడ్డి అన్నారు. సోమవారం మంథని పట్టణంలోని విద్యార్థి యువత కార్యాలయంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆమె పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ తెలంగాణ ఉద్యమ పోరాటంలో మగవాళ్లకు దీటుగా మంథనిలో మహిళలు పోరాడి జైలుకు వెళ్లారని అదేవిధంగా అనేక రకాల కేసుల్లో ఉండటం జరిగిందన్నారు. తెలంగాణ సాధించుకున్న తరువాత ప్రభుత్వం టిఆర్ఎస్ పార్టీ వారిని పట్టించుకోవటం లేదన్నారు. తెలంగాణ ఉద్ద్యమంల పోరాడిన వారికి ప్రభుత్వం ప్రతినెల రూ.10వేల పెన్షన్ ఇవ్వాలని అదేవిధంగా ఆర్టీసీ బస్సుల్లో, రైళ్లలో పాసులు ఇవ్వాలని, అర్హులైన వారికి డబల్ బెడ్రూం ఇండ్లు ఇవ్వాలని జాతీయ పండుగుల సందర్భంలోశాశ్వత ఆహ్వానితులుగా ఉండాలని అవస రమైన వారికి రిజర్వేషన్ల సౌకర్యం కల్పించా లన్నారు. ఉద్యమకారులకు సంబంధించిన డిమాండ్లను త్వరలలో నివేదిక రూపంలో ముఖ్యమంత్రి కెసిఆరకు అందించ నున్నామని ఆమె తెలిపారు. ఈ కార్యక్రమంలో వర్ధిల్లు తెలంగాణ వ్యవస్థాపక అద్యక్షుడు కొండేల మారుతి, బాసాని రాజయ్య, రాష్ట్ర కార్యదర్శి రామడుగు మారుతీరావు, రాజమౌళిగౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## గౌడ సంఘం కార్యవర్గం ఎన్నిక

కోనరావుపేట,ప్రభాతవార్త



కోనరావుపేట మండలం నిజామాబాద్ గ్రామ గౌడ సంఘం కార్యవర్గంను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. సోమవార ం స్థానిక గౌడ సంఘంలో నిర్వహించిన ఎన్నికల్లో అధ్యక్షుడిగా నెనర్ల శ్రీనివాస్గౌడ్, ఉపాధ్యక్షులుగా పాలకుర్తి రాజేశం గౌడ్, ముష్ణం రాజయ్యగౌడ్, ప్రధాన కార్యదర్శిగా తాళ్లపల్లి రాజయ్యగౌడ్, కోశాధికారిగా ముష్ణం శ్రీనివాస్గౌడ్,కార్యదర్శిగా గుండ తిరుపతిగౌడ్, కార్యవర్గ సభ్యులుగా నందగిరి నారాయణగౌడ్, దుర్గం చిరంజీవిగౌడ్, జవ్వాజి శ్రీనివాస్గౌడ్లు ఎన్నికయ్యారు. తమ ఎన్నికకు సహకరించిన సంఘ సభ్యులకు పాలకవర్గం కృతజ్ఞతలు తెలిపారు.

## విశ్వకర్మ బ్రహ్మణ సంఘం అధ్యక్షులుగా భాస్కర్

కోనరావుపేట, ప్రభాతవార్త



తెలంగాణ విశ్వకర్మ బ్రహ్మణ సంఘం రాజన్న సిరిసిల్ల జిల్లా అధ్యక్షుడిగా కోనరావుపేట మండలం వెంకట్రావుపేట గ్రామానికి చెందిన వంగల భాస్కర్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. సోమవారం వంగల భాస్కర్ను అధ్యక్షుడిగా నియమిస్తూ రాష్ట్ర అధ్యక్షులు కందుకూరి పుర్ణాచారి ఉత్వర్వులను జారీ చేశారు. ఈ సందర్భంగా భాస్కర్ మాట్లాడుతూ విశ్వకర్మల సమస్యల పరిష్కారం కోసం పోరాంట చేయడంతో పాటు వారి సంక్షేమం కోసం నిరంతరం పాటుపడతమన్నారు. తన ఎన్నికకు సహకరించిన ప్రతిఒక్కరికి ఆయన కృతజ్ఞతలు తెలిపారు.

## వరి ధాన్యం రవాణా కోసం కాంట్రాక్టర్ నియామకపు టెండర్లు తీసిన అదనపు కలెక్టర్

పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త.



వరి ధాన్యం రవాణా కోసం వచ్చిన టెండర్లను అదనపు కలెక్టర్ వి.లక్ష్మి నారాయణ సమీకృత జిల్లా కలెక్టరేట్లోని తన ఛాంబర్లో సోమవారం తెరిచారు. ఖరీఫ్ మార్కెటింగ్ సీజన్ 2022-23 కొరకు వరి ధాన్యం కొనుగోలు కేంద్రాల నుంచి రైస్ మిల్లులకు రవాణా చేసేందుకు కాంట్రాక్టర్ల నియామకపు టెండర్లు పిలవగా, జిల్లాలోని నాలుగు సెక్టార్లకు సంబంధించిన ఆన్లైన్లో వచ్చిన టెండర్లను అదనపు కలెక్టర్ అందరి సమక్షంల తెరిచి, కమీషనర్, పౌర సరఫరాల శాఖ హైదరాబాద్ వారు తుది నిర్ణయం కోసం సమర్పించారు. కార్యక్రమంలో జిల్లా పౌరసరఫరాల శాఖ అధికారి, జిల్లా మెనేజర్ తోట వెంకటేష్, టెండర్ కమిటీ సిబ్బంది ఉన్నారు.

## రైతుల ఖాతాల్లోకి పీయం కిసాన్ సమ్మాన్ నిధి

కోరుట్ల, ప్రభాతవార్త



ప్రధానమంత్రి కిసాన్ సమ్మాన్ నిధి ద్వారా రాష్ట్రంలోని 22లక్షల చిన్న, సన్నకారు రైతులకు నేరుగా ఖాతాల్లో జమ చేయడం పట్ల హర్షం వ్యక్తం చేస్తున్నట్లు భారతీయ జనతా కిసాన్మోర్చా అధ్యక్షుడు ఆకుల రంజిత్, మండలాధ్యక్షుడు రాజేందర్రెడ్డిలు అన్నారు. స్థానిక నందీ చౌరస్తాలో ప్రధాన మంత్రి మోదీ చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. ఈ కార్యక్రమంలో బీజేపీ జిల్లా కార్యదర్శి శీలం వేణుగోపాల్, సీనియర్ నాయకులు పీసరి నర్స య్య, సుదవేని మహేష్, బింగి వెంకటేష్, రాజమురళి, శేఖర్, జ్ఞానేశ్వర్, అశోక్, రమేష్, వెంకటి, శంకర్రెడ్డి, శ్రీనివాస్రావు, రాజేందర్, తహేర్, నాగరాజు, నర్స య్య, ప్రసాద్, సాగర్, రాజశేఖర్, సంతోష్, రాజు, గణేష్, రాజు, వెంకటేష్, తుక్కారెడ్డిలు పాల్గొన్నారు.

## సర్పంచ్ కుటుంబానికి రూ. కోటి ఎక్స్గ్రేషియా ఇవ్వాలి

కోరుట్ల, ప్రభాతవార్త



ఇబ్రహీంపట్నం మండలం మూలరాంపూర్ గ్రామానికి చెందిన సర్పంచ్ సంతోష్ ఆత్మహత య్ చేసుకోవడానికి కారణం టీఆర్ఎస్ ప్రభుత్వమని టీపీసీసీ నేత జువ్వాడి కృష్ణారావు అన్నారు. సోమవారం ఆయన విలేకర్లతో మాట్లాడుతూ బంగారు తెలంగాణ అని చెప్పే ముఖ్యమంత్రి గ్రామ పంచాయితీ పరిధిలో చేసిన వర్క్లకు ఎందుకు బిల్లుల ఇవ్వడం లేదన్నారు. తెలంగాణ రాష్ట్రం వచ్చాకా ముఖ్యమంత్రి కేసీఆర్ అప్పులకు గ్రామాల్లో సర్పంచ్లు బలికావాల్సి వస్తుందన్నారు. బిల్లులు రాక మూలరాంపూర్ సర్పంచ ఆత్మహత్య ముమ్మాటికీ ప్రభుత్వ హత్యఅన్నారు. సర్పంచ్ మృతి కారణం అయిన తెరాస ప్రభుత్వం సర్పంచ్ కుటుంబానికి, స్థానిక ఎమె ్మల్యే కల్వకుంట్ల విద్యాసాగర్రావు చొరువ చూపి రూ. కోటి ఎక్స్గ్రేషియా ఇప్పించాలన్నారు.

## పాఠశాలలకు వెంటనే నిధులు మంజూరు చేయాలి

రాయికల్, ప్రభాతవార్త

ప్రభుత్వ పాఠశాలకు పాఠశాల అభివృద్ధి కొరకు పాఠశాల గ్రాంటు నిధులు వెంటనే మంజూరీ చేయాలని టీఆర్టీఎఫ్ జగిత్యాల జిల్లా ప్రధాన కార్యదర్శి గుర్రం శ్రీనివాస్గౌడ్ ప్రభుత్వాని డిమాండ్ చేశారు. టీఆర్టీఎఫ్ సభ్యత్వ నమోదులో భాగంగా రాయికల్ మండల శాఖ ఆధ్వర్యంలో పర్యటించారు. ఈ కార్యక్రమంలో టీఆర్టీఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షులు బొల్లె చిన్నయ్య, జిల్లా బాధ్యులు పుర్నె శ్రీనివాస్, గుట్టు సత్యనారాయణ, రాజన్న, శేఖర్, రాజకిశోర్, పివి.రాం, గంగాధర్, రాజేందర్లు పాల్గొన్నారు.




## మంథని - గోదావరిఖని రోడ్డును బాగుచేయండి

మంథని రూరల్ - ప్రభాతవార్త



మంథని నుండి గోదావరిఖనికి వెళ్లే ప్రధానరహదారిని అధికారులు వెంటనే మరమ్మతు ్తలు చేసి బాగుచేయాలని కోరుతూ సోమవారం ఆర్అండ్బి అదికారులకు ఆమ్ ఆద్మీ పార్టీ నాయకుడు బూడిద తిరుపతి, తెలంగాణ లేబర్ పారీ ్ట మంథని ఇంఛార్జీ సంతోష్ వినతిపత్రం అందించారు. మంథని - గోదావరిఖని రోడ్డు చెడిపోయి గుంతలు ఏర్పడ్డాయని దీనితో ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని ఈ రోడ్డుపైన రాత్రి సమయంలో ది ్వచక్రవాహనదారులు అనేక ఇబ్బందులు పడుతున్నారని వారుపేర్కొన్నారు. పలు ప్రమాదాలు జరుగుతున్నాయని వెంటనే రోడ్డు మరమ్మత్తులు చేసి ప్రమాదాలు జరుగకుండా చూడాలని వారు కోరారు. ఈ కార క్రమంలో నాయకులు ముజీబ్, విరుగురాల ప్రసాద్, పోయిల తిరుపతి తదితరులు పాల్గొన్నారు.

## బాలికల పాఠశాల అదనపు గదుల నిర్మాణానికి భూమిపూజ

మంథని - ప్రభాతవార్త



మంథని పట్టణంలోని ప్రభుత్వ బాలికల పాఠశాలలో అదనపు గదుల నిర్మాణానికి సోమ వారం మున్సిపల్ చైర్పర్సన్ పుట్ట శైలజ భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మన ఊరు మన బడి కార్యక్రమం కింద జడ్పీచైర్మన్ పట్ట మధు సహాకారంతో మంజూరు అయిన నిధులతో మూడు తరగతి గదుల నిర్మాణం చేపట్టుతున్నట్లు ఆమె తెలిపారు. అనంతరం బాలికల పాఠశాలలోని తరగతి గదులను ఆమె పరిశీలించారు ఈ కార్యక్రమంలో జడ్పీటీసీ తగరం సుమలత శంకర్లాల్, సింగిల్విండో చైర్మన్ కొత్త శ్రీనివాస్, మున్సిపల్ వైస్ చైర్మన్ ఆరెపల్లి కుమార్తోపాటు ఉపాధ్యాయులు, కౌన్సిలర్లు పాల్గొన్నారు.

## టెన్నికాయిట్ విజేతలకు బహుమతులను అందజేసిన పుట్ట మధు

రామగిరి, అక్టోబర్ 17, ప్రభాతవార్త



మండలంలోని సెంటీనరీ కాలనీలో గల రాణిరుద్రమ దేవి క్రీడా ప్రాగణంలో రెండు రోజులుగా జరుగు తున్న టెన్నికాయిట్ పోటీలు సోమవారంతో ముగిసాయి. ఈ ముగింపు కార్యక్రమంకు ముఖ్య అతిథిగా హాజరైనా జిల్లా పరిషత్ పుట్ట మధుకర్ గత రెండు రోజులుగా పోటీల్లో పాల్గొన్న క్రీడాకారులనుద్దేశించి మాట్లాడారు. ప్రతి క్రీడాకారుడు ప్రతిభరు కనపర్చి చదువుతో పాటు క్రీడాల్లో రాణించాలన్నారు. అదే విధంగా క్రీడాల్లో తెలంగాణ పేరును జాతీయ స్థాయిలో నిలబెట్టాలన్నారు. అనంతరం గెలుపొందిన క్రీడాకారులకు బహుమతులతో పాటు ప్రశంస పత్రాలను అందించారు. ఈ కార్యక్రమంలో భూపాల్పల్లి జెడ్పి చైర్మెన్ జక్కు శ్రీహర్షిని, మార్కెట్ కమీటి చైర్మెన్ పూదరి సత్యనారాయణ, స్థానిక సర్పంచులు అల్లం పద్మ, పల్లె ప్రతిమ, తెరాసా అధ్యక్షులు శెకేంషి రవిందర్, వైస్ఎంపిపి శ్రీదేవి, పిఈటి తిరుపతి, జక్కు రాకేష్, భాస్కర్, ఆసం తిరుపతి, తదితరులున్నారు.

# జగిత్యాల వార్త

## ఆంగ్ల మాధ్యమ బోధకున్ని ఏర్పాటు చేసిన విద్యాధికారి

రుద్రంగి, ప్రభాతవార్త :



రుద్రంగి మండలం మానాల ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో ఆంగ్ల మాధ్యమ ఉపాధ్యాయుని కొరతను అధిగమించేందుకు ఇతర పాఠశాల నుండి డిప్యూటేషన్‌పై సర్దుబాటు చేసినట్లు రాజన్న సిరిసిల్ల జిల్లా విద్యాశాఖ అధికారి రాధాకిషన్ తెలిపారు. సోమవారం ప్రభుత్వం ఉన్నత పాఠశాలను జిల్లా విద్యాశాఖ అధికారి రాధాకిషన్ సందర్శించి వైస్ ఎంపీపీ పీసరి భూమయ్య కలిసి రెండో విడత విద్యార్థులకు ప్రభుత్వం అందిస్తున్న దుస్తులను విద్యార్థులకు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా డిఈవో రాధాకిషన్ మాట్లాడుతూ విద్యార్థులు భవిష్యత్ దృష్టితో రుద్రంగి పాఠశాలలోని ఇంగ్లీష్ టీచర్‌ను ప్రతి శనివారం విద్యార్థులకు పాఠాలు చెప్పే దిశగా పంపిస్తానని తెలిపారు. పాఠశాలలో గ్రంథాలయంలో ఏర్పాటు చేసి స్పెషల్ నిధులతో సంబంధించిన బుక్స్ జిల్లా కలెక్టర్‌తో మాట్లాడి పంపిస్తానని గ్రామస్తులు కూడా వినియోగించుకోవచ్చని తెలిపారు. కిచెన్ షెడ్ నిర్మాణం కాంట్రాక్టర్‌తో మాట్లాడి త్వరితగతిన పూర్తి చేయాలని ప్రజాప్రతినిధులను కోరారు. మధ్యాహ్నభోజనం పథకం అమలు తీరును పరిశీలించారు. ఈ కార్యక్రమంలో ఎంఈవో శ్రీనివాస్ దీక్షితులు, ప్రధానోపాధ్యాయులు మోహన్ నాయక్, పాఠశాల కమిటీ చైర్మన్ బుర్ర తిరుపతిగౌడ్, విడిసి చైర్మన్ గోపిడి రవీందర్‌రెడ్డి, వైస్ చైర్మన్ ఇండ్ల లస్మయ్య జక్కు మోహన్, పర్శరాం, గంగాధర్ తదితరులు పాల్గొన్నారు.

## రాజన్నను దర్శించుకున్న అడిషనల్ కలెక్టర్ ఖీమ్యా నాయక్

వేములవాడ, ప్రభాతవార్త :



వేములవాడ రాజన్నను సోమవారం జిల్లా అదనపు కలెక్టర్ ఖీమ్యా నాయక్ కుటుంబ సమేతంగా దర్శించుకున్నారు. ఆలయంలో స్వామివారికి కోడెమొక్కులు చెల్లించారు. గర్భాలయంలో స్వామివారికి ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం నాగిరెడ్డి మండపంలో అర్చకులు వేదోక్త ఆశీర్వచనం అందించగా ఆలయ అధికారులు స్వామివారి తీర్థ ప్రసాదాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ అధికారులు, రెవెన్యూ అధికారులు ఉన్నారు.

## మృతుని కుటుంబానికి ఆర్థిక చేయూత

చొప్పదండి ప్రబాతవార్త:



మండల పరిదిలోని మల్లన్నపల్లి గ్రామానికి చెందిన గోల్లె రాజయ్య ఆకల మరణం చెందడంతో వారి కుటుంబానికి కాంగ్రెస్ పార్టీ నియోజక వర్గ ఇంచార్జీ మేడపల్లి సత్యం అదేశాల మేరకు పార్టీ మండలశాఖ అద్యక్షులు ఇప్ప శ్రీనివాస్ రెడ్డి ఐదువేల రూపాయల నగదును అందజేసి మానవత్వాన్ని చాటకున్నారు. భవిష్యత్తులో వారి కుటుంబానికి కాంగ్రెస్ పార్టీ అండగా ఉంటుందని, వారి ఉన్నత చదువులకు కావల్సిన సహాకారం అందిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ శాఖ అద్యక్షులు జాడి రాజు, యూత్ కాంగ్రెస్ ఉపాధ్యాక్షులు గోల్లె సంపత్, నాయకులు జాడి బాపయ్య, రేగుల వేణు, బండారి రాజేశం, బండారి వినోద్‌రావు, బండారి క్రిష్ణ, గొల్లె సంపత్, ఆజయ్, ఆదిత్య, తదితరులు పాల్గోన్నారు.

## మోడీ చిత్రపటానికి పాలాభిషేకం

బీర్‌పూర్, ప్రభాతవార్త :



జగిత్యాల జిల్లా బీర్‌పూర్ మండల కేంద్రంలోని బిజెపి నాయకులు సోమవారం తెలంగాణ తల్లి విగ్రహం వద్ద ప్రధానమంత్రి నరేంద్రమోడీ చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా బీర్‌పూర్ మండల బిజెపి పార్టీ ఇంచార్జ్ చిలకమర్రి మదన్మోహన్ మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన 65 సంవత్సరాల వయస్సు కలిగిన ప్రతి ఒక్క రైతుకు పెన్షన్ వర్తింపచేస్తామని తెలపడం చాలా సంతోషంగా ఉందని, ఈ పథకం ద్వారా అనేక మంది భారతీయ రైతులకు లబ్ది చేకూరుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో బిజెపి మండల కిసాన్ మోర్చా అధ్యక్షులు మేడ జనార్ధన్, మండల ప్రధాన కార్యదర్శి ఆడెపు రమేష్, బిజెపి కార్యకర్తలు కొండ మల్లేష్, సత్యం, నరేంధర్, తిరుపతి పాల్గొన్నారు.

## పారదర్శకంగా డబుల్‌బెడ్రూం ఇండ్ల కేటాయింపు

### వెల్గటూర్ తహశీల్దార్ ఉయ్యాల రమేష్

వెల్గటూర్, ప్రభాతవార్త :



డబుల్ బెడ్‌రూం ఇండ్ల కేటాయింపు అత్యంత పారదర్శకంగాఆ జరిగిందని వెల్గటూర్ తహశీల్దార్ ఉయ్యాల రమేష్ తెలిపారు. సోమవారం జగిత్యాల జిల్లా వెల్గటూర్ మండలం కొండాపూర్ గ్రామాల్లో అర్హులైన 15 లబ్దిదారులకు లక్కీడ్రా ద్వారా ఇంటి నంబర్ కేటాయించి, లబ్దిదారులకు డబుల్‌బెడ్‌రూం ఇండ్లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా తహశీల్దార్ మాట్లాడుతూ గ్రామంలో విచారణ చేసి గ్రామసభ ద్వారా అభిప్రాయ సేకరణ చేసి చివరకు ఇండ్ల కేటాయింపు చేయడం జరిగిందని తహశీల్దార్ పేర్కొన్నారు. పోతరాజుల రమ, ఎనగందుల లక్ష్మి, తిరుమల, రేగుంట లక్ష్మి, ఇప్పల స్వప్న, సుంకే లక్ష్మి, చింతల లక్ష్మి, నిమ్మల విజయ, ఇప్పల చిన్నక్క, ఎండి వపర, దుర్గం కనుకమ్మ, ఎండి రసూల్ బి. ఇప్పల స్వరూప, ఇరుకుల్ల స్వప్న, నంది లక్ష్మి లబ్దిదారులకు డబుల్ బెడ్రూం ఇండ్లను అప్పగించినట్లు తహశీల్దార్ తెలిపారు.

## పారమిత పాఠశాలను సందర్శించిన అర్జున అవార్డు గ్రహీత

కరీంనగర్ రూరల్, ప్రభాత వార్త:



ప్రపంచ స్థాయి రైఫిల్ షూటర్, అర్జున అవార్డు గ్రహీత, బెంగళూర్‌కు చెందిన ప్రకాష్ నంజప్ప స్థానిక పద్మనగర్‌లోని పారమిత హెరిటేజ్ పాఠశాలను సందర్శించారు. విద్యార్థులు చదువుతో పాటు స్పోర్ట్స్, అథ్లెంటిక్ నందు చురుకుగా పాల్గొనాలని ఉపదేశించారు. అంతర్జాతీయ స్థాయి పోటీలలో తనకు కల్గిన అనుభవాలను పారమిత పాఠశాలలో విద్యార్థులతో పంచుకున్నారు. 2013లో దక్షిణ కొరియాలో జరిగిన ప్రపంచ కప్‌లో తను కాంస్య పథకం సాధించానని, చాలా తక్కువ తేడాతో వెండి పథకం కోల్పోయానని తెలిపారు. 2014లో గ్లాస్గోలో జరిగిన కామన్ వెల్త్ పోటీలలో వెండి పథకం సాధించడం విశేషమని, విజయాలకు గాను భారత ప్రభుత్వం 2017లో ఆయనకు అర్జున అవార్డుతో సత్కరించినని తెలిపారు. పారమిత హెరిటేజ్ పాఠశాలను సందర్శించిన సందర్భంగా యాజమాన్యం బెంగళూర్‌కు చెందిన ప్రకాష్ నంజప్పను ఘనంగా సత్కరించారు.

## తెలంగాణ ఉద్యమకారులకు సంక్షేమ బోర్డ్ ఏర్పాటు చేయాలి

### - తహశీల్ధార్‌కు జిల్లా అధ్యక్షులు ఐలయ్య యాదవ్ వినతి

ఓదెల, ప్రభాత వార్త:




ఓదెల మండలంలోని తహ శీల్ధార్ కార్యాలయంలో తహశీల్దార్ కె. రమేష్‌కు తెలంగాణ ఉద్యమకారుల సంక్షేమ బోర్డ్ ఏర్పాటు చేయాలని వినతి పత్రాన్ని తెలంగాణ ఉద్యమకారుల ఫోరం పెద్దపల్లి జిల్లా అధ్యక్షులు గుండేటి ఐలయ్య యాదవ్ అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.... సిఎం కేసీఆర్ తెలంగాణ రాష్ట్రం కోసం అనేక పోరాటాలు చేసి ఆర్థికంగా నష్టపోయిన ఉద్యమకారుల కోసం ఉద్యమకారుల సంక్షేమ బోర్డ్ ఏర్పాటు చేయాలని కోరారు. జిల్లాలోని ఉద్యమకారులు అందరూ ప్రజా ప్రతినిధులకు వినతి పత్రం కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉద్యమకారుల ఫోరం ఉపాధ్యక్షులు గట్ట సమ్మయ్య, పేరుమండి ఐలయ్య గౌడ్, తోట రాములు యాదవ్, ఫోరం కార్యదర్శులు చింతకుంట వెంకట్ రెడ్డి, ఆవుల కుమార్, ప్రత్యేక ఆహ్వానితులు పురుషోత్తం రెడ్డి, సంయుక్త కార్యదర్శులు పుప్పాల కరుణాకర్ రెడ్డి, రవీందర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# ద్విచక్ర వాహనాల దొంగ అరెస్టు

### - ఐదు మోటర్ సైకిళ్ళు స్వాధీనం

### - సైబర్ నేరగాళ్ళ పట్ల జాగ్రత్త వహించాలి : సిఐ ఇంద్రసేనా రెడ్డి

ఓదెల, ప్రభాత వార్త:

సైబర్ నేరగాళ్ళ పట్ల ప్రజలు జాగ్రత్త వహించాలని సుల్తానాబాద్ సిఐ ఇంద్రసేనా రెడ్డి తెలిపారు. ఓదెల మండలం పోత్కపల్లి పోలీస్ స్టేషన్‌లో సోమవారం విలేకరుల సమావేశంలో సిఐ ఇంద్రసేనా రెడ్డి మాట్లాడుతూ... ద్విచక్ర వాహనాల దొంగతనాలు, సైబర్ నేరగాళ్ళ పట్ల అప్రమత్తంగా ఉండాలని అన్నారు. మద్యానికి బానిసై ద్విచక్ర వాహనాల పోలీసులు దొంగతనానికి పాల్పడుతున్నా దొంగను పోత్కపల్లి పోలీసులు అదుపులోకి తీసుకుని అతని వద్ద నుండి ఐదు మోటార్ సైకిళ్ల స్వాధీనం చేసుకున్నట్లు సిఐ ఇంద్రసేనా రెడ్డి పేర్కొన్నారు. గూడెం గ్రామ శివారులో పోత్కపల్లి పోలీసులు వెహికల్ చెకింగ్ చేస్తుండగా పెద్దపల్లి జిల్లా ఓదెల మండలం శానగొండ గ్రామానికి చెందిన గుంటి



శ్రావణ్ (30) తండ్రి కీ.శే.సదయ్య (కూలి పని) అనే వ్యక్తి అనుమానస్పదంగా కనిపించడంతో సదరు వ్యక్తిని అదుపులోకి తీసుకుని విచారించగా జీలకుంట, శానగొండ గ్రామాలలో జరిగిన బైక్ దొంగ తనాలను తానే చేశానని నేరం ఒప్పు కున్నాడని సిఐ తెలిపారు. అంతేకాకుండా ఇంకా మూడు బైక్ దొంగతనాలను చేసినట్లు ఒప్పుకున్నడని, అందులో పిఎస్ పోత్కపల్లి - 02, పిఎస్ మంథని - 01, పిఎస్ బసంత నగర్ - 01, పిఎస్ ధర్మారం - 01. గతంలో కూడా ఇతను నేరాలలో చేశాడని, అందులో నాలుగు కేసులలో శిక్ష పడిందని పేర్కొన్నారు. గతంలో ఇతనిపై ఒక సస్పెక్ట్ షీట్‌ని ఓపెన్ చేశారని, గ్రామాలలో అను మానస్పందంగా సంచరించే వ్యక్తులు ఉన్నట్లయితే డయల్ 100కు సమాచారం అందించాలని తెలిపారు. అలాగే సైబర్ నేరగాళ్ళ వలన జాగ్రత్తలు పాటించి సెల్ ఫోన్ల ద్వారా అందిరికి ఓటిపిలు చెప్పవద్దని, సెల్‌ఫోన్ల ద్వారా ఆర్డర్లు ఇచ్చేటప్పుడు జాగ్రత్తలు పాటించాని, బెదిరింపులు, బ్లాక్ మెయిల్ వస్తే



కాకముందే 1903 డయల్ చేసి ఫిర్యాదు చేస్తే మళ్ళీ మన డబ్బులు మనకు వచ్చే అవకాశం ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో పోత్కపల్లి ఎస్ఐ లక్ష్మణ్, స్టేషన్ సిబ్బంది పాల్గొన్నారు. ఈ దొంగను పట్టుకోవడంలో చాకచాక్యంగా వ్యవహరించిన పోత్కపల్లి ఎస్ఐని పోలీస్ సిబ్బందిని ఏసిపి అభినందించి, రివార్డు అందించారు.




## జర్నలిస్టు నాయకులను కలిసిన సైదాపూర్ జర్నలిస్టులు

సైదాపూర్, ప్రభాతవార్త :



కరీంనగర్ ప్రెస్‌క్లబ్‌లో జిల్లా జర్నలిస్ట్ సంఘ నాయకులను శనివారం సైదాపూర్ మండల పాత్రికేయులు కలిసి అభినందించారు. టియుడబ్ల్యూజె (ఐజెయు) నూతన జిల్లా అధ్యక్షుడు తాడూరి కరుణాకర్, ప్రధాన కార్యదర్శి గాండ్ల శ్రీనివాస్‌లను జిల్లా కార్యవర్గ సభ్యుడు సారాబుడ్ల రాజిరెడ్డి అధ్వర్యంలో సైదాపూర్ మండల విలేకరులు కలిసి అభినందించారు. ఈ సందర్భంగా సైదాపూర్ విలేకరులు తమ సమస్యలపై జిల్లా నాయకులకు విన్నవించుకోగా సత్వరమే సమస్యను పరిష్కరించేందుకు కృషి చేస్తామని హామీ ఇచ్చినట్లు వారు తెలిపారు. అనంతరం సభ్యత్వాలు నమోదు చేసుకున్నట్లు వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో తిరుపతి, రాజాబాబు, కృష్ణహరి, శ్రీనివాస్, యాదగిరి, నమిండ్ల రాజేశ్వర్‌రావు, కరుణాకర్, చంద్రమౌళి, మహేందర్, బిక్షపతి, వినయ్ తదితరులు పాల్గొన్నారు.

## మునుగోడులో టిఆర్ఎస్ నాయకుల ప్రచారం

పెగడపల్లి - ప్రభాతవార్త :



మునుగోడు అసెంబ్లీ ఎన్నికల్లో టిఆర్ఎస్ అభ్యర్థికి మద్దతుగా జగిత్యాల జిల్లా ధర్మపురి నియోజకవర్గం పెగడపల్లి మండల టిఆర్ఎస్ నాయకులు ప్రచారం చేస్తున్నారు. సంక్షేమ శాఖ మంత్రి కొప్పుల ఈశ్వర్ ఆదేశానుసారం సోమవారం మునుగోడు నియోజకవర్గం చండూరు మున్సిపాలిటి 6 వార్డులో కౌన్సిలర్ కొన్‌రెడ్డి యాదయ్యతో కలిసి ప్రచారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో రైతు బంధు మండల అధ్యక్షులు ఉప్పుగండ్ల నరేంధర్ రెడ్డి, నాయకులు ఇరుగురాల ఆనందం ,బాలసాని శ్రీనివాస్ గౌడ్, వెల్మ సత్యనారయణ రెడ్డి, స్థానిక నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## కార్మిక సోదరుల కష్టనష్టాల్లో ఆడపడుచుగా అండగా నిలుస్తా

గోదావరిఖని, ప్రభాతవార్త.



కార్మిక సోదరుల కష్ట నష్టాల్లో ఆడ పడుచుగా అండగా నిలుస్తానని తెరాసా మహిళా నాయకురాలు, జడ్పిటిసి కందుల సంధ్యారాణి అన్నారు. సోమవారం సింగరేణి ఆర్జీ 1 పరిధిలోని జిడికె 2ఎ భూగర్భ గనిలోకి దిగి పని ప్రదేశాలకు వెళ్లి కార్మికుల కష్ట నష్టాలను, బొగ్గు ఉత్పత్తి తదితర విషయాలను ఆమె అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ సింగరేణిలో తెలంగాణ ప్రభుత్వం అందిస్తున్న సువర్ణ అవకాశమైన కారుణ్య నియామకాలలో మహిళలు ఉద్యోగ అవకాశాన్ని పొంది భయం లేకుండా బొగ్గు ఉత్పత్తిని చేస్తూ ప్రపంచానికి వెలుగు అందజేయాలని అన్నారు. సింగరేణి సంస్థలో మహిళా శక్తిని చాటి చెప్పాలని అన్నారు. మీ ఆడపడుచుగా ఆశీర్వదించి కార్మికులు తనకు అండగా నిలవాలని ఈ సందర్భంగా సంధ్యారాణి కోరారు. కార్యక్రమంలో వారితోపాటు మెనేజర్ వీరాస్వామి, డిప్యూటీ ఇంజనీర్ శంకర్, సెక్షన్ ఇంజనీర్ తిరుపతి తదితరులున్నారు.

## భగవద్గీత పుస్తకాల పంపిణి

చొప్పదండి ప్రభాతవార్త:



చొప్పదండి పట్టణానికి చెందిన ముని ఫిలిమ్స్ కార్పోరేషన్ నిర్వహకులు సామాజిక సేవకుడు రేపాల మునిందర్ భగవద్గీత పుస్తకాలను పంపిణి చేశారు. ఈ మేరకు ఆయన భగవద్గీత లోని సారాంశం హిందూ బంధువులకు తెలియాలనే సంకల్పంతో 116 పుస్తకాలను పంపిణి చేశారు. చొప్పదండి పట్టణానికి చెందిన జ్ఞాన సరస్వతి ఆలయ కమిటి నిర్వహకులు, అర్చకులు సింహచలం జగన్‌మోహన్‌స్వామి, ఆలయ కమిటి నిర్వహకులకు భగవద్గీత పుస్తకాలను పంపిణి చేశారు. భగవద్గీత పఠిస్తే మానసిక రుగ్మాతలు దూరమై ప్రశాంతత నూతన ఉత్సహము కల్గుతుందని అన్నారు. మరికొన్ని పుస్తకాలను కూడా అందజేస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో తెలుగు బాషా పండిత సంక్షేమ సంఘం రాష్ట్ర అద్యక్షులు సంబోజి శేఖర్, ఆర్యవైశ్య సంఘం నాయకులు బొల్లం సాంబమూర్తి, తదితరులు పాల్గొన్నారు.

## కేంద్ర ఎరువుల సబ్సిడి పంటకు 12వేలు

**- కిసాన్‌మోర్చా రాష్ట్ర ఉపాధ్యాక్షులు సింగిరెడ్డి క్రిష్ణారెడ్డి**

చొప్పదండి ప్రభాతవార్త:



ఎరువుల సబ్సిడి కేంద్ర ప్రభుత్వం ఒక్కో ఎకరానికి వరి పంటపై 12వేల రూపాయల సహాయం అందజేస్తుందని బిజేపి కిసాన్ మోర్చా రాష్ట్ర ఉపాధ్యాక్షులు సింగిరెడ్డి క్రిష్ణారెడ్డి అన్నారు. పిఎమ్ కిసాన్ సమ్మాన్ నిధి 12వవిడత నిధులు విడుదలైన సందర్బంగా మండల పరిధిలోని రాగంపేట గ్రామంలో నరేంద్రమోడి చిత్రపటానికి పాలాబిషేకం చేసి స్వీట్లు పంపిణి చేశారు. ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతూ అంతర్జాతీయ మార్కెట్‌లో 3వేల రూపాయలు లభించే యూరియా బస్తా 266 రూపాయలకు, 3850 రూపాయలకు లభించే యూరియ బస్తా, 1350 రూపాయలకు రైతులకు మోడి ప్రభుత్వం ఇస్తుందని ఒక ఎకర వరి పంటకు 4 యూరియ, 1 డిఎపి, 1 పోటాష్ వాడే రైతుకు 12 వేల రూపాయలకు పైగా లబ్ది కలుగుతుందని అన్నారు. అనంతరం పిఎమ్ కిసాన్ లబ్దిదారుడు సన్నకారు రైతు దీకొండ లక్ష్మణ్‌ను సన్మానించారు. ఈ కార్యక్రమంలో బిజేపి కిసాన్ మోర్చా మండలశాఖ అద్యక్షులు తోట కోటేష్, పబ్బ రవీందర్, మ్యాకల కనుకయ్య, అమరగాని కొమురయ్య, ముంజాల అశోక్, సిరవేణి రాజేశం, సిరవేణి పోచయ్య, గొల్లపల్లి మునిందర్, ఎలిగేటి శ్రీనివాస్, పులి రాజయ్య, మామిడి గంగయ్య, సిరవేణి ఎల్లయ్య, మ్యాకల మల్లేశం, నిమ్మల మల్లేశం, సిరవేణి ఎల్లయ్య, లచ్చయ్య తదితరులు పాల్గొన్నారు.

## ఫోటోగ్రఫీ, షార్ట్ ఫిలిమ్స్‌పోటీలు

ప్రభాతవార్త, ఇల్లందకుంట:




ఈ నెల 21న జరిగే పోలీస్ అమరవీరుల సంస్మరణ దినోత్సవాన్ని పురస్కరించుకొని కరీంనగర్ జిల్లా పరిధిలోని విద్యార్థినీ విద్యార్థులకు యువతకు ఔత్సాహిక ఫోటోగ్రాఫర్లకు కరీంనగర్ పోలీస్ ఆధ్వర్యంలో ఫోటోగ్రఫీ, షార్ట్ ఫిలిమ్స్ పోటీలు నిర్వహించబడునని కరీంనగర్ సిపి వి.సత్యనారాయణ ఒక ప్రకటనలో తెలిపారు. పోలీసుకు సంబంధించిన అంశంతో 2021 సంవత్సరం నుండి ప్రస్తుత సంవత్సరం వరకు తీసిన ఫోటోలను, షార్ట్ ఫిలిమ్స్( తెలుగు, ఇంగ్లీష్, ఉర్థూ భాషలలో 3 నిమిషాల నిడివిగల ) వీడియోలను తమ పూర్తి వివరాలతో ఫోటోలో చూపిన గూగుల్ లింక్ ద్వారా ఈనెల 19 సాయంత్రం 6 గంటలలోపు పంపించగలరని కోరుతున్నారు.

## జగిత్యాల పట్టణ ట్రాఫిక్ ఎస్సై ఎల్.రామ్‌కు సేవా పథకం

జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :

జగిత్యాల ట్రాఫిక్ ఎస్సైగా భాద్యతలు తీసుకొన్న యల్.రామ్ విధి నిర్వహణలో అనతి కాలంలోనే 1400 కేసులు పరిష్కరించి,పెండింగ్ చాలన్ల చెల్లింపులో ఉత్తమ సేవలందించినందుకు రాష్ట్ర డిజిపి మహేంధర్ రెడ్డి,ఎస్పై రామ్‌ను సేవా పథకానికి ఎంపిక చేశారు.

## దళిత బంధు పథకంలో ఎమ్మెల్యేల ప్రమేయాన్ని తొలగించాలి

**దళిత బంధు లబ్దిదారుల ఎంపిక కలెక్టర్ ద్వారా జరపాలి**

**ఎమ్మార్పీఎస్ జాతీయ ప్రధాన కార్యదర్శి కొండ్ర శంకర్**

ఎలిగేడు,ప్రభాతవార్త :



దళిత బంధు పథకంలో జరుగుతున్న అవినీతి,అక్రమాలకు అడ్డుకట్ట వేసి అసలైన లబ్ధిదారులకు ఫలాలు అందేలా చర్యలు చేపట్టాలని ఎమ్మార్పీస్ నాయకులు డిమాండ్ చేశారు. ఈ మేరకు సోమవారం జిల్లా కలెక్టరును కలిసి వినతి పత్రం సమర్పించారు. అనంతరం జాతీయ ప్రధాన కార్యదర్శి కొండ్ర శంకర్ మాట్లాడుతూ దళితబంధు పథకం లబ్ధిదారుల ఎంపిక బాధ్యతలను ఎమ్మెల్యేలకు ఇవ్వడం వల్ల కేవలం టిఆర్ఎస్ పార్టీకి చెందిన కార్యకర్తలు,నాయకులకు మాత్రమే పథకాలు వర్థిస్తున్నాయని,దీనివల్ల నిజమైన దళితులకు అన్యాయం జరుగుతోందని ఆరోపించారు. జిల్లా కలెక్టరును చైర్మనుగా నియమించి స్థానిక ఎంపీడీవోల ద్వారా లబ్ధిదారులను ఎంపిక చేసి రుణాలను మంజూరు చేయాలని కోరారు. దళిత సంఘాల నాయకులను కలుపుకొని దళితబంధు పథకం అమలుపై అధ్యాయనం చేయాలని ఈ సందర్భంగా ఆయన వివరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఇన్చార్జి పెరిక నవీన్,పెద్దపల్లి నియోజకవర్గ ఇన్చార్జి కొండ్ర నాగరాజు, తాళ్లపల్లి అంజయ్య, యువసేన జిల్లా అధ్యక్షులు కనుకుంట్ల సంపత్, పెరిక మధుకర్,రాజయ్య పాల్గొన్నారు.

## ట్రాక్టర్ ధ్వంసం చేసిన వ్యక్తులపై కేసు నమోదు

వీణవంక, ప్రభాత వార్త:

వీణవంక మండలం దేశాయిపల్లి గ్రామ శివారులో ఆదివారం జరిగిన ప్రమాదంలో కాంపెల్లి కొమురయ్య అనే వ్యక్తి మృతి చెందిన సంఘటనలో అదే గ్రామానికి చెందిన కాంపెల్లి మల్లయ్య, నరేష్, రమేష్, రాజు, పూదరి రాజేందర్, రజనీకాంత్, తోట రాజు, కాంతాల రామ్ రెడ్డి, పాకాల శ్రీనివాస్ రెడ్డి, గాలేటి సురేందర్ రెడ్డిలు ట్రాక్టర్‌ను ధ్వంసం చేయడంతో పాటు పోలీసుల విధులకు ఆటంకం కలిగించినందున పై పదిమందిపై సోమవారం కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ శేఖర్ రెడ్డి తెలిపారు.

## ఓదెల మల్లన్న దేవుని ముద్రించిన తపాలా కవర్ విడుదల

**- సూపరిండెంట్ వెంకటేశ్వర్లు**

ఓదెల, ప్రభాత వార్త:



ఓదెల మండల కేంద్రంలో సోమవారం ఓదెల తపాలా కార్యాలయంలో పెద్దపల్లి పోస్టల్ సూపరిండెంట్ యడమ వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో జిల్లాలోని అతిపెద్ద శైవ క్షేత్రమైన శ్రీ మల్లిఖార్జున స్వామి దేవాలయం మీద ప్రత్యేక తపాలా కవర్ విడుదల చేశారు. ఈ సందర్భంగా మాజీ సర్పంచ్ ఆకుల మహేందర్ పోస్ట్ ఆఫీస్ అధికారులకు, సిబ్బందికి మల్లిఖార్జున స్వామిని పోస్టల్ కవర్‌పై ముద్రించడం పట్ల వారికి ప్రత్యేక అభినందనలు తెలిపుతూ మండల కేంద్రంలోని ఓదెలలో సబ్ పోస్ట్ ఆఫీస్ ఏర్పాటుకు సహకరించాలని కోరారు. ఈ సందర్భంగా సూపరిండెంట్ వెంకటేశ్వర్లు మాట్లాడుతూ... తెలంగాణ శ్రీశైలంగా ప్రసిద్ధి చెందిన ఓదెల మల్లన్న దేవాలయం మీద ప్రత్యేక పోస్టల్ కవర్ విడుదల చేయడం చాలా సంతోకరమైన విషయమని అలాగే ఓదెల మల్లన్న పేరు దేశ వ్యాప్తంగా ఇప్పుడు ఎంతో ప్రాముఖ్యత పెరుగుతుందని అన్నారు. తపాలా కవర్‌పై శ్రీ మల్లిఖార్జున స్వామి ఫోటోను ముద్రించడం కొరకు సహకరించిన పోస్ట్ ఆఫీస్ అధికారులకు, సిబ్బందికి, ఆలయ ఈవో సదయ్యతో పాటు పలువురు నాయకులు, ప్రజలు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. అనంతరం ఓదెల శ్రీ మల్లిఖార్జున స్వామిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పెద్దపల్లి పోస్టల్ అసిస్టెంట్ సూపరిండెంట్ ఆకుల సునీల్, జమ్మికుంట పోస్టల్ ఇన్స్పెక్టర్ నరేష్ అరికాల, ఓదెల శ్రీ మల్లిఖార్జున స్వామి ఆలయ ఈవో బొడక సదయ్య, ఓదెల మాజీ సర్పంచ్ ఆకుల మహేందర్, ఎంపిటిసి లక్ష్మి చిన్నస్వామి, ఉప సర్పంచ్ కుమార్, పాలకవర్గ సభ్యులు కనికిరెడ్డి సతీష్, చింతం వెంకటస్వామి, అసిస్టెంట్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ ముద్దసాని కుమారస్వామి, పోత్కపల్లి సబ్ పోస్ట్ మాస్టర్ అవిడపు స్వామి, విద్యాసాగర్, మహేందర్ రెడ్డి, పోస్ట్ మాస్టర్ సుత్రాల రవి, ప్రకాష్ నాయక్, ఇతర బిపియం, ఏబిపియంలు, ఇతర తపాలా సిబ్బంది పాల్గొన్నారు.

## మధ్యాహ్న భోజనం పరిశీలన



**పెగడపల్లి - ప్రభాతవార్త :**
మండల కేంద్రంలోని జిల్లా పరిషత్, ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు అందిస్తున్న మధ్యాహ్న బోజనాన్ని ఫుడ్ సెఫ్టీ అధికారి డాక్టర్ అనూష సోమవారం పరిశీలించారు. ఈ సంర్బంగా విద్యార్థులతో మాట్లాడి వివరాలు తెలుసుకున్నారు. మధ్యాహ్న బోజనం సరకులను, వాటికి సంబంధించిన రికార్డులను పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు లచ్చయ్య, మధుసూదన్ రెడ్డి, ఉపాధ్యాయులు తదితరులు ఉన్నారు.

## సీతారామాంజనేయ స్వామి గుడి నిర్మాణానికి విరాళాల అందజేత



**ముత్తారం, ప్రభాతవార్త.**
ముత్తారం మండలంలోని ఖమ్మంపల్లి గ్రామంలో నూతనంగా నిర్మిస్తున్న శ్రీ ప్రసన్న సీతారామాంజనేయ స్వామి దేవాలయ నిర్మాణం కోసం వరంగల్‌లోని ఎస్ఆర్ విద్యాలయాల అధినేత సుమతి వర్ధారెడ్డి 1.50లక్షల రూపాయలు ఖమ్మంపల్లి వాస్తువ్యులు, వరంగల్ నివాసంలో ఉంటున్న చంద్రుపట్ల రమణారెడ్డి 2లక్షల రూపాయల విరాళం, అలాగే తీర్థాల శ్రీనివాస్, తీర్థాల తిరుపతి, తీర్థాల ప్రశాంత్ ఆలయానికి కమాన్, మేయిన్ గేట్ నిర్మాణం కోసం విరాళాన్ని ప్రకటించారు. మర్రి చందనా (రాజేశ్వరీ) 21016 రూపాయల విరాళాన్ని అందజేశారు. ఈ సందర్భంగా విరాళాలలు అందించిన దాతలకు ఆలయ కమిటీ సభ్యులు, గ్రామస్థులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా వారిని ఆలయ కమిటీ సభ్యులు, గ్రామస్థులు అభినందించారు.

## క్యాన్సర్ బాధిత కుటుంబానికి ఆర్థిక సహాయం



**గోదావరిఖని, ప్రభాతవార్త.**
క్యాన్సర్ వ్యాధితో బాధ పడుతున్న కొసరి సతీష్‌కు గాండ్ల కుల సంఘం ఆధ్వర్యంలో ఆర్థిక సహాయం అందజేసినట్లు రామగుండం నియోజక వర్గ అధ్యక్షులు బొల్లం ఉమాశంకర్ తెలిపారు. ఆదివారం బాపూజీనగర్‌లోని కొసరి సతీష్ నివాసంకు వెళ్లి అతనికి 42500 రూపాయలను ఆర్థిక సహాయంగా అందజేశారు. గాండ్ల కుల సభ్యుడు క్యాన్సర్ వ్యాధితో బాధ పడుతున్నాడని సమాచారం తెలియగానే అతన్ని ఆదుకునేందుకు కుల సభ్యులు ముందుకు వచ్చి విరాళాలు అందజేశారని అన్నారు. ఈ కార్యక్రమంలో రామగుండం నియోజక వర్గ గాండ్ల సంఘం ప్రధాన కార్యదర్శి పిల్లలమర్రి రమేష్, పెద్దపల్లి జిల్లా గాండ్ల సంఘం వర్కింగ్ ప్రెసిడెంట్ చంద్రమోహన్, ప్రధాన కార్యదర్శి సంగెం నగేష్, సతీష్, నర్మెట శేఖర్, భద్రయ్య, అనిశెట్టి శ్రీనివాస్, పోతునూరి శ్రీధర్, నునిగొండ రాధాక్రిష్ణ, జక్కం సత్యనారాయణ, లెక్కల శేఖరయ్య తదితరులున్నారు.

## ప్యాక్స్ ద్వారానే వరిధాన్యం కొనుగోలు కేంద్రం ఏర్పాటు చేయాలి



**తంగళపల్లి, ప్రభాతవార్త**
తంగళపల్లి మండల కేంద్రంలో గత ఆరు సంవత్సరాలుగా ఐకెపి ద్వారా వరిధాన్యం కొనుగోలు కేంద్రాన్ని గ్రామ మహిళా సమైక్య సంఘాల ద్వారా కొనుగోలు చేశారు. ధాన్యం కొనుగోలు కేంద్రం నిర్వహించడం మాతో సాధ్యం కాదని సిరిసిల్ల పిఎసిఎస్ ద్వారా నిర్వహించాలని సోమవారం తంగళపల్లి గ్రామానికి చెందిన మహిళా సమైక్య సంఘాల అధ్యక్షులు మరియు సిఎలు మరియు కార్యవర్గ సభ్యులు సిరిసిల్ల ప్యాక్స్ కార్యాలయానికి వచ్చి ప్యాక్స్ వైస్ చైర్మన ఎగుమామిడి వెంకటరమణారెడ్డి, సిఈవో బుర్ర నరేష్‌లకు వినతిపత్రం ఇచ్చారు. దీనికి వైస్ చైర్మన్ స్పందించి ఇట్టి వినతిపత్రాన్ని గ్రామపంచాయతీ తీర్మాణ కాపీని చైర్మన్ మరియు పాలకవర్గం దృష్టికి తీసుకెళ్లి అధికారుల ఆమోదంతో వరిధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించి స్థానిక ప్రజాప్రతినిధుల సహకారంతో రైతులకు ఎలాంటిఇబ్బంది కలగకుండానిర్వహిస్తామని, రైతులు సహకరించాలని తెలిపారు.

## ఇంటర్ స్టేట్ కరాటే పోటీల్లో ప్రతిభ



**గోదావరిఖని, ప్రభాతవార్త.**
ఈ నెల 16న ఒకినావా మార్షల్ ఆర్ట్స్ అకాడమీ సికింద్రబాద్ ఆధ్వర్యంలో సికింద్రబాద్ రైల్వే ఇండోర్ స్టేడియంలో ఎస్‌సి రైల్వే స్పోర్ట్స్ కాంప్లెక్స్ రైలు నిలయంలో తెలంగాణ ఇంటర్ స్టేట్ కరాటే ఛాంపియన్ షిప్ 2022 పోటీలను నిర్వహించారు. ఈ పోటీలకు తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, కర్ణాటక విద్యార్థినీ, విద్యార్థులు దాదాపు 800 మంది పాల్గొనగా ఇందులో గోదావరిఖనికి చెందిన ఒకినావా మార్షల్ ఆరట్స్ అకాడమీ రెడ్ డ్రాగన్ కరాటే ఇన్స్టిట్యూట్‌కు చెందిన 18 ంది విద్యార్థినీ, విద్యార్థులు తమ ప్రతిభ కనబరిచారు. పి.కిరణ్మయి, టి.తోని, నిత్య, జి.సహర్ష, ఎన్.ఆదిత్య, జి.అంజలి, ప్రియ, ఎన్.ఆధ్యాశ్రీ, ఎ.వర్షిణి, ఎల్.వర్ధన్, టి.నవదీప్ రెడ్డి, ఎస్.అక్షయ, ఎ.అశ్వత్ తేజ, కె.సుస్రుత్, జి.అక్షయ్ పటేల్, సిహెచ్.శ్రీశాంత్ రెడ్డి, ఎ.ప్రజయ్ తమ ప్రతిభను కనబరిచి మెడల్స్ సాధించారు. కాగా వీరిని ఒకినావా మార్షల్ ఆర్ట్స్ అకాడమీ ఆల్ ఇండియా గ్రాండ్ మాస్టర్ ఎ.శ్రీనివాసన్, డిప్యూటీ గ్రాండ్ మాస్టర్ సిహాన్, ఎస్.సంపత్ కుమార్, ఫౌండర్ రెడ్ డ్రాగన్ కరాటే ఇన్స్టిట్యూట్ సిహాన్ కె.మొండయ్య, విశ్వ భారతి హైస్కూల్ చైర్మన్ యాదగిరి గౌడ్, సీనియర్ కోచ్ క్రాంతి కుమార్, తల్లిదండ్రులు అభినందించారు.

## మహిళకు విల్ చైర్ వితరణ



**సైదాపూర్, ప్రభాతవార్త ః**
సైదాపూర్ మండలంలోని గొడిశాల గ్రామానికి చెందిన గుర్రం కనుకమ్మ అనే మహిళ పక్షపాతంతో భాదపడుతుండగా అలయ ఫౌండేషన్ అధ్వర్యంలో విల్ చైర్‌ను సోమవారం అందజేసినట్లు కో-అర్డీనేటర్ గాదె గుణసాగర్‌నేత తెలిపారు. గొడిశాల గ్రామానికి చెందిన గుర్రం కనుకమ్మకు గత కొన్ని రోజుల క్రితం పక్షవాతం రాగా ఆలయ ఫౌండేషన్‌ను సంప్రదించగా ఫౌండేషన్ మార్గదర్శకులు పరికిపండ్ల నరహారి (ఐఎఎస్) సూచన మేరకు ఆమెకు విల్ చైర్‌ను అందజేసినట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో జీడి వెంకటస్వామి, పోరెడ్డి తిరుపతిరెడ్డి, తాళ్ళపల్లి సురేష్‌గౌడ్, ఊకంటి రఘు, గుర్రం మహేష్‌గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## లంపిస్కిన్ వ్యాధి నివారణ టీకాల పంపిణీ



**పెగడపల్లి - ప్రభాతవార్త :**
మండలంలోని నామాపూర్ గ్రామంలో ఆవులు, లాగేలకు లంపి స్కిన్ వ్యాధి నివారణ టీకాల పంపిణీ కార్యక్రమాన్ని సర్పంచ్ ఇనుగండ్ల మోహన్‌రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా పశువులకు టీకాలు వేసారు. ఈ కార్యక్రమంలో పశు వైద్య సిబ్బంది ఓఎస్ వినీత్, గోపాలమిత్ర జానీ పాష, నాయకులు అక్కినపల్లి రాయమల్లు, గంగరాజం, రవీందర్ రెడ్డి, లింగారెడ్డి , రైతులు తదితరులు పాల్గొన్నారు.

## ఆ రోడ్డు ఇంతే... ఆదమరిస్తే ప్రాణాలు అంతే...

**- ప్రమాదకరంగా మారిన దరియాపూర్-మంథని ప్రధాన రహదారి**



**ముత్తారం, ప్రభాతవార్త.**
ముత్తారం మండలంలోని ముత్తారం దరియాపూర్-మంథని ప్రధాన రహదారి పూర్తిగా అధ్వాన్నంగా మారింది. దరియాపూర్ గ్రామ సమీపంలోని ఎస్ఆర్ఎస్‌పి కెనాల్ వద్ద నిర్మించిన కల్వర్ట్‌పై ఇనుప చువ్వలు పైకి తేలి పెద్ద గుంత ప్రమాదకరంగా తయారయ్యింది. నడిరోడ్డుపై గుంతలో కర్రలను ఏర్పాటు చేసి సిగ్నల్‌గా చూపిస్తున్నారు. రాత్రి వేళల్లో ప్రయాణిస్తున్న వాహనదారులకు ఎప్పుడు ఏ ప్రమాదం జరుగుతోందనని బిక్కుబిక్కుమంటూ ప్రయాణించాల్సిన దుస్థితి ఏర్పడిందని వాహనదారులు వాపోతున్నారు. గత నెల రోజులుగా ఈ రహదారిపై గుంతలు ఏర్పడినప్పటికీ సంబంధిత అధికారులు పట్టించుకోకపోవడంపై వాహనదారులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు చర్యలు చేపట్టి ప్రమాదకరంగా మారిన గుంతను పూడ్చి వేసి ప్రమాదాలను అరికట్టాలని వాహనదారులు కోరుతున్నారు.

## జిల్లాస్థాయి క్రీడల్లో గురుకుల విద్యార్థుల ప్రభంజనం



**హుజూరాబాద్, ప్రభాతవార్త ః**
ఉమ్మడి కరీంనగర్ జిల్లా స్థాయి క్రీడల్లో హుజూరాబాద్ పట్టణంలోని వీణవంక మండలానికి చెందిన మహాత్మ జ్యోతిబా పూలే గురుకుల పాఠశాల విద్యార్థులు ఈ నెల 13,14,15 తేదీలలో గన్నేరువరంలో జరిగిన అండర్ - 14 క్రీడా పోటీల్లో అత్యంత ప్రతిభ కనబర్చినట్లు పాఠశాల ప్రిన్సిపాల్ ప్రకాష్ కోయల్‌కార్ తెలిపారు. చెస్‌లో ప్రథమ స్థానం, 400 మీటర్లలో ప్రథమ స్థానం, రిలేలో ప్రథమ స్థానం, లాంగ్ జంప్‌లో ప్రథమ స్థానం, కబడ్డిలో ద్వితీయ, ఖోఖోలో ద్వితీయ స్థానం, 100 మీటర్లలో ద్వితీయ స్థానం, హైజంప్‌లో తృతీయ స్థానంలో నిలిచినట్లు ఆయన తెలిపారు. ఓవరాల్ ఛాంపియన్‌షిప్‌ను కైవసం చేసుకున్నట్లు ఆయన తెలిపారు. ఈ పోటీల్లో గెలుపొందిన విద్యార్థులకు కరీంనగర్ జిల్లా కన్వీనర్ మధుసూదన్ చేతుల మీదుగా బహుమతి ప్రధానోత్సవం జరిగినట్లు ఆయన తెలిపారు. ఉత్తమ శిక్షణ ఇచ్చిన పాఠశాల పిఈటి ఇమ్మడి భరత్‌కుమార్‌ను, క్రీడాకారులను ప్రిన్సిపాల్ ప్రకాష్‌కోయల్‌కార్ అభినందించారు. రాష్ట్ర స్థాయిలో నిర్వహించే క్రీడా పోటీలకు కబడ్డీలో అంజి, స్వాగత్, కౌశిక్, ఖోఖోలో చందు, నాగరాజు, వాలిబాల్‌లో ప్రణయ్, చెస్‌లో రామ్ చరణ్ అనే విద్యార్థులు ఎంపిక కావడం పట్ల ఆయన హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ఉదయ్‌కుమార్, సరితభాయ్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# వ్యవసాయ కళాశాల ఆధ్వర్యంలో కిసాన్ మేళా

**తంగళపల్లి, ప్రభాతవార్త :**

ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ రా ష్ట్ర వ్యవసాయ విశ్వవిద్యాలయం వారి అనుబంధ కళాశాల అయిన వ్యవసాయ కళాశాల సిరిసిల్లలో చివరి సంవత్స రం చదువుతున్న విద్యార్థులు జాతీయ సేవా పథకం ప్రత్యేక శిబిరం చివరి రోజులో భాగంగా సోమవారం మండలంలోని రాళ్లపేట గ్రామంలో కిసాన్ మేళాను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా సిరిసిల్ల జిల్లా వ్యవసాయ అధికారి రణధీర్ కుమార్ పాల్గొని వ్యవసాయ రంగంలో అందుబాటులో ఉన్న ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని వినియోగి ంచుకుని, రైతులు అధిక దిగుబడులు సాధించాలని కోరారు. వ్యవసాయ కళాశాల అసోసియేట్ డీన్ డా.టి.ఉమామహేశ్వరి మాట్లాడుతూ ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ విశ్వవిద్యాలయం రూపొందించిన నూతన పరిజ్ఞానాన్ని, వివిధ పంటలలో అభివృద్ది చేసిన వంగడాలను ఉపయోగించుకొని దిగుబడి పెంచుకోవాలని రైతులను కోరారు. ఎంపీపీ పడిగెల మానస రాజు రైతులను ఉద్దేశించి మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన రైతుబంధు, రైతు ప్రమాద భీమా రైతులకు చాలా ఉపయోగపడుతుందని పేర్కొన్నారు. మండల సర్పంచుల ఫోరం అధ్యక్షుడు వలకొండ వేణుగోపాలరావు మాట్లాడుతూ ఈ కిసాన్ మేళాను తమ గ్రామంలో ఏర్పాటు చేయడం వలన రైతులకు వివిధ అంశాల మీద అవగాహన కలిగిందన్నారు. తెలంగాణ రాష్ట్ర విత్తన అభివృద్ది సంస్థ రీజినల్ మేనేజర్ ఆదినారాయణరెడ్డి మాట్లాడుతూ తమ సంస్థ రైతులకు చేస్తున్న సేవల గురించి గుర్తు చేశారు. ఈ కిసాన్ మేళాలో ఏర్పాటు చేసిన వివిధ కంపెనీల వ్యవసాయ కళాశాల ప్రదర్శనలను స్థానిక గ్రామ సర్పంచ్ బాల సాని పర్శరాములుగౌడ్, జిల్లా వ్యవసాయ అధికారి రణధీర్ కుమార్, ఎంపిపి పడిగెల మానస రాజులతో కలిసి రిబ్బన్ కత్తిరించి ప్రదర్శనశాలను ప్రారంభించారు. ఈ సదస్సులో ఏర్పాటు చేసి అన్ని స్టాల్ స్ను దర్శించి వాటి ఉత్పుత్తులను కంపెనీ ప్రతినిధులతో చర్చించారు. ఈ కార్యక్రమంలో వైస్ ఎంపీపీ జంగిటి అంజయ్య, వేములవాడ సహాయ జిల్లా వ్యవసాయ అధికారి భాస్కర్, మండల రైతు సమన్వయ సమితి అధ్యక్షులు కొమ్మిటి రాజిరెడ్డి, మండల వ్యవసాయ అధికారి సందీప్, వేణుగోపాల్పూర్ సర్పంచ్ బాలయ్య, వ్యవసాయ కళాశాల బోధన సిబ్బంది డాక్టర్ కనకదుర్గ, డా.రజి యా సుల్తానా, డాక్టర్ భారతి, డాక్టర్ రాజేష్, డాక్టర్ ప్రియదర్శిని, డాక్టర్ అరుణ్ బాబు, డాక్టర్ సతీష్, డాక్టర్ సంపత్, డాక్టర్ ఉమా రాజశేఖర్, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఇంచార్జిలు డాక్టర్ రాజేందర్, డాక్టర్ మాధవి, ఎన ఎస్ఎస్ వాలంటీర్లు, మండలంలోని వివిధ గ్రామాల రైతులు, పాల్గొన్నారు.



## ఛలో హైదరాబాద్ రైతు గర్జన కరపత్రంను ఆవిష్కరించిన కిసాన్ సంఘ్ నాయకులు

**తంగళపల్లి, ప్రభాతవార్త :**

భారతీయ కిసాన్ సంఘ్ ఆధ్వర్యంలో తలపెట్టిన ఛలో హైదరాబాద్ రైతు గర్జన మహాసభ కరపత్రాన్నిభారతీయ కిసాన్ సంఘ్ మండలశాఖ ఆధ్వర్యంలో జిల్లా అధ్యక్షుడు పులి లక్ష్మీపతి చేతుల మీదుగా సోమవారం మండల కేంద్రంలోని మార్కండేయ ఆలయంలో కరపత్రానికి ప్రత్యేక పూజలు చేయించి ఆవిష్కరించారు. అనంతరం వారు మాట్లాడుతూ రైతుల పట్ల రాష్ట్ర ప్రభుత్వం చిన్న చూపు చూస్తుందని, రైతులను కేవలం రాజకీయ ప్రయోజనాల కోసమే వాడుకుంటున్నారని అన్నారు. రైతులకు ఏమాత్రం కూడా న్యాయం జరగడం లేదని, అందుకు గాను, భారతీయ కిసాన్ సంఘ్ తరపున రైతుల పక్షాన నిలబడి, రైతులకు తగిన న్యాయం జరిగేంతవరకు రైతుల పక్షాన నిలబడతామని మాట్లాడారు. రైతుల యొక్క న్యాయపరమైన 12 రకాల డిమాండ్లను నెరవేర్చమని ప్రభుత్వానికి విన్నవించుకున్నప్పటికీ ఇంతవరకు ప్రభుత్వం తరపున రైతులకు సంబంధించి ఎలాంటి స్పందన రాకపోవడంతో రాబోయే 13 నవంబర్ ఆదివారం సికింద్రాబాద్లోని పరేడ్ గ్రౌండ్లో రాష్ట్రంలోని రైతులందరిచేత పెద్ద ఎత్తున రైతు గర్జన మహాసభను నిర్వహించడం జరుగుతుందని పేర్కొన్నారు. ఇట్టి రైతు గర్జన మహాసభలో జిల్లాలోని మండలంలోని రైతులందరూ పాల్గొని ప్రభుత్వానికి కళ్ళు తెరిపించే విధంగా పోరాటం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో భారతీయ కిసాన్ సంఘ్ జిల్లా కార్యదర్శి బియ్యంకార్ శ్రీనివాస్, మండల అధ్యక్షుడు బైరి వెంకటరెడ్డి, ఉపాధ్యక్షుడు గర్రెపల్లి నర్స య్య, ప్రధాన కార్యదర్శి బైరి శ్రీనివాస్రెడ్డి, మాజీ సర్పంచ్ అలువాల లక్ష్మణ్, రైతులు తదితరులు పాల్గొన్నారు.



# పాదచారికి ఏది దారి....?

### - ఫుట్పాత్ నడకదారి మాయం...

**సిరిసిల్ల, ప్రభాతవార్త :**

సిరిసిల్ల పట్టణంలో పలు ప్రాంతాల్లో ఫుట్పాత్లతో పాటు రోడ్లను వ్యాపారులు ఆక్రమించుకోవడంతో పాదచారులు, ప్రయాణీకులు తీవ్ర ఇబ్బందిపడుతున్నారు. సిరిసిల్లలో అంబేద్కర్ చౌరస్తా నుంచి పాత బస్టాండ్ వరకు బ్యాంకులు, హాస్పిటల్ స, హోటల్స్ వారు ఈ ప్రాంతాలలో వ్యాపారులు కాలిబాటలు ఆక్రమించుకుంటే, చిరు వ్యాపారులు రోడ్డును ఆక్రమిస్తూ ఉన్నారు. వీరి వ్యాపార సముదాయాలకు వచ్చే వినియోగదారుల వాహనాలను రోడ్డుపైనే చిందరవందరగా పార్కింగ్ చేస్తున్నారు. పాత బస్టాండ్లో సురభి హోటల్కు సెల్లార్ పార్కింగ్ ఉండగా దానికి తాళం వేసి హోటల్కి వచ్చే వాహనాలను రోడ్డుపైనే పార్కింగ్ చేస్తున్నారు. దీంతో నిత్యం రద్దీగా ఉండే ఈ ప్రాంతాల్లో ట్రాఫిక్ ఇబ్బందులు తలెత్తుతున్నాయని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఫుట్పాత్ ఆక్రమిస్తూ సాధారణ పౌరుల నడకను నరప్రాయంగా చేస్తున్న వ్యాపారులపై చర్యలు తీసుకుంటూ ఫుట్పాత్ ఆక్రమణ తొలగించాలని ఉన్నతాధికారులు ఆదేశాలు జారీ చేస్తున్నా కిందిస్థాయి అధికారులు వాటిని పట్టించుకోని కారణంగా అధికారులు ఆదేశాలు బుట్టదాఖలు చేస్తున్నారు. ఆయా ప్రాంతాల్లో తలెత్తుతున్న ట్రాఫిక్ ఇబ్బందులపై అధికారులు వెంటనే స్పందించి చర్యలు తీసుకోవాలని స్థానికులు కోరుతున్నారు.







## చేప పిల్లలను పంపిణీ చేసిన అడిషనల్ కలెక్టర్

**మల్యాల, ప్రభాత వార్త:**

మల్యాల మండల పరిషత్ కార్యాలయం ఆవరణలో సోమవారం జరిగిన కార్యక్రమంలో ప్రభుత్వం సరఫరా చేసిన ఉచిత చేప పిల్లలను జగిత్యాల జిల్లా అదనపు కలెక్టర్ బిఎస్ లతా పంపిణీ చేశారు. అనంతరం మండలంలో 14 ప్రభుత్వ పాఠశాలలో మన ఊరు మన బడి కార్యక్రమంలో భాగంగా చేపట్టిన వివిధ పనులను వెంటనే పూర్తి చేయాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో మల్యాల ఎంపిపి మిట్టపల్లి విమల, తహాశీల్దార్ సుజాత, విద్యాధికారి శ్రీనివాస్, ఏపివో శ్రీనివాస్, ఈసీ మనోజ్ పాల్గొన్నారు.

## నేడు రామన్నపేటలో విద్యుత్ సమస్యల పరిష్కార వేదిక

**మల్యాల, ప్రభాత వార్త:**

విద్యుత్ వినియోగదారులు ఎదుర్కొంటున్న వివిధ సమస్యలపై మల్యాల మండలంలోని రామన్నపేట విద్యుత్ ఉప కేంద్రం నందు ఈనెల 18న మంగళవారం ఉదయం 10.30 నుండి మధ్యాహ్నం 1 గంట వరకు విద్యుత్ సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు మల్యాల విద్యుత్ అసిస్టెంట్ డివిజనల్ ఇంజనీర్ జవహర్లాల్ నాయక్ ఒక ప్రకటనలో తెలిపారు. మల్యాల సబ్ డివిజన్ పరిధిలోని మల్యాల, రామన్నపేట, కొడ మ్యాల, పూడురు, విద్యుత్ సెక్షన్ల పరిధిలో గల విద్యుత్ వినియోగదారులు తమ సమస్యలు ఉంటే ఈ పరిష్కార వేదికలో పాల్గొనాలని ఆయన కోరారు.

## మునుగోడు వెళ్ళి రాజగోపాల్ రెడ్డిని కలిసిన బిజెపి శ్రేణులు

**మల్యాల, ప్రభాత వార్త:**

మునుగోడు ఉప ఎన్నిక సందర్భంగా బరిలో ఉన్న బిజెపి అభ్యర్థి కోమటి



రెడ్డి రాజగోపాల్ రెడ్డిని సోమవారం చొప్పదండి మాజీ ఎమ్మెల్యే బొడిగే శోభతో పాటు పలువురు బిజెపి శ్రేణులు మునుగోడు క్యాంపు కార్యాలయంలో కలిసి ఆయనతో పాటు ప్రచార సభలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో మల్యాల మండలం పోతారం ఎంపిటిసి కొల్లూరి గంగాధర్, కొడిమ్యాల గ్రామ సర్పంచ్ నరసింహ రెడ్డి, బిజెపికి చెందిన బొట్ల ప్రసాద్, వెంకన్న తదితరులు ఉన్నారు.

## ఏఐసిసి అధ్యక్ష ఎన్నికల్లో ఓటు హక్కు వినియోగించుకున్న బల్మూరి

**జమ్మికుంట, ప్రభాత వార్త:**

ఏఐసిసి అధ్యక్ష ఎన్నికల్లో భాగంగా సోమవారం గాంధీ భవన్లో జరిగిన



ఎన్నికల ఓటింగ్లో ఎన్ఎస్యుఐ రాష్ట్ర అధ్యక్షులు కాంగ్రెస్ పార్టీ హుజురాబాద్ నియోజకర్గ ఇంచార్జీ బల్మూరి వెంకట్ తన ఓటు హక్కును వినియోగించుకున్నారు.

## జనవాణికి దరఖాస్తులు నిల్...

**చందుర్తి, ప్రభాతవార్త :**

చందుర్తి తహసీల్దార్ కార్యాలయంలో సోమవారం నిర్వహించిన జనవాణి కార్యక్రమానికి దరఖాస్తులు రాలేదు. ప్రతి సోమవారం నిర్వహిస్తున్న జనవాణి కార్యక్రమానికి ప్రజల నుండి ఏమాత్రం స్పందన లభించడం లేదు. అన్ని శాఖల అధికారులు జనవాణికి హాజరవుతున్నప్పటికీ దరఖాస్తులు మాత్రం రావడం లేదు.

# జిల్లా స్థాయి క్రీడల్లో గురుకుల విద్యార్థుల ప్రభంజనం



హుజూరాబాద్, ప్రభాతవార్త : ఉమ్మడి కరీంనగర్ జిల్లా స్థాయి క్రీడల్లో హుజూ రాబాద్ పట్టణంలోని వీణవంక మండలానికి చెందిన మహాత్మ జ్యోతిబా పూలే గురుకుల పాఠశాల విద్యార్థులు ఈ నెల 13,14,15 తేదీలలో గన్నేరువరంలో జరిగిన అండర్ - 14 క్రీడా పోటీల్లో అత్యంత ప్రతిభ కనబర్చినట్లు పాఠశాల ప్రిన్సిపాల్ ప్రకాష్ కోయల్‌కార్ తెలిపారు. చెస్‌లో ప్రథమ స్థానం, 400 మీటర్లలో ప్రథమ స్థానం, రిలేలో ప్రథమ స్థానం, లాంగ్ జంప్‌లో ప్రథమ స్థానం, కబడ్డీలో ద్వితీయ, ఖోఖోలో ద్వితీయ స్థానం, 100 మీటర్లలో ద్వితీయ స్థానం, హైజంప్‌లో తృతీయ స్థానంలో నిలిచినట్లు ఆయన తెలిపారు. ఓవరాల్ ఛాంపియన్‌షిప్‌ను కైవసం చేసుకున్నట్లు ఆయన తెలిపారు. ఈ పోటీల్లో గెలుపొందిన విద్యార్థులకు కరీంనగర్ జిల్లా కన్వీనర్ మధుసూదన్ చేతుల మీదుగా బహుమతి ప్రధానోత్సవం జరిగినట్లు ఆయన తెలిపారు. ఉత్తమ శిక్షణ ఇచ్చిన పాఠశాల పిఈటి ఇమ్మడి భరత్ కుమార్‌ను, క్రీడాకారులను పాఠశాల ప్రిన్సిపాల్ ప్రకాష్ కోయల్‌కార్ అభినందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... విద్యార్థులు చదువుతో పాటు క్రీడల్లో రాణించడం గర్వకారణమని అన్నారు. రాష్ట్ర స్థాయిలో నిర్వహించే క్రీడా పోటీలకు కబడ్డీలో అంజి, స్వాగత్, కౌశిక్, ఖోఖోలో చందు, నాగరాజు, వాలిబాల్‌లో ప్రణయ్, చెస్‌లో రామ్ చరణ్ అనే విద్యార్థులు ఎంపిక కావడం పట్ల ఆయన హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల అసిస్టెంట్ ప్రిన్సిపాల్ ఉదయ్‌కుమార్, డిప్యూటి వార్డెన్ సరిత భాయ్, ఉపాధ్యాయ బృందం తదితరులు పాల్గొన్నారు.

## జర్నలిస్టుల సమస్యలపై ఉద్యమాలకు సిద్ధం కావాలి

**టిడబ్ల్యుజెఎఫ్ జిల్లా అధ్యక్షులు పోగుల విజయ్‌కుమార్, జిల్లా ప్రధాన కార్యదర్శి సుంక మహేష్**

ఎలిగేడు,ప్రభాతవార్త :



జర్నలిస్టుల సమస్యలపై ఉద్యమాలకు సిద్ధం కావాలని తెలంగాణ వర్కింగ్ జర్నలిస్టు ఫెడరేషన్(టిడబ్ల్యుజెఎఫ్) పెద్దపల్లి జిల్లా అధ్యక్షులు పోగుల విజయకుమార్,జిల్లా ప్రధానకార్యదర్శి సుంక మహేష్‌లు పిలుపినిచ్చారు. సోమవారం రోజున పెద్దపల్లి ఎంపీడీవో కార్యాలయ సమావేశ మందిరంలో జిల్లా అధ్యక్షులు పోగుల విజయ్‌కుమార్ అధ్యక్షతన జిల్లా కార్యవర్గ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షులు పోగుల విజయ్‌కుమార్, జిల్లా ప్రధానకార్యదర్శి సుంక మహేష్‌లు మాట్లాడుతూ టిడబ్ల్యుజెఎఫ్ ఆధ్వర్యంలో జర్నలిస్టుల సమస్యల పరిష్కారానికి చేపట్టే ఉద్యమాలకు జర్నలిస్టులు సిద్ధం కావాలని పిలుపునిచ్చారు. ఈ నెల 29,30 తేదీలలో హైదరాబాద్ లో నిర్వహించే రాష్ట్ర మహాసభలకు జిల్లా నుండి అందించే ఆర్థిక సహకారం,జిల్లా నుండి పెద్ద ఎత్తున తరలి వెళ్లడానికి ప్రణాళికను సిద్ధం చేస్తామని అన్నారు. ఈ నెల 10న జర్నలిస్టుల సమస్యల పరిష్కారానికై చేపట్టిన డిమాండ్స్ డేను విజయవంతం చేసిన జర్నలిస్టులకు ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు పైడాకుల బిక్షపతి,ఫణి సుదర్శన్,జిల్లా ఉపాధ్యాక్షులు బోయిన్ వినోద్,మారం తిరుపతిరెడ్డి,జాయింట్ సెక్రెటరీ సాబీర్‌పాషా,కార్యవర్గ సభ్యులు బందెల రాజశేఖర్ లతో పాటు పలువురు పాల్గొన్నారు.

## ధరూర్ వాకర్స్ అసోసియోషన్‌కు ఇంటర్నేషనల్

జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :

జగిత్యాల పట్టణ కోదండ రామాలయం కళ్యాణ మండపంలో ధరూర్ వాకర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ వారి ఆధ్వర్యంలో సభ్యుల సమావేశం సోమవారం నిర్వహించారు.ఇట్టి కార్యక్రమంలో ధరూర్ వాకర్స్ వెల్ఫేర్ అసోసియోషన్ ఇంటర్నేషనల్ వాకర్స్ వెల్ఫేర్ అసోసియేషన్‌లో సభ్యత్వం తీసుకోవడం జరిగింది.ఇట్టి కార్యక్రమాన్ని ఉద్దేశించి ముఖ్య అతిథులు పట్టభద్రుల ఎమ్మెల్సీ టి.జీవన్ రెడ్డి మాట్లాడుతూ ఆరోగ్యమే మహాభాగ్యం వాకింగ్,యోగా చేస్తూ ఆరోగ్యంగా ఉంటూ సమాజ సేవలో కూడా వాకర్స్ అందరూ పాల్గొని బడుగు,బలహీన వర్గాల అభ్యున్నతికి చేయూత నివ్వాలని కోరారు.వాకర్స్ ఆధ్వర్యంలో జరుగుతున్న కార్యక్రమాలు గురించి తెలుసుకున్నారు. ధరూర్ వాకర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులైన ఐలనేని వెంకటేశ్వరరావు మాట్లాడుతూ జగిత్యాల వాకర్స్ అసోసియేషన్ అన్ని వాకర్ సంఘాలు ఒకే వేదికపై భవిష్యత్తు కార్యకలాపాలు జరపాలని కొనియాడారు.కార్యవర్గ సభ్యులకు సన్మానించి అభినందనలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో ఇంటర్నేషనల్ వాకర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ భాద్యులు గోపాల్‌రెడ్డి,నిరసింహారావు,రైల్వే గేట్ వాకర్స్ అధ్యక్షులు రాజయ్య, మిని స్టేడియం వాకర్స్ అసోసియేషన్ అధ్యక్షులు గౌతమ్‌రెడ్డి, ఎస్‌కెఎన్‌ఆర్ అసోసియోషన్ అధ్యక్షులు ఎర్ర నర్సయ్య,మాజీ అధ్యక్షులు రామచంద్రం, సలహా కమిటీ సభ్యులు బోయినపల్లి ప్రసాదరావు, ట్రెజరర్ సునీల్ కుమార్,ఉపాధ్యాక్షులు ప్రతాప్,శేఖర్,సత్యం,వీరబత్తిని శ్రీనివాస్, బూస గంగాధర్, మల్లారెడ్డి,ప్రకాష్, తిరుపతి రెడ్డి,సత్యంరావు, సుదాకర్‌రావు పాల్గొన్నారు.

## తెలంగాణ ప్రభుత్వ అసమర్ధత వల్లే సర్పంచ్ ఆతహత్య

**బీఎస్పీ పార్టీ మండల అధ్యక్షుడు బాబు ఆరోపణ**

చిగురుమామిడి, ప్రభాతవార్త

తెలంగాణ ప్రభుత్వ అసమర్ధత వల్లే ఇబ్రహీంపట్నం మండలం మూలరాంపూర్ గ్రామ సర్పంచ్ సుంచు సంతోష్ బలవణ్మరణం ఆత్మహత్య చేసుకొని మృతి చెందడం బాధాకరమని చిగురుమామిడి మండల బీఎస్పీ పార్టీ మండల అధ్యక్షుడు బోయిని బాబు సోమవారరం రోజున ఆరోపించారు. వీరు ఈ సందర్భంగా మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలోని సర్పంచ్‌ల పరిస్థితి దయనీయంగా మారిందని, గ్రామాల్లో చేసిన అభివృద్ధి పనులకు సకాలంలో బిల్లులు రాకపోవడంతో చేసిన అప్పులు తీర్చలేక సర్పంచ్‌లు ఆత్మహత్య చేసుకొని చనిపోతున్నారని, ఇందులో భాగంగానే బిల్లులు రాక మనస్థాపానికి గురై సుంచు సంతోష్ ఆత్మహత్య చేసుకున్నాడని తెలిపారు. సంతోష్ ఆత్మహత్యపై జిల్లా కలెక్టర్, ఉన్నత అధికారులు గ్రామాన్ని సందర్శించి మృతికి గల కారణాలపై క్షుణ్ణంగా దర్యాప్తు చేయాలని, అక్కడ జరిగిన పరిణామాలపై వాస్తవాలను బహిర్గతం చేయాలని బీఎస్పీ పార్టీ తరుపున డిమాండు చేస్తున్నట్లు బాబు తెలిపారు.

## దళితబంధులో ఎమ్మెల్యేల ప్రమేయాన్ని తొలగించాలి

**ఆర్డీవో ఆఫీస్ ఎదుట దీక్షలో ఎమ్మార్పీఎస్ టీఎస్ డిమాండ్**

జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :



తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అమలుచేస్తున్న దళితబంధు పథకంలో ఎమ్మెల్యేల ప్రమేయాన్ని తొలగించాలని అప్పుడే నిజమైన లబ్దిదారులకు న్యాయం దొరుకుతుందని ఎమ్మార్పీఎస్ టీఎస్ జగిత్యాల జిల్లా అధ్యక్షులు గంగాధర్ నరేష్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.సోమవారం జగిత్యాల ఆర్డివో కార్యాలయం ఎదుట ఎమ్మెల్యేల ప్రమేయాన్ని తొలగించాలని డిమాండ్‌తో ఎమ్మార్పీఎస్ టిఎస్ ఆధ్వర్యంలో దీక్ష చేపట్టారు.ఈ దీక్షలో పాల్గొన్న నరేష్ మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి కెసిఆర్ దళితుల ప్రయోజనం కోసం దళితబంధు పథకాన్ని తీసుకొస్తే కేవలం ఎమ్మెల్యేల చుట్టూ తిరిగేవారికే దొరుకుతోందన్నారు.నిజమైన నిరుపేద దళితులకు దళితబంధు ఫలితాలు దక్కాలంటే ఎమ్మెల్యేల ప్రమేయాన్ని తొలగించాలని డిమాండ్ చేశారు.ఈ దిశగా ముఖ్యమంత్రి ఆదేశాలు జారిచేయాలని కోరారు.దళితబంధు పథకం ఎంపికలో జిల్లా కలెక్టర్,జిల్లా అధికారులకు అప్పగించాలని అప్పటివరకు టీఎస్ ఎమ్మార్పీఎస్ అనుబంధ సంఘాల కార్యాచరణ కొనసాగుతుందని చెప్పారు.ఈ నెల 28న ఇందిరాపార్కు వద్ద ఎమ్మెల్యేల ప్రమేయాన్ని తొలగించాలనే డిమాండ్‌తో లక్ష మందితో మహాదర్నా నిర్వహిస్తున్నట్లు నరేష్ అన్నారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి లింగంపెల్లి లక్ష్మణ్,బిసి సంక్షేమ సంఘం జగిత్యాల జిల్లా అద్యక్షులు గాజుల నాగరాజు,జిల్లా కార్యదర్శి చొప్పదండి రాములు,జగిత్యాల ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షులు మెడపట్ల చంద్రయ్య,కొడిమ్యాల మండల అధ్యక్షులు దుబ్బాక వరుణ్,ఎంఎస్‌ఎప్ ఇంచార్జి మోతే రాకేష్,ఎమ్మార్పీఎస్ సీనియర్ నాయకులు మేడపట్ల లక్ష్మణ్,చిలుముల గంగరాజం,మారంపెల్లి బాబు,అరికిల్ల సతీష్ తదితరులు పాల్గొన్నారు.

## నిజాయితీకి మారు పేరు ఆ చిన్నారి..!

**- దొరికిన బంగారాన్ని అప్పగించిన విద్యార్థి**

మంథని - ప్రభాతవార్త



చిన్నతనం నుండే విద్యార్థులకు విద్యాబుద్ధులతో పాటు నీతి నిజా యితీని నేర్పించిన తల్లిదండ్రులు, ఉపాధ్యా యులకు తగినట్లుగా నాలుగవ తరగతి చదువుతున్న చిన్నారి చూపిన నిజాయితీ పలవురిని ఆకట్టుకుంది. వివరాల్లోకి వెలితే మంథని మున్సిపల్ పరిధిలోని రావులచెరువు కట్ట ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో నాలుగవ తరగతి చదువుతున్న మల్లోజు నాగచైతన్య రోజు మాదిరిగానే సోమవారం మంథని పట్టణంలోని శిశుమందిర్ శాఖ కార్యక్రమానికి వెళ్లి అక్కడ వ్యాయామాలు చేసుకుని తిరిగి వస్తుండగా శిశుమందిర్ ఆవరణంలో బంగారు గొలుసు పడి ఉండటాన్ని గమనించిన నాగచైతన్య దానిని తీసుకుని వెంటనే అక్కడ ఉన్న వారికి దానిని అప్పగించాడు. బంగారు గొలుసు పోగొట్టుకున్న వ్యక్తి అక్కడికి వచ్చి ఆ గొలుసు తనదేనని చెప్పి అందరి సమక్షంలో తీసుకున్నాడు. కాగా నిజాయితీగా బంగారు గొలుసును తిరిగి పొగొట్టుకున్న వ్యక్తికి అందించిన చిన్నారి నాగచైతన్యను స్థానిక కౌన్సిలర్ గర్రెపల్లి సత్యనారాయణతో పాటు పలువురు అభినందించారు. అదేవిధంగా రావులచెరువుకట్ట ఎంపిపిఎస్ పాఠశాల ప్రధానోపాధ్యాయుడు భైరెడ్డి శ్రీధర్‌రెడ్డి , ఉపాధ్యాయుడు బి. కిశోర్ తమ పాఠశాల విద్యార్తి నాగచైతన్య నిజాయితీని అభినందించారు. ఈ సంఘటన పలువురుకి స్పూర్తిదాయకంగా ఉంటుందని ఈ సందర్భంగా పాఠశాల ఉపాధ్యాయుడు కిశోర్ తెలిపారు.

## సైబర్ నేరాలపై ప్రతి ఒక్కరు అవగాహన కల్గి ఉండాలి

**- హుజూరాబాద్ టౌన్ సిఐ శ్రీనివాస్**

హుజూరాబాద్, ప్రభాతవార్త :



సైబర్ నేరాలపై ప్రతి ఒక్కరు అవగాహన కల్గి ఉండి అప్రమత్తంగా ఉండాలని హుజూరాబాద్ టౌన్ సిఐ శ్రీనివాస్ అన్నారు. పట్టణంలోని మైనార్టీ కళాశాలలోని విద్యార్థులకు సైబర్ నేరాలు, యాంటి డ్రగ్స్, ఈవ్ టీజింగ్, కాంపిటేటివ్ ఎగ్జామ్స్ తదితర అంశాలపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... కంప్యూటర్స్, నెట్‌వర్క్‌లను అక్రమంగా, అనధికారికంగా యాక్సెస్, హ్యాకింగ్ చేయడం, దొంగిలించడం, ఈమెయిల్ బాంబింగ్, సలామి ఎటాక్, సర్వీస్ ఎటాక్‌ను అడ్డుకోవడం, వైరస్ లేదా వార్మ్ దాడులు, ఇంటర్నెట్ టైమ్ థెఫ్ట్ తదితర రూపాల్లో ఉండే సైబర్ నేరాలు, సైబర్ దాడులకు గురైనవారు సైబర్ క్రైమ్ ఇన్వెస్టిగేషన్ సెల్‌కు ఫిర్యాదు చేయాల్సి ఉంటుందని తెలిపారు. నేరం ఎలా జరిగిందనే అంశాన్ని రిపోర్టులో పూర్తిగా నమోదు చేయాలని తెలిపారు. అత్యవసరమైతే స్థానిక పోలీస్ స్టేషన్‌ను సంప్రదించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో బ్లూకోర్టు పోలీసు సిబ్బంది రాజేందర్, రాజాబాబు, అవినాష్, రఫి, రవి తదితరులు పాల్గొన్నారు.

## భారతదేశ రైతాంగానికి ఆర్థిక భరోసా కల్పిస్తున్న ప్రధాని మోదీ

**మండల బీజేపీ పార్టీ అధ్యక్షుడు దుడ్డెల లక్ష్మినారాయణ**

చిగురుమామిడి, ప్రభాతవార్త



భారతదేశ రైతాంగానికి ఆర్థిక భరోసా కల్పించ టానికి ప్రధాన మంత్రి మోదీ సోమవారం రోజున ఉదయం కిసాన్ సమ్మాన్ నిధి పథకం ద్వారా 12వ విడతగా సుమారుగా 16వేల కోట్ల రూపాయలు విడుదల చేసినట్లు చిగురుమామిడి మండల బీజేపీ పార్టీ అధ్యక్షుడు దుడ్డెల లక్ష్మినారాయణ తెలిపారు. వీరు మాట్లాడుతూ అర్హులైన ప్రతి రైతు ఖాతాలో ఒక్కోసారి 2000రూపాయల చొప్పున జమ చేస్తున్నట్లు, పేద, ధనిక అనే తేడా లేకుండా ప్రతీ సంవత్సరం రైతుల బ్యాంకు ఖాతాల్లో జమ చేసి రైతులను ఆర్థికంగా ఆదుకోవడం చాలా గొప్ప విషయమని అన్నారు. ఈ సందర్భంగా బాణాసంచా కాల్చి, స్వీట్లు పంచి పెట్టారు. ఈ కార్యక్రమంలో బీజేపీ మండల ప్రధాన కార్యదర్శి పైడిపెల్లి శ్రీనివాస్, ఉపాధ్యక్షులు కంది శంకర్, బుదార్థి మహేందర్, బూత్ అధ్యక్షులు సాగర్‌రెడ్డి, రావుల రవీందర్, నక్క రాజేందర్, శ్రీమంతుల వెంకటస్వామి , నరెందర్‌రెడ్డి, భద్రయ్య, రాంరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## మాజీ ఎంపీపీ రవీందర్‌రెడ్డి ఆశయ సాదనకు కృషి చేయాలి

### - బండపల్లిలో విగ్రహ ఆవిష్కరణ

చందుర్తి, ప్రభాతవార్త :
చందుర్తి మాజీ ఎంపీపీ, బీఎస్పీ జిల్లా మాజీ అధ్యక్షులు గడ్డం రవీందర్‌రెడ్డి ఆశయ సాధనకు ప్రతిఒక్కరూ కృషిచేయాలని చందుర్తి ఎంపీపీ బైరగోని లావణ్య రమేష్, జడ్పీటీసీ నాగం కుమార్‌లు అన్నారు. గడ్డం రవీందర్‌రెడ్డి ప్రథమ వర్ధంతిని పురస్కరించుకొని రవీందర్‌రెడ్డి స్వగ్రామం బండపల్లి కూడలిలలో రవీందర్‌రెడ్డి విగ్రహాన్ని తనయుడు ఎంపిటిసి రణధీర్‌రెడ్డి ఏర్పాటు చేయగా విగ్రహాన్ని సర్పంచ్ న్యాత విజయ జార్జితో కలిసి ఆదివారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గడ్డం రవీందర్‌రెడ్డి గ్రామ సర్పంచ్‌గా, ఎంపిపిగా ఎన్నో సేవలు చేశారని గుర్తు చేశారు. ముఖ్యంగా బడుగు బలహీన వర్గాల అభ్యున్నతి కోసం రవీందర్‌రెడ్డి చేసిన సేవలు మరువలేనివన్నారు. బడుగు బలహీన వర్గాల అభ్యున్నతి కోసం రవీందర్‌రెడ్డి ఎంతగానో కృషిచేశారన్నారు. ప్రతినిత్యం సమాజ సేవ కోసం, పేద ప్రజల అభు య్నతి కోసం పనిచేశారని గుర్తు చేశారు. ఈ సందర్భంగా రవీందర్‌రెడ్డి విగ్రహానికి పలువురు నాయకులు గ్రామ ప్రజలు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ గడ్డం శ్రీనివాస్‌రెడ్డి, బార్ అసోసియేషన్ మాజీ అధ్యక్షులు పిట్టల భూమేష్, బీఎస్పీ నాయకులు బట్టు రామచంద్రం, అంకని భాను, రమేష్, రామన్నపేట సర్పంచ్ దుమ్ము అంజయ్య, జోగాపూర్ ఎంపిటిసి మ్యాకల గణేష్, మాజీ సర్పంచ్ కటకం మల్లేశం, నాయకులు లింగంపల్లి బాబు, కొండ లక్ష్మణ్, మల్యాల గంగనర్స య్య, పొంచెట్టి రాకేష్, మాదాసు ప్రసాద్, ఏనుగుల లచ్చిరెడ్డి, రవీందర్, రమేష్, గౌతమ్ రాజు, రవీందర్‌రెడ్డి, కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.



## ముగిసిన డిపిఎల్ క్రికెట్ టోర్నీ

ధర్మపురి, ప్రభాతవార్త :
ధర్మపురి మండల కేంద్రంలో గత పదిహేను రోజుల నుండి కొనసాగిన ధర్మపురి సీనియర్ క్రికెట్ లీగ్ టోర్నీ సోమవారం ముగిసింది. టోర్నీలో 18 జట్లు పాల్గొనగా రాజేందర్-11 జట్టు విజయం సాధించగా నాటిస్ జట్టు రన్నరప్‌గా నిలిచింది. అలాగే హిందూసేన జట్టు మూడవ స్థానంలో నిలిచింది. ధర్మపురికి చెందిన క్రీడాకారుడు లశెట్టి మహేష్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఇట్టి క్రికెట్ టోర్నీ ముగింపు ఉత్స వాలను ప్రజాప్రతినిధులు పాల్గొని విజేతలుగా నిలిచిన క్రీడాకారులకు బహుమతులు అందజేశారు. విన్నర్‌గా నిలిచిన జట్టుకు రూ.30 వేలు నగదుతో పాటుమొదటి బహుమతితో పాటు కప్ షీల్డ్స్ అందించారు. అలాగే రన్నర్ జట్టుకు రూ.20 వేలు నగదుతో పాటు కప్ షీల్డ్స్ పంపిణీ చేశారు. మూడవ జట్టుకు సైకిల్ పంపిణీ చేశారు. మ్యాన్ ఆఫ్ ది మ్యాచ్ గొల్ల మల్లేష్‌కు లభించగా, మ్యాన్ ఆఫ్ ది సిరీస్ పెద్ది భార్గవ్‌కు లభించింది. ఈ సందర్భంగా డిసిఎంఎస్ చైర్మన్ ఎల్లాల శ్రీకాంత్‌రెడ్డి మాట్లాడుతూ క్రీడలు స్నేహభావం పెంపొందుతుందని, క్రీడాకారులు ఆటలతో పాటు ఆరోగ్యంపై దృష్టిపెట్టాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మున్సి పల్ చైర్‌పర్స న్ సంగి సత్తెమ్మ, వైస్ చైర్మన్ ఇందారపు రామయ్య, ధర్మపురి ఎల్ఐసి బ్రాంచి మేనేజర్ ఇందారపు రాంకిషన్, కౌన్సి లర్లు అయ్యోరి వేణుగోపాల్, పడాల కార్తీక్, సుధాకర్, తదితరులు పాల్గొన్నారు.



## సఖి సేవల గూర్చి అవగాహన కార్యక్రమం

ముస్తాబాద్, ప్రభాతవార్త :
ముస్తాబాద్ మండలం ఆవునూర్ గ్రామంలో మహిళా గ్రామైక్య సంఘ సమావేశంలో రాజన్న సిరిసిల్ల జిల్లా సఖి సెంటర్ ఆధ్వర్యంలో సఖి అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా సఖి సిబ్బంది సఖి సెంటర్ సేవల గురించి వివరిస్తూ మహిళలు, మైనర్ బాలికలు సమాజంలో ఎదుర్కొంటున్న వివిధ రకాల సమస్యల నుండి వారికి రక్షణ కల్పించడం కోసం సఖి కేంద్రం పనిచేస్తుందన్నారు. ఇందులో భాగంగానే గృహహింస, వరకట్న వేధింపులు, అత్యాచారాలు, లైంగిక వేధింపులు, స్త్రీల, బాలికల అక్రమ రవాణా, పని ప్రదేశంలో స్త్రీలపై లైంగిక వేధింపుల అంశాలపై మహిళలకు అవగాహన కల్పించారు. మహిళలకు ఉన్న చట్టాలపైన అవగాహన కల్పించారు. ఏదైనా సహాయం కొరకు టోల్ ఫ్రీ నెంబర్ 1811098కు గానీ డయల్ 100 నెంబర్‌కు గానీ కాల్ చేయాలన్నారు. మీ మొబైల్‌లో బ్యాలెన్స్ లేకున్నా ఈ నెంబర్లకు ఫోన్ చేయవచ్చని తెలిపారు. సఖి సెంటర్ అందించే సేవలు, బాధిత మహిళలకు, బాలికలకు కౌన్సి లింగ్ సదుపాయం, లీగల్ సదుపాయం, వైద్య సదుపాయం, పోలీస్ సపోర్ట్, తాత్కాలిక షెల్టర్ అందించడం సఖి యొక్క ముఖ్య ఉద్దేశ్యం అని తెలిపారు. ఈ కార్యక్రమంలో సఖి సిబ్బంది, అంజలి, ఐకెపి సిఏ, పాల్గొన్నారు.




## వేడి నీళ్ళు వచ్చేలా చొరవ చూపండి...

### - మోడల్ స్కూల్ హాస్టల్ విద్యార్థుల విన్నపం

ముస్తాబాద్, ప్రభాతవార్త :
మండలంలోని మోడల్ స్కూల్ హాస్టల్ విద్యార్థులు సోలార్ వాటర్ హీటర్ లేక చల్లటి నీటితో స్నానం చేయడానికి ఇబ్బందులు పడుతున్నారని హాస్టల్ విద్యార్థుల తల్లిదండ్రులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇన్నాళ్లు చల్లటి నీటి స్నానం చేసినా పెద్దగా ఇబ్బంది కాలేదు కానీ వాతావరణంలో మార్పులు రావడం వర్షాలు పడుతుండడంతో విద్యార్థులు ఇబ్బంది పడుతు న్నారని అన్నారు. వేడినీళ్ల లేకపోవడంతో తరచూ తలనొప్పి, జ్వరాల బారిన పడాల్సి వస్తుందని విద్యార్థులు ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వం వెంటనే సోలార్ వాటర్ హీటర్ ఏర్పాటుకు చొరవ చూపాలని లేదా ఎవరైనా దాతలు ముందుకు వచ్చి వాటర్ హీటర్ ఏర్పాటు చేయాలని విద్యార్థుల తల్లిదండ్రులు, విద్యార్థులు కోరుతున్నారు. కాగా ఎస్‌వో శ్రీలతను వాటర్ హీటర్ గురించి సమాచారం అడుగగా ప్రతిపాదనలు పంపామని త్వరలోనే వచ్చే అవకాశం ఉందని తెలుపుతూనే ఎవరైనా దాతలు స్పందించి ముందుకు వస్తే సంతోషమే కదా అన్నారు.

## రోడ్డు ప్రమాదంలో యువకుడి మృతి

ధర్మపురి, ప్రభాతవార్త :
ధర్మపురి మండలం బుర్‌దేష్‌పల్లి గ్రామానికి చెందిన దుగ్గిళ్ల నాగరాజు(30) అనే యువకుడు ద్విచక్ర వాహన ప్రమాదంలో సోమవారం మృతిచెందాడు. పోలీసులు తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి... నాగరాజు బుర్‌దేష్‌పల్లి నుండి ధర్మపురికి వచ్చి తిరిగి వెళ్తున్న సమయంలో మార్గమధ్యలో నర్స య్యపల్లె స్టేజీ సమీపాన ఎదురుగా ధర్మపురికి చెందిన గాడిచర్ల గంగన్న ఎదురుగా బైక్‌పై వస్తూ నాగరాజు వాహనాన్ని ఢీకొట్టడంతో నాగరాజు కిందపడిపోగా తీవ్ర గాయాలై అక్కడికక్కడే మృతిచెందాడు. మృతుని భార్య లావణ్య ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు పోలీసులు తెలిపారు.

## లైన్‌మెన్‌తో గొడవకు దిగిన చిరు వ్యాపారులు

జగిత్యాల టౌన్,ప్రభాతవార్త :
జగిత్యాల పట్టణంలోని జవహార్ రోడ్డు,ఫారెస్ట్ ఆఫీస్ పక్కన చిరు



వ్యాపారులకు సరఫరా అవుతున్న విద్యుత్ వైర్ వీధి లైన్‌మెన్ కనెక్షన్ కట్ చేయడంతో చిరు వ్యాపారులు లైన్‌మెన్‌తో గొడవకు దిగారు.దీంతో రోడ్డుపై కొద్దిసేపు ఏమి జరుగుతుందని రహదారిపై రాకపోకలు సాగించే వారిని ఆందోళనకు గురి చేసింది.అయితే అధికారుల ఆదేశాలతోనే లైన్‌మెన్ విద్యుత్తు సరఫరా తొలగిస్తున్నట్లు తెలుస్తుంది.సరఫరా ఎందుకు కట్ చేశారని కొందరు చిరు వ్యాపారులు లైన్‌మెన్‌పై దాడికి దిగే ప్రయత్నం చేయడంతో స్థానికులు సర్దిచెప్పగా సమస్య సద్దుమనిగింది.

## పీఎం మోడీ చిత్రపటానికి పాలాభిషేకం

ముస్తాబాద్, ప్రభాతవార్త :
పిఎం కిసాన్ సమ్మాన్ నిధి పన్నెండవ విడతలో భాగంగా రైతుల ఖాతాలో డబ్బులు జమ కావడంతో హర్షం వ్యక్తం చేస్తూ మండల కేంద్రంలోని వివేకానంద విగ్రహం వద్ద కిసాన్ మోర్చా రాష్ట్ర నాయకులు చర్లపల్లి సుధాకర్‌రెడ్డి ఆధ్వర్యంలో ప్రధాన మంత్రి మోడీ చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. ఈ కార్యక్రమంలో బిజెపి, బిజెవైయం నాయకులు, కార్యకర్తలు, రైతులు పాల్గొన్నారు.



# ప్రకృతి వైపరీత్యమా,దేవుడికి కోపం వచ్చిందా....?

### కుంగిన లక్ష్మినరసింహుడి గర్భగుడి పైభాగం.

### ఆంధోళనలో భక్తులు,పునర్నిర్మాణానికి సన్నాహం.

### కొన్ని రోజుల వరకు దర్శనం నిలిపివేత.

వెల్గటూర్,ప్రభాతవార్త :
జగిత్యాల జిల్లా వెల్గటూర్ మండలం కిషన్‌రావుపేట గ్రామ శివారులో గుట్టపై స్వయంభుగా వెలిసిన శ్రీ నాగవల్లి లక్ష్మినరసింహస్వామి ఆలయం పైనున్న రాతి గుండు ఉన్నట్టుండి కిందికి కుంగడంతో ఆలయ ప్రాంగణం దెబ్బతిన్నది.పై కప్పులాగా ఉండే అంతపెద్ద రాతి గుండు లక్ష్మిసమేత నరసింహుడి విగ్రహాల పైభాగంలో తాకీతాకనట్టుగా ఆగిపోయింది.ఇది గత కొద్ది రోజుల క్రితం జరిగినప్పటి భక్తుల మనోభావాలు దెబ్బతింటాయనే భావనతో ఆలయ కమిటీ బయట చెప్పకుండా ఓ వైష్ణవ మఠాదిపతిని తీసుకొచ్చి ఆలయాన్ని పరిశీలించారు.క్షుణ్ణంగా పరిశీలించిన ఆయన ఆలయ విరుద్ధ కార్యక్రమాల వల్ల ఇలా జరిగి ఉండవచ్చని అనుమానం వ్యక్తం చేస్తూ,స్వయంభూ వెలిసిన దేవుడి ప్రతిమలకు ఎలాంటి ఆటంకం కలగకుండా ఆలయ పునరుద్ధరణ పనులు చేపట్టాలని ఆలయ కమిటీకి సూచించినట్లు తెలిసింది.ఈ విషయంగా ఆలయంలో భక్తులకు కొన్ని రోజుల పాటు దర్శనం నిలిపివేస్తున్నట్లు కమిటి నిర్ణయించింది.అత్యంత పురాతన యాదగిరి ఆలయంలాంటి ప్రసిద్ధి చెందిన ఈ నాగవెల్లి లక్ష్మినారసింహ స్వామి ఆలయ పునర్నిర్మాణంలో భాగంగా ప్రభుత్వం,దేవాదాయ శాఖ ,ప్రజల సహకారంతో తిరిగి అభివృద్ధికి నోచుకోవాలని పలువురు అభిప్రాయపడుతున్నారు.



## విద్యారంగానికి పెద్దపీట వేస్తున్న తెలంగాణ ప్రభుత్వం

### -- జడ్‌పిటిసి డాక్టర్ శ్రీరామ్ శ్యాం

*జమ్మికుంట రూరల్, ప్రభాత వార్త:*

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం విద్యారంగానికి పెద్దపీట వేస్తుందని జమ్మికుంట జడ్‌పిటిసి డాక్టర్ శ్రీరామ్ శ్యాం అన్నారు. జమ్మికుంట మండలం కోరపల్లి గ్రామంలోని జిల్లా పరిషత్ సెకండరీ పాఠశాలలో నూతన వంటగది, అదనపు తరగతి గదులకు, ప్రహరీ గోడకు భూమి పూజ చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా జమ్మికుంట జడ్‌పిటిసి డాక్టర్ శ్రీరామ్ శ్యాం హాజరై భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.... తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం విద్యా విధానాన్ని బలోపేతం చేయడంలో ఎంతగానో కృషి చేస్తుందని కొనియాడారు. ప్రైవేట్ పాఠశాల దీటుగా ప్రభుత్వ పాఠశాలలో నడుస్తున్నాయని వారు గుర్తు చేశారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం కేజీ టు పీజీ విద్య ఏర్పాటు చేయడం మూలంగా బడుగు, బలహీన వర్గాలకు ఎంతగానో మేలు జరుగుతుందని అన్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అన్ని నియోజకవర్గాల్లో బిసి గురుకులాలు, ఎస్‌సి గురుకులాలు ఏర్పాటు చేశారని, తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం మన ఊరు - మన బడి ప్రణాళికలో భాగంగా గ్రామీణ ప్రాంతం పాఠశాలలో ఎంతగానో అభివృద్ధి సాధిస్తుందని వారు గుర్తు చేశారు. అందులో భాగంగా కోరపల్లి గ్రామంలో దాదాపు 17 లక్షల వ్యయంతో భూమి పూజ చేయడం జరిగిందని, దానితో పాటు జిల్లా పరిషత్ నిధుల నుండి నాలుగు లక్షల 80వేలతో నూతన వంట గది నిర్మాణం భూమి పూజ చేశామని తెలిపారు. ఈ కార్యక్రమంలో కోరపల్లి సర్పంచ్ రమా రాజయ్య, ఎంపిటిసి సభ్యులు కడవేరుగు మమత మోహన్, ఉప సర్పంచ్ ఓదెలు, వార్డు సభ్యులు అరుణ రమేష్, లక్ష్మి, పాఠశాల ఇంచార్జీ ప్రధానోపాధ్యాయులు సదానందచారి, టిఆర్ఎస్ నాయకులు, పింగిళి శ్రీనివాస్, మైస మహేందర్, కుమార్, శ్రీనివాస్, రాజేందర్, గ్రామ పాఠశాల ఉపాధ్యాయులు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.



## వాసవి వనిత క్లబ్ సభ్యులకు అవార్డుల పంట

### -- సేవలను గుర్తించినందుకు సంతోషం వ్యక్తం చేసిన అయిత రమాదేవి

*జమ్మికుంట, ప్రభాత వార్త:*

జమ్మికుంట వాసవి వనిత క్లబ్‌కు అవార్డుల పంట పండింది. ఆదివారం కరీంనగర్ జిల్లా కేంద్రంలో వి పార్క్ కన్వెన్షన్ హాల్‌లో జరిగిన వాసవి క్లబ్ ఇంటర్నేషనల్ రీజియస్ 3 కాన్ఫరెన్స్ అవార్డు ఫంక్షన్‌లో జమ్మికుంట వాసవి వనితా క్లబ్‌కు 11 అవార్డులు రావడం చాలా సంతోషంగా ఉందని, జమ్మికుంట వాసవి వనిత క్లబ్ అధ్యక్షురాలు అయిత రమాదేవి ఒక ప్రకటనలో తెలిపారు. వాసవి వనిత క్లబ్ ప్రారంభించినప్పటి నుండి మండలంలో అనేక సేవా కార్యక్రమాలు నిర్వహిస్తూ సామాజిక సేవలో వాసవి వనిత క్లబ్ సభ్యులందరూ కూడా తమ వంతు సహాయ సహకారాలు అందిస్తూ అభివృద్ధి పథంలోకి తీసుకెళ్ళడం మా అదృష్టంగా భావిస్తున్నామని ఆమె అన్నారు. మా సేవలను గుర్తించి వాసవి క్లబ్ ఇంటర్నేషనల్ వారు జమ్మికుంట వాసవి క్లబ్‌కు 11 అవార్డులు ప్రకటించడం మాకు ఆనందం కలిగించిందని, అలాగే మా బాధ్యతను మరింత పెంచిందని ఆమె అన్నారు. ముఖ్యంగా ఇందులో బెస్ట్ ప్రెసిడెంట్ అవార్డు, బెస్ట్ సర్వీస్ ప్రెసిడెంట్ అవార్డు, బెస్ట్ ప్రోగ్రామింగ్ అవార్డు, బెస్ట్ క్రాఫ్ట్ బుక్ అవార్డు, బెస్ట్ బుక్ బ్యానర్ ప్రజెంటేషన్ అవార్డు జమ్మికుంట వాసవి వనిత క్లబ్‌కు రావడం జరిగిందని ఆమె అన్నారు. తను అధ్యక్షురాలుగా ఉన్న సమయంలో ఇన్ని అవార్డులు రావడం ఎంతో సంతోషంగా ఉందని, మాకు అన్ని విధాల సహకరించిన వాసవి వనిత క్లబ్ సభ్యులందరికి పేరుపేరునా ధన్యవాదాలు తెలిపారు. రానున్న రోజుల్లో జమ్మికుంట వాసవి వనిత క్లబ్ ఆధ్వర్యంలో మరిన్ని సేవా కార్యక్రమాలు నిర్వహిస్తామని ఆమె అన్నారు.



## బిజెపి ఆధ్వర్యంలో స్వీట్లు పంచి సంబరాలు

*జమ్మికుంట, ప్రభాత వార్త:*

రైతు బాంధవుడు, ప్రధాని నరేంద్ర మోదీ సోమవారం సుమారు 12 కోట్ల మంది రైతులకు రూ. 2వేల చొప్పున కిసాన్ సమ్మాన్ నిధి కింద నేరుగా వారి ఖాతాల్లో జమ చేయడం పట్ల జమ్మికుంట బిజెపి పట్టణ మున్సిపాలిటీ పరిధిలోని 3వ వార్డు రామన్నపల్లిలో కిసాన్ మోర్చా అధ్యక్షులు ఉడుగుల రవి కుమార్ ఆధ్వర్యంలో బిజెపి నాయకులు సంబరాలు జరుపుకుని స్వీట్లు పంచిపెట్టారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధులుగా పట్టణ అధ్యక్షులు జీడి మల్లేష్ హాజరై మాట్లాడుతూ.... రాష్ట్ర ప్రభుత్వం అందిస్తున్న రైతు బంధు కంటే ఎక్కువ మేలు చేస్తున్న కేంద్ర ప్రభుత్వం రైతులు పండించిన ధాన్యానికి మద్ధతు ధర కల్పిస్తూ, ఎరువులపై సబ్సిడీ అందిస్తూ, పంట రుణాల సౌకర్యం కల్పిస్తున్నారని ప్రజలకు, రైతులకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో పల్లపు రవి, కొలకని రాజు, ఇటుకల స్వరూప, మోడం రాజు, రావుల శ్రీనివాస్, కైలాస కోటి గణేష్, ఉడుగుల రవి కుమార్, గర్రెపల్లి నిరూప రాణి, రామస్వామి, రజియా, ఇల్లందుల శ్రీనివాస్, కుమార్, మహేష్, కుమార్, దేవ రాజు, అరవింద్, మధు, కృష్ణమూర్తి, మహేష్, రవి, కొమురయ్య, సమ్మయ్య, కార్యకర్తలు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.



## జమ్మికుంట మండల పద్మశాలి సంఘం అధ్యక్షునిగా నూకల రాజేశం

*జమ్మికుంట, ప్రభాత వార్త:*

జమ్మికుంట మండల పద్మశాలి సంఘం అధ్యక్షునిగా నూకల రాజేశంను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. కరీంనగర్ జిల్లా పద్మశాలి సంఘం ఆధ్వర్యంలో జమ్మికుంట మండల నూతన కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షునిగా నూకల రాజేశం, ప్రధాన కార్యదర్శిగా బిట్ల రాజేందర్, కోశాధికారిగా శామంతుల మల్లేశం, ఉపాధ్యక్షులుగా ఉడుత నరసింహ స్వామి, కార్యవర్గ సభ్యులుగా 12 మంది సభ్యులను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. జమ్మికుంట పట్టణంలోని పద్మశాలి భవనంలో పద్మశాలి కులస్థులు తరలివచ్చారు. కరీంనగర్ జిల్లా పద్మశాలి సంఘం ప్రధాన కార్యదర్శి వొల్లాల కృష్ణ హరి, కోశాధికారి అలుస భద్రయ్య, ప్రచార కార్యదర్శి చిలుక నర్సప్ప, ఉపాధ్యక్షులు సిరిమల్లే జయేందర్, స్వర్గం నర్సన్న, జమ్మికుంట నాయకులు మాజీ జడ్‌పిటిసి జిల్లా పద్మశాలి సంఘం మాజీ వైస్ ప్రెసిడెంట్ ఆరకాల వీరేశలింగం, జమ్మికుంట పట్టణ అధ్యక్షులు డాక్టర్ వీరస్వామి, జమ్మికుంట మండల మాజీ అధ్యక్షులు ఉడుత రమేష్, మామిడాల శ్రీధర్ సమక్షంలో ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. జమ్మికుంట మండల పట్టణ పద్మశాలి కుల బాంధవులు హర్షం వ్యక్తం చేశారు. కాగా సత్కరించి అభినందించారు.



## బాధిత కుటుంబాలను పరామర్శించిన సుద్దాల

*మల్యాల, ప్రభాత వార్త:*

మల్యాల మండలం తాటిపల్లి గ్రామంలో ఇటీవల ప్రమాదవశాత్తు ఎస్సారెస్పీ కాలువలో గల్లంతయి మృతి చెందిన బింగి ప్రసాద్ పూజారి



కుటుంబ సభ్యులను మాజీ మంత్రి, బిజెపి నాయకులు సుద్దాల దేవయ్య పరామర్శించారు. అలాగే మండల కేంద్రంలో చిరుత గంగాధర్ మృతి చెందడంతో అతని తండ్రి రాజలింగంను కూడా కలిసి ఈ సందర్భంగా ఆయన కుటుంబ సభ్యులకు సానుభూతి తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల బిజెపి అధ్యక్షులు శ్రవణ్, జిల్లా ఉపాధ్యక్షులు వేణు, ప్రధాన కార్యదర్శి మల్లేశం, బొబ్బిలి వెంకటస్వామి, కరాబుజ చక్రం, బూసరపు మౌనిక నిఖిల్, రాచర్ల నరేష్, గునుకొండ తిరుపతి, సిరిగిరి తిరుపతి, పొన్నం మల్లేశం, గంగ స్వామి, రాచర్ల రామన్న, కంచర్ల నర్సయ్య, గోపిరెడ్డి, భాస్కర్‌తో పాటు పలువురు నాయకులు పాల్గొన్నారు.

## కేటిఆర్ పిఏ తిరుపతి జన్మదిన వేడుకలు

*మల్యాల, ప్రభాత వార్త:*

రాష్ట్ర పురపాలక ఐటి శాఖ మంత్రి కేటిఆర్ వ్యక్తిగత సహాయకులైన



మల్యాల మండలం పోతారం గ్రామానికి చెందిన బండారి తిరుపతి జన్మదిన వేడుకలను సోమవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పోతారం గ్రామ సర్పంచ్ రాసమల హరీష్ ఆధ్వర్యంలో గ్రామ పంచాయితీ ఆవరణలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో బర్త్‌డే వేడుకల సందర్భంగా కేక్‌ను కట్ చేసి సంబరాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కోరె రెడ్డి, నర్సయ్య, జవాజీ శ్రీను, భూమేష్, శ్రీనివాస్, పోడేటి గంగాధర్‌తో పాటు గ్రామస్థులు పాల్గొన్నారు.

## దళిత బంధు యూనిట్‌ను ప్రారంభించిన మున్సిపల్ చైర్మన్

*జమ్మికుంట, ప్రభాత వార్త:*

జమ్మికుంట మున్సిపల్ పరిధిలోని ధర్మారంలో పద్మ వైష్ణవి బోటిక్ కంప్యూటర్ ఎంబ్రయిడింగ్ షాప్‌ను మున్సిపల్ చైర్మన్ తక్కళ్ళపల్లి రాజేశ్వర్ రావు ప్రారంభించారు. ఈ సందర్భంగా మున్సిపల్ చైర్మన్ రాజేశ్వర్ రావు మాట్లాడుతూ.... దేశంలో ఎక్కడ లేని విధంగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం, సిఎం కేసీఆర్ ఎంతో ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన దళిత బంధు పథకాన్ని దళితులు సద్వినియోగం చేసుకుని దళిత బంధు పథకాన్ని దళితులు సద్వినియోగం చేసుకుని ఆర్థికంగా అభివృద్ధి చెందాలని కోరారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్‌పర్సన్ దేశిని స్వప్న కోటి, కౌన్సిలర్ బొంగోని వీరన్న, మనోహర్ రావు తదితరులు పాల్గొన్నారు.



# పోలీసు అమరవీరుల సంస్మరణ దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించాలి

**- జిల్లా ఎస్పీ డి ఉదయ్‌కుమార్‌రెడ్డి**



ఆదిలాబాద్, ప్రభాతవార్త

పోలీసు అమరవీరుల సంస్మరణ దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించాలని జిల్లా ఎస్పీ డి ఉదయ్‌కుమార్‌రెడ్డి అన్నారు. ఈసందర్భంగా సోమవారం స్థానిక పోలీసు ముఖ్య కార్యాలయం నుంచి అమరవీరుల దినోత్సవ సందర్భంగా నిర్వహిస్తున్న కొన్ని కార్యక్రమాల షెడ్యూల్ విడుదల చేశారు. మెగా రక్తదాన కార్యక్రమం, పోలీసు అమరవీరుల స్తూపం వద్ద సంస్మరణ దినోత్సవం, పోలీసు ఓపెన్ హౌస్ కార్యక్రమం, షార్ట్ ఫిలి, ఫొటోగ్రఫీ పోటీలు, సైకిల్ ర్యాలీ, ప్రజల మధ్య పోలీసుల ర్యాలీలు, ప్రధాన కూడళ్ల వద్ద హోర్డింగ్స్ ఏర్పాటు, పౌరుల మన్ననలు పొందడానికి పోలీసులు చేయాల్సిన కృషి , 24న కానిస్టేబుల్ స్థాయి నుంచి ఏఎస్పై స్థాయి వరకు వ్యాసరచన పోటీలు నిర్వహించబడుతాయని తెలిపారు. ఈ వ్యాసరచన పోటీలను తెలుగు, ఇంగ్లీష్, ఉర్దూ భాషలలో నిర్వహించాలని, 500 పదాలతో కూడిన వ్యాసరచనలో ప్రతిభ కనబర్చిన మొదటి ముగ్గురికి అవార్డు ప్రదానం ఉంటుందని తెలిపారు.

ఆదిలాబాద్ వార్త



## యాదవ సంఘం మండల నూతన కార్యవర్గం ఎన్నిక

నేరడిగొండ, ప్రభాతవార్త

మండలంలో యాదవ సంఘం మండల నూతన కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. గౌరవాధ్యక్షులుగా ఒర్స భూమన్నయాదవ్, అధ్యక్షులుగా మర్ల విజయ్‌కుమార్ యాదవ్, ప్రధాన కార్యదర్శి బాధ వెంకటరమణ యాదవ్‌లను జిల్లా అధ్యక్షు, ప్రధాన కార్యదర్శులు కె. రఘువీర్‌యాదవ్, ఎ హన్మాండ్లు యాదవ్ ఆధ్వర్యంలో ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ గొర్ల రాజు యాదవ్, బోథ్ డివిజన్ అధ్యక్షులు గొర్ల సురేందర్ యాదవ్, ఎన్. నవీన్ యాదవ్, వేణుగోపాల్ యాదవ్, ఎం. శ్రీనివాస్‌యాదవ్, వాంకిడి సర్పంచ్ రాజు, స్థానిక యాదవ సంఘం సభ్యులు పాల్గొన్నారు.

## హిందూ మహిళలను అవమానించిన టీఎస్‌పీఎస్‌పీ చర్యలు తీసుకోవాలి

ఆదిలాబాద్, ప్రభాతవార్త

జిల్లా కేంద్రంలోని నిర్వహించిన గ్రూప్ వన్ పరీక్ష రాయడానికి వచ్చిన హిందూ మహిళలను గాజులు పలగొట్టించి మేట్టలు, ఖాళీ పట్టీలు ఇతర పేర్లను దీవించి హిందూ సోదరీమణులను హిందూ సాంప్రదాయాలకు విరుద్ధంగా అవమానం చేసిన తెలంగాణ టీఎస్‌పీఎస్‌సీ, సహకరించిన వివిధ శాఖల అధికారులపైన తలమడుగు హిందూ ఉత్సవ సమితి సభ్యులు సోమవారం తలమడుగు మండల కేంద్రంలో గల పోలీసు స్టేషన్‌లో ఐపీసీ ప్రకారం చర్యలు తీసుకోవాలని పోలీసు శాఖను కోరారు. అదేవిధంగా చట్టరీత్య చర్యలు తీసుకోవాలని తహసీల్దార్ కార్యాలయంలో డిప్యూటీ తహసీల్దార్‌కు వినతి పత్రాన్ని అందజేశారు. ఈకార్యక్రమంలో హిందూ ఉత్సవ సమితి సభ్యులు నల్ల పద్మాకర్‌రెడ్డి, రామ్‌రెడ్డి, ప్రేమేందర్‌రెడ్డి, మంతెన శ్రీకాంత్, నారాయణరెడ్డి, నిచల్‌రెడ్డి, నరేష్‌యాదవ్ ఉన్నారు.






అవగాహన కల్పిస్తున్న దృశ్యం

## చట్టాలు, హక్కులపై గ్రామస్తులకు అవగాహన

సిరికొండ, ప్రభాతవార్త

మండలంలోని రాయిగూడ గ్రామస్తులతో ఆత్మీయ సమావేశం నిర్వహించారు. గ్రామంలో నెలకొన్న సమస్యల గురించి చర్చించి వాటి పరిష్కారానికి గ్రామస్తులు కృషి చేయాలని న్యాయవాది , బార్ అసోసియేషన్ సెక్రటరీ పంద్రం శంకర్ పిలుపునిచ్చారు. అలాగే ఆదివాసీ సమస్యలు చట్టాలు, హక్కుల గురించి గ్రామస్తులతో చర్చించారు. ఏదైనా న్యాయ సహాయం కావాల్సి వస్తే తాను అందుబాటులో ఉండి ఉచిత న్యాయ సహాయం తప్పకుండా చేస్తానని గ్రామస్తులకు తెలిపారు. ఈకార్యక్రమంలో సర్పంచ్ జుగ్నక్ లక్ష్మి క్రిష్ణ, ఉప సర్పంచ్ ఆత్రం శంబు, సార్మేడి పంద్ర అమృత్‌రావు, పటేల్ పంద్రం హనమంతు, దేవరి శ్రీకాంత్, మహాజన్ సిడాం మదన్, కుంరం లక్ష్మణ్ గ్రామస్తులు పాల్గొన్నారు.



## గ్రంథాలయానికి ఆర్థిక సాయం అందజేత

సిరికొండ, ప్రభాతవార్త

మండల కేంద్రంలో యువసేన దాతల సహకారంతో రెండు నెలల క్రితం ప్రారంభించిన గ్రంథాలయానికి కాంగ్రెస్ పార్టీ తరుపున పుస్తకాలు, రూ. 5వేల నగదును అందజేశారు. కాంగ్రెస్ మండల అధ్యక్షుడు మాట్లాడుతూ ప్రతి ఊరులో గుడి, బడి గ్రంథాలయం ఉండాలన్నారు. ప్రతి ఒక్కరూ చదువుకొని మంచి భవిష్యత్‌లో ఉండాలన్నారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు షేక్ ఇమామ్, మైనార్టీ అధ్యక్షుడు రంజాన్, నవీన్‌లు పాల్గొన్నారు.

## పూలే దంపతులకు ఘన నివాళి

ఆదిలాబాద్, ప్రభాతవార్త

మాలీ సంఘం జెండా వారోత్సవాల్లో భాగంగా తలమడుగు మండలంలోని కుచ్లాపూర్ గ్రామంలో ముందుగా పూల దంపతులకు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం అక్కడే మాలీ వారోత్సవ జెండాను సంఘ రాష్ట్ర సభ్యులు ఆవిష్కరించారు. ఈసందర్భంగా మాలీ సంఘం మహాసభల్లో రాష్ట్ర సభ్యులు మాట్లాడుతూ సంఘం బలోపేతానికి ప్రతి ఒక్కరూ పాటు పడాలని, మన హక్కులను మనమే కాపాడుకోవాలన్నారు. ఈకార్యక్రమంలో రాష్ట్ర అధ్యక్షులు సుకుమార్ పెట్కులే, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సాంబన్న, మాజీ ఎంపీటీసీ వామన్, కోశాధికారి సతీష్, మహారాజ్ రాములు సండే, ఆసిఫాబాద్ జిల్లా అధ్యక్షులు శంకర్, ఉప సర్పంచ్ కిసాన్, ఆయా మండలాల అధ్యక్షులు మహాజనులు, మాలీ సంఘం మండలాల అధ్యక్షులు, మహాజనులు మాలీ సంఘం సభ్యులు గ్రామస్తులు పాల్గొన్నారు.

## నరేంద్ర మోడీ చిత్రపటానికి పాలాభిషేకం

ఆదిలాబాద్, ప్రభాతవార్త

భారతీయ జనతా పార్టీ కిసాన్ మోర్చా ఆధ్వర్యంలో నరేంద్ర మోడీ చిత్రపటానికి పాలాభిషేకం నిర్వహించారు. ఆదిలాబాద్ జిల్లా కేంద్రంలోని కృషి విజ్ఞాన్ కేంద్రంలో జాతీయ సమ్మాన్ సమ్మేళన్ జరిగింది. కేంద్ర, ప్రభుత్వం అందిస్తున్న కిసాన్ సమ్మాన్ నిధి విడుదల సందర్భంగా అధికారులు ఈ కార్యక్రమాన్ని చేపట్టారు. ఈకార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఎంపీ సోయంబాపురావు, బీజేపీ జిల్లా అధ్యక్షులు పాయల శంకర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎంపీ సోయం బాపురావు మాట్లాడుతూ రైతు బాంధవుడు నరేంద్ర మోడీ వారు రైతుల కోసం ఎన్నో సంక్షేమ పతకాలు ప్రవేశ పెట్టారు. అందులో భాగంగా పేద మధ్యతరగతి రైతులకు అపన్న హస్తంగా కిసాన్ సమ్మాన్ నిధి ఒకటన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కిసాన్ మోర్చా అధ్యక్షులు దయాకర్ రైతులతో పాటు పట్టణ బీజేపీ నాయకులు లాలామున్న, ఆకుల ప్రవీణ్, దినేష్ మటోలియా, జోగురవి, వేదవ్యాస్, రాజేష్, నగేష్‌రెడ్డి పాల్గొన్నారు.

## క్రీడా దుస్తులు పంపిణీ

ఆదిలాబాద్, ప్రభాతవార్త

తలమడుగు మండలంలోని దేవాపూర్ గ్రామంలో గల జడ్పీహెచ్‌ఎస్ పాఠశాలకు చెందిన క్రీడ విద్యార్థులకు స్థానిక సర్పంచ్ ఫాతిమా అబ్దుల్లా తన సొంత డబ్బులతో 20 మంది విద్యార్థిని విద్యార్థులకు క్రీడ దుస్తులను అందజేసి ఉదారతను చాటుకునానరు. సర్పంచ్ మాట్లాడుతూ చదువుతో పాటు క్రీడలలో అన్ని రంగాలలో కూడా రాణించాలన్నారు. విద్యార్థులకు తోడుగా ఎప్పుడు మేముంటామన్నారు. బోథ్ అధికార ప్రతినిధి మొట్టే కిరణ్‌కుమార్ మాట్లాడుతూ క్రీడలతో మానసిక ఉల్లాసం ఉంటుందన్నారు. వాళ్లను ప్రోత్సాహకంగా క్రీడ దుస్తులను పంపిణీచేసిన స్థానిక సర్పంచ్ ఫాతిమా అబ్దుల్లా ఉదారతను కొనియాడారు. అనంతరం పాఠశాల సిబ్బంది సర్పంచిని ఘనంగా శాలువాతో సన్మానించారు. ఈకార్యక్రమంలో స్థానిక సర్పంచ్ ఫాతిమా అబ్దుల్లా, బోథ్ నియోజక వర్గ అధికార ప్రతినిధి మొట్టే కిరణ్‌కుమార్, గ్రామ పెద్ద దామోదర్‌రెడ్డి, సంతోష్, ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయుల బృందం పాల్గొన్నారు.



నివాళులుర్పిస్తున్న దృశ్యం



నరేంద్ర మోడీ చిత్రపటానికి పాలాభిషేకం చేస్తున్న దృశ్యం








# పిల్లల సంరక్షణకు అన్ని శాఖల వారు బాధ్యత తీసుకోవాలి

**- కలెక్టర్ భారతి హోళికేరి**

**మంచిర్యాల ప్రతినిధి, ప్రభాతవార్త :**

పిల్లల సంరక్షణ, ఎదుగుదల బాధ్యతగా తీసుకోవాలని జిల్లా కలెక్టర్ భారతి హోళీకేరి అన్నారు. సోమవారం జిల్లా కేంద్రంలోని భీమా గార్డెన్స్ జిల్లా పరిషత్, పంచాయితీరాజ్, వైద్య ఆరోగ్యశాఖ, సంక్షేమశాఖల సమన్వయ సమావేశంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ... పిల్లలలో పోషకాహార లోపం, పిల్లల సంరక్షణ, తల్లిదండ్రులకు అవగాహనా కార్యక్రమాలు చేపట్టాలని తెలిపారు. పోషణ లోపం గుర్తించి 8 వారాలు, తీవ్రమైన లోపం గల పిల్లలను 16 వారాల వ్యవధిలో సాధారణ స్థితికి తీసుకువచ్చే విధంగా కార్యచరణ రూపొందించి, పౌష్టికాహారం అందించాలని తెలిపారు. బాలల పరిరక్షణ కమిటీ కృషి చేయాలని, బాల్యవివాహాలు జరగకుండా అడ్డుకోవాలని, బాల కార్మికులను అరికట్టాలని తెలిపారు. అదే విధంగా అంగన్వాడీ కేంద్రాలు, వివాహ నమోదు చట్టం-2002 ప్రకారం నమోదు చేయాలని తెలిపారు. ఈ నెల 20,21, 22 తేదీలలో అవగాహన కార్యక్రమాలు చేపడతామని, ప్రజల్లో అవగాహన కల్పించాలని, జిల్లాలో 846 మంది బోదకాల బాధితులు ఉన్నారని తెలిపారు. మన ఊరు-మన బడి కార్యక్రమంలో అభివృద్ధి, 248 పాఠశాలలను ఎంపిక చేసినట్లు, అభివృద్ధి పనులు పూర్తి చేసే విధంగా గ్రామస్థాయిలో సర్పంచులు దృష్టి సారించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా పరిషత్ ముఖ్య కార్యనిర్వహణ అధికారి నరేందర్, జిల్లా గ్రామీణాభివృద్ధి బి. శేషాద్రి, జిల్లా విద్యాధికారి వెంకటేశ్వర్లు, జిల్లా పంచాయితీ అధికారి నారాయణరావు, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డా॥ జి. సుబ్బారాయుడు, జిల్లా సంక్షేమాధికారి చిన్నయ్య, మండల పరిషత్ అభివృద్ధి అధికారులు, మండల పంచాయితీ అధికారులు, సిడిపిఓలు సూపర్వైజర్లు, పంచాయితీ కార్యదర్శులు, సర్పంచ్‌లు సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# తపాలా భీమా పథకాన్ని అందరూ సద్వినియోగం చేసుకోవాలి



**జన్నారం, ప్రభాతవార్త :**

ఇండియా పోస్ట్ ఆఫీస్ ప్రవేశపెట్టిన గ్రూప్ ఆక్సిడెంట్ గార్డ్ పాలసీ పథకాన్ని ప్రతీ ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని తపాలాశాఖ సిబ్బంది అన్నారు. సంవత్సరానికి 399 రూపాయలు లేదా 299 రూపాయలు ప్రీమియం చెల్లించి పది లక్షల రూపాయల భీమా పొందవచ్చు. ఇందులో 399 రూపాయల ప్రమాద రక్షణ పథకంలో పాలసీదారు మరణించినా, శాశ్వత వైకల్యం కలిగినా, పాక్షిక వైకల్యం కలిగినా పది లక్షల రూపాయల భీమా వర్తిస్తుంది. 299 రూపాయల ప్రమాద రక్షణ పథకంలో కూడా ఇవన్నీ వర్తిస్తాయి కానీ 399 రూపాయల ప్రమాద రక్షణ పథకంలో పాలసీదారు మరణిస్తే కుటుంబంలోని పిల్లలకూ విద్యా ఖర్చులకు వర్తించే లక్ష రూపాయలు ఇవ్వరని అన్నారు. ప్రతీ ఒక్కరూ ఈ పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

# సింగరేణిలో ప్రారంభమైన 53వ లాంగ్ టెన్నిస్ పోటీలు

**మందమర్రి, ప్రభాతవార్త :**



ఈ రోజు మందమర్రి ఏరియా సింగరేణి హైస్కూల్ మైదానంలో వర్క్ పీపుల్స్ స్పోర్ట్స్ మరియు గేమ్స్ ఆధ్వర్యంలో 53వ డిపార్ట్మెంటల్ లాంగ్ టెన్నిస్ పోటీలను నిర్వహించారు. ఈ పోటీలకు ముఖ్య అతిథులుగా పర్సనల్ డిపార్ట్మెంట్ హెచ్.ఒ.ఎం శ్యాంసుందర్ హాజరై క్రీడాకారులను పరిచయం చేసుకున్నారు. అనంతరం వారు మాట్లాడుతూ.. సింగరేణి సంస్థలో పనిచేస్తున్న ఉద్యోగ క్రీడాకారులకు యాజమాన్యం మెరుగైన వసతులు కల్పిస్తుందని క్రీడాకారులు క్రీడా స్పూర్తితో కంపెనీ లెవెల్ మరియు కోల్ ఇండియా స్థాయి పోటీలలో పాల్గొని బహుమతులు సాధించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో టిబిజికెఎస్ ఉపాధ్యక్షులు మేడిపల్లి సంపత్ మరియు బడికెల సంపత్, ఏఐటియుసి నాయకులు దినేష్, స్పోర్ట్స్ హానరరి సెక్రటరీ సంఘమిత్ర, స్పోర్ట్స్ కో-ఆర్డినేటర్ చిన్నయ్య, జనరల్ క్యాప్టెన్ ఓం. నారాయణ, గ్రౌండ్ ఇంచార్జి ఎన్. తిరుపతి, లాంగ్ టెన్నిస్ క్యాప్టెన్ ఎం. కిషన్ మరియు క్రీడాకారులు నాయకులు అధికారులు పాల్గొన్నారు.

# అప్పుల బాధతో రైతు ఆత్మహత్య

**లక్షెట్టిపేట, ప్రభాతవార్త :**



అప్పుల బాధ భరించలేక మంచిర్యాల జిల్లా లక్షెట్టిపేట పురపాలక సంఘం పరిధిలోని గంపలపల్లికి చెందిన రాగుల శంకరయ్య (54) అనే రైతు పురుగుల మందు తాగి చికిత్స పొందుతూ సోమవారం మృతి చెందాడు. ఈ యేడు తనకు ఉన్న రెండు ఎకరాలతో పాటు మరో ఐదు ఎకరాల భూమిని కౌలుకు తీసుకొని వరి, పత్తి పంటలను సాగు చేస్తున్నాడు. గత ఎనిమిదేళ్ళుగా వ్యవసాయం చేస్తున్నా... ఆశించిన దిగుబడులు లేక అప్పులు చేస్తూ వస్తున్నాడు. ఈ క్రమంలో సుమారు రూ॥ 8 లక్షల మేరకు అప్పులు పెరిగిపోయాయి. వాటిని ఎలా తీర్చాలనే బెంగ పట్టుకుంది. ఆ అప్పుల బాధ భరించలేక ఈ నెల 14న పొలం వద్ద పురుగుల మందు సేవించగా కుటుంబ సభ్యులు చికిత్స నిమిత్తం కరీంనగర్ ప్రైవేటు హాస్పిటల్‌లో చేర్పించారు. అక్కడ చికిత్స పొందుతూ సోమవారం మృతి చెందాడు. ఈ మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు లక్షెట్టిపేట ఎస్ఐ చంద్రశేఖర్ పేర్కొన్నారు.

## నిర్మల్ వార్త



# ప్రజావాణి ఫిర్యాదులను తక్షణమే పరిష్కరించాలి

**- అదనపు కలెక్టర్ హేమంత్ బోర్కడే**

**నిర్మల్ జిల్లా ప్రతినిధి, ప్రభాతవార్త :**

ప్రజావాణి కార్యక్రమానికి ప్రాధాన్యతనిస్తూ ఫిర్యాదులను సత్వరమే పరిష్కరించాలని అదనపు కలెక్టర్ హేమంత్ బోర్కడే అధికారులకు సూచించారు. జిల్లా పాలనాధికారి కార్యాలయం సమావేశ మందిరంలో సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమానికి 40 ఫిర్యాదులు అందాయని, జిల్లాలోని వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన ఫిర్యాదుదారులు తమ సమస్యలను అదనపు కలెక్టర్‌కు విన్నవిస్తూ ఆర్జీలు సమర్పించారు. కాగా ఆర్జీలను పెండింగ్‌లో పెట్టకుండా ఎప్పటికప్పుడు పరిశీలన జరుపుతూ సమస్యలను పరిష్కరించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

# పలువురు తహసిల్దార్ ముందు బైండోవర్

**నిర్మల్ రూరల్, ప్రభాతవార్త :**

ఆదిలాబాద్ ఎక్సైజ్ అసిస్టెంట్ కమీషనర్ ఆదేశాల మేరకు నిర్మల్ పరిధిలో, రూరల్ మండలలోని వివిధ గ్రామాలు, తండాలకు చెందిన తొమ్మిది మందిని స్థానిక తహసిల్దార్ ఎదుట సోమవారం హాజరుపరిచి బైండోవర్ చేసినట్లు నిర్మల్ ఎక్సైజ్ ఎస్సై రాయబారపు రవికుమార్ తెలిపారు. సుంకం చెల్లించబడని మద్యం, మొదలైన వాటిని అమ్ముతున్నారన్న వ్యక్తులు నిమ్మ మోహన్, బొపల్లి రవి, జాదవ్ నగేష్, గనిమేన మల్లేష్, అరుకుల రామాగౌడ్, క్యాతం రవీందర్‌గౌడ్, కుంట నారాయణ, జాదవ్ ఫకీరా, పున్నేరి పవన్ కళ్యాణ్‌లు ఎలాంటి నేరాలు చేయకఉండా ప్రభుత్వ ఖజానాకు నష్టం వాటిల్లకుండా ముందు జాగ్రత్తగా ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు బైండోవర్ చేసినట్లు ఎస్సై రవికుమార్ తెలిపారు. మరల ఇలాంటి నేరం చేస్తూ పట్టుబడిన యెడల వీరు ఒక్కొక్కరు రెండు లక్షల రూపాయల జరిమానా లేదా దానికి సమానమైన జైలుశిక్ష అనుభవించవల్సి ఉంటుందని ఎస్సై హెచ్చరించారు. ఈ కార్యక్రమలో ఎక్సైజ్ ఎస్సై రాయబారపు రవికుమార్, సిబ్బంది వెంకటేష్, కల్పన తదితరులు పాల్గొన్నారు.



పలువురు వ్యక్తులను తహసిల్దార్ ముందు బైండోవర్ చేసిన దృశ్యం





# ఘనంగా 53వ వార్షిక రక్షణ పక్షోత్సవాలు

- ✦ రక్షణ సూత్రాలే శ్రీరామరక్ష
- ✦ సింగరేణి లక్ష్యం జీరోహాని
- ✦ ఉత్పత్తి,రక్షణ బొమ్మబొరుసు లాంటివి
- ✦ ఎస్ఎంపి,ఎస్ఓపి నియమాలు కార్మికులు విధిగా పాటించాలి
- ✦ భద్రత జనరల్ మేనేజర్ వెంకటేశ్వర్



కాసిపేట, ప్రభాతవార్త

మందమర్రి ఏరియా పరిధిలో గల కాసిపేట 2 ఇంక్‌లైన్ గనిలో సోమవారం సింగరేణి నిర్వహిస్తున్న 53వ వార్షిక రక్షణ పక్షోత్సవములు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమం సంబంధిత గని భద్రత అధికారి సంతోష్ రావు అధ్యక్షతన జరిగింది. సింగరేణి వ్యాప్తంగా ఈనెల 14 నుండి 28 వరకు కొనసాగనుంది. ఇందులో భాగంగా కొత్తగూడెం నుండి ప్రత్యేక కమిటి గనిని సందర్శించి గనిలో చేపడుతున్నటువంటి రక్షణ చర్యలపై పర్యవేక్షిస్తున్నారు. ఇందులో భాగంగా కాసిపేట–2 గనిని కమిటి సందర్శించారు. ఈ కమిటి ముఖ్య అధికారి అయిన భద్రత జీఎం వెంకటేశ్వర్ ఆధ్వర్యంలో వివిధ విభాగాలకు చెందిన అధికారులు సైతం పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ముందుగా గని మేనేజర్ రవీందర్ కమిటి అధికారులను ఘనంగా స్వాగతం పలికారు. గుస్సాడి నృత్యం ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. అనంతరం గని ఆవరణలో ఏర్పాటు చేసిన సమావేశంలో కార్మికులను ఉద్దేశించి భద్రత జీఎం మాట్లాడుతూ సింగరేణి లక్ష్యం జీరోహాని అని, నాణానికి బొమ్మ బొరుసు ఎలాంటివో ఉత్పత్తి రక్షణ కూడా అలాగేనని సూచించారు. ఎస్ఎంపి, ఎస్ఓపి నియమాలు తూ చ తప్పకుండా కార్మికులు పాటించాలని, రక్షణకు సంబంధించిన పరికాలు తప్పక ఉపయోగించాలని ఆయన సూచించారు. గనులలో 80శాతం ప్రమాదాలు పనిచేసే వాళ్ల తప్పిదాల వల్లనే జరుగుతూ ఉంటాయని, పనుల్లో నిర్లక్ష్యం వహించరాదని అన్నారు. ఉత్పత్తిలో భాగమే భద్రత అని సూచించారు. పని జరుగు స్థలంలో సహచరుల సలహాలు సూచనలు నిర్మానాత్మకంగా ఉండాలని అన్నారు. ఎట్టి పరిస్థితుల్లో కూడా కార్మికులు నిర్లక్ష్య ధోరణిని అవలంభించరాదని తెలిపారు. మనమందరం జీరో హార్మ్ వైపు పయనించాలని తెలిపారు. భద్రత నా బాధ్యత అని ప్రతీ కార్మికుడు పాటించాలని తెలిపారు.




ఆయన తెలిపారు. ఎస్ఎంపి అనగా సేఫ్టి మేనేజ్‌మెంట్ ప్లాన్‌ను కార్మికులు తూ.చ తప్పకుండా ఆచరించాలని, ఎస్ఎంపి నియమాలు స్థిరత్వం కావని కాలానుగుణంగా మార్పులు చేర్పులు జరుగుతూ ఉంటాయని అన్నారు. ఎస్ఎంపి అనగా సేఫ్టి ఆపరేషన్ ప్రొసిజర్‌ను పని ప్రదేశంలో ప్రతీ కార్మికులు పాటించాల్సిన అవశ్యకత ఎంతైనా ఉందని సూచించారు. గనిలో ఉత్తమ ప్రతిభ కనబర్చిన కార్మికులకు బహుమతులు ప్రధానం చేశారు. అలాగే కార్మికుల భద్రతను దృష్టిలో ఉంచుకుని భద్రతపై కార్మికుల కళాకారుల ద్వారా నాటిక ప్రదర్శన ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. ఈ కార్యక్రమంలో అధికారులు గని ఏజెంట్ రాజేందర్, గని వెల్ఫేర్ ఆఫీసర్ భార్గవ్, నాయకులు టిబిజికేఎస్ ఏరియా వైస్ ప్రెసిడెంట్ సంపత్, మం దమర్రి ఏరియా ఏఐటియూసి బ్రాంచ్ కార్యదర్శి దాగం మల్లేష్, గని టీబీజికేఎస్ ఫిట్ సెక్రటరి తిరుపతి, గని సేఫ్టి సభ్యులు, అధికారులు, కమిటి ఇంజనీర్ వీరన్న, డిప్యూటి మేనేజర్ ప్రభాకర్, డీవై జీఎం కార్పొరేట్, ఆయా కమిటి సంబంధిత కమిటి సభ్యులు, అండర్ మేనేజర్, ఓర్‌మేన్‌లు , సర్దార్‌లు, కార్మికులు, తదితరులు పాల్గొన్నారు.

## రక్షణ సూత్రాలే శ్రీరామ రక్ష

**- మందమర్రి ఏరియా జీఎం చింతల శ్రీనివాస్**

కార్మికులు గనులలో అవలంభించే ఎస్ఎంపి నియమనిబంధనలు తప్పకుండా పాడాలని అవి శ్రీరామరక్ష అని, నిర్లక్ష్యంగా ఉండరాదని రక్షణతో కూడిన ఉత్పత్తి సాధన మన ధ్యేయమని తెలిపారు. కాసిపేట –2 గనిని ప్రత్యేకంగా అభినందించారు. కాసిపేట –2 చేపడుతున్న రక్షణ చర్యలపై ప్రత్యేకంగా అభినందించారు.

## ప్రమాద రహిత గనిగా పేరుతేవాలి

**- కాసిపేట - 2 గని మేనేజర్ రవీందర్**

కార్మికులు ప్రతీ ఒక్కరు ఎస్ఎంపి,ఎస్ఓపి నియమాలు పాటించి గనికి ప్రమాద రహిత గనిగా పేరు తేవాలని , రక్షణతో కూడుకున్న ఉత్పత్తి లక్ష్యంగా ముందుకు సాగాలని ఉత్పత్తి కంటే కార్మికుల రక్షణే ఎంతో ప్రధాన్యమని







# మంచిర్యాల వార్త



## అడవిలో అంబరాన్నంటుతున్న అడవి బిడ్డల దండారి సంబరాలు

మంచిర్యాల ప్రతినిధి, ప్రభాతవార్త :

గిరిజనులు అంతా కలిసి దండిగా జరుపుకునే దండారి పండుగ అడవుల జిల్లా ఆదిలాబాద్ ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా కొనసాగుతుంది. మంచిర్యాల జిల్లా దండెపల్లి మండలం గుడిరేవు గోదావరి నది తీరాన పద్మల్‌పురి కాకోల్ సార్పెన్ ఆలయం వద్ద దండారి ఉత్సవాలు ఎంతో ఘనంగా ఊపందుకున్నాయి. ఉమ్మడి జిల్లా నుండి వందలాది మంది గిరిజనులు కుటుంబ సమేతంగా తరలివచ్చి అమ్మవారిని దర్శించుకున్నారు. దండారి ఉత్సవాల్లో నైవేద్యాలు, ప్రత్యేక పూజలు, పుణ్యస్నానాలు ఆచరించి ప్రదర్శనలు చేసి కాకో అమ్మగారికి అభిషేకం చేశారు. అనంతరం నృత్యాలు చేస్తూ, పిండి వంటలతో నైవేద్యం సమర్పించారు. జిల్లాలోని ఇంద్రవెల్లి, నార్నూర్, ఊట్నూర్ పరిధిలోని గిరిజనులు మందలాదిగా పాల్గొన్నారు. ఆదివాసీ తెగల వంశస్థులు చత్తీస్‌ఘడ్, మధ్యప్రదేశ్, మహారాష్ట్ర, తెలంగాణలోని ఆదివాసీ ప్రాంతాల నుండి భారీగా తరలివస్తున్నారు. దండారి వేడుకల్లో గుస్సాడీ వేషధారణ, రేలారే రేలా ఆటపాటలు, ఆదివాసీ మహిళల ప్రత్యేక పూజలు ఆకట్టుకుంటున్నాయి. ఆదివాసీ సంస్కృతితో దీపావళి పండుగకు ప్రత్యేక ప్రాధాన్యత ఉంది, దీపావళి పండుగ సందర్భంగా జరుపుకునే దండారి పండుగ ఆదివాసీలకు అత్యంత ప్రాధాన్యమైనది దండారి సంబరాలు దీపావళి రోజుతో ముగుస్తాయి.



## డిపెండెంట్ ఉద్యోగులకు నియామక పత్రాలు అందజేత

మందమర్రి, ప్రభాతవార్త :

కమ్యూనికేషన్ సెల్ మందమర్రి ఏరియా ఈ రోజు 17-10-2022 మందమర్రి ఏరియా జనరల్ మేనేజర్ గారి కార్యాలయంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో మందమర్రి ఏరియాలో విధులు నిర్వహిస్తూ వివిధ ఆరోగ్య కారణాల వల్ల మెడికల్ ఇన్వాలిడేషన్ అయినా ఉద్యోగుల డిపెండెంట్‌లకు మందమర్రి ఏరియా జనరల్ మేనేజర్ శ్రీ చింతల శ్రీనివాస్ 05 మందికి నియామక పత్రాలు అందజేయడం జరిగింది.



# రాష్ట్ర స్థాయి పోటీలకు జిల్లా జట్టు





**ఆసిఫాబాద్, ప్రభాతవార్త**

రాష్ట్ర స్థాయి పోటీల్లో కుమ్రం భీం ఆసిఫాబాద్ జిల్లాకు చెందిన ఆశ్రమ పాఠశాల జట్లు పాల్గొనబోతున్నట్లు జోన్‌ఫోర్ కన్వీనర్ మణెమ్మ, జిల్లా క్రీడల అధికారి మధుసూదన్‌లు పేర్కొనానరు. సోమవారం జిల్లా కేంద్రంలో ఈనెల 18 నుండి ఏటూరు నాగారంలో నిర్వహించే రాష్ట్ర పోటీలకు వెళ్లే జట్టును సాగనంపేందుకు జోన్‌ఫోర్ కన్వీనర్ జెండాఊపారు. ఈ సందర్భంగా అధికారులు మాట్లాడుతూ మంగళవారం నుండి గురువారం వరకు ఆశ్రమ పాఠశాలల రాష్ట్ర స్థాయి పోటీలకు జోన్‌ఫోర్ (ఉమ్మడి కరీంనగర్, మంచిర్యాల, ఆసిఫాబాద్) జిల్లాల నుండి వాలిబాల్, కబడ్డీ, ఖోఖో, చదరం, క్యారం, టెన్నిక్వాట్, అథ్లెటిక్స్, అర్చరి జట్లు పాల్గొనబోతున్నట్లు తెలిపారు. గత నెల గత 21 నుండి 23 వరకు ఆసిఫాబాద్ జిల్లా కేంద్రంలో నిర్వహించిన జోనల్ పోటీల్లో ఉత్తమ ప్రతిభ కనబర్చిన క్రీడాకారులను ఎంపిక చేసినట్లు తెలిపారు. ఎంపికైన క్రీడాకారులకు ఈనెల 7 నుండి సంబంధిత క్రీడా శిక్షణకులు, వ్యాయామ ఉపాధ్యాయులతో శిక్షణ ఇప్పించినట్లు తెలిపారు. ఓన్ ఫోర్ నుండి వివిధ క్రీడల్లో పాల్గొనేందుకు 124 మంది బాలికలుఏ, 124 బాలురు, 28 మంది వ్యాయామ ఉపాధ్యాయులు రాష్ట్ర పోటీల్లో పాల్గొనబోతున్నట్లు తెలిపారు. క్రీడాకారులకు టీషర్ట్స్, షాట్, షూస్, సాక్షులను అందించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏసీఎంఓ ఉద్ధవ్, జీసిడీఓ శకుంతల,ఏటీడీఓ క్షేత్రయ్య, వ్యాయామ ఉపాధ్యాయులు కృష్ణమూర్తి,ప్రదానోపాధ్యాయుడు , ధర్మారావు,హెచ్‌డబ్ల్యూఓ శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

# సమస్యలు పరిష్కరించాలని ఎమ్మెల్యేకు వినతి

**ఆసిఫాబాద్‌రూరల్,ప్రభాతవార్త**

గ్రామంలో నెలకొన్న సమస్యలను పరిష్కరించాలని స్తానిక పజ్రలు ఎమ్మెల్యే ఆత్రం సక్కును కోరారు. సోమవారం జిల్లా కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో ఆసిఫాబాద్ గ్రామ పంచాయతీ పరిధిలోని హీరాపూర్ గ్రామస్థులు ఎమ్మెల్యేను మర్యాదపూర్వకంగా కలిసి సమస్యలు పరిష్కరించాలని కోరుతూ వినతిపత్రం అందజేశారు. గ్రామంలో రోడ్డు నిర్మించడానికి నిధులు మంజూరు చేయాలి, ప్రభుత్వ పాఠశాలలో ఉపాద్యాయులను భర్తీచేయాలని కోరారు. దీనికి స్పందించిన ఎమ్మెల్యే త్వరలోనే గ్రామంలో నెలకొన్న సమస్యలను పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు.



# డీలర్లు స్టాక్ విక్రయ రికార్డులు సరిగా సమోదు చేయాలి

**- ఏడీఏ మనోహర్**



**సిర్పూర్(టి),ప్రభాతవార్త**

మండలంలోని లోనవెల్లి గ్రామంలో విత్తన ఎరువుల డీలర్లు రోజువారిగా రిజిస్ట్రర్‌లు, ఇతర వివరాలను సక్రమంగా నమోదు చేయాలని అసిస్టెంట్ డైరెక్టర్ ఆఫ్ అగ్రికల్చర్ కాగజ్‌నగర్ డివిజనల్ అధికారి మనోహర్ అన్నారు. సోమవారం రోజున లోనవెల్లిలో ఎరువుల దుకాణాలను తనిఖీ చేశారు. ఈ సందర్భంగా డీలర్లతో మాట్లాడుతూ స్టాక్ విక్రయాలు, విత్తనాల వివరాలు రైతులకు కావాల్సిన విత్తనాల గురించి అడిగి తెలుసుకున్నారు. విత్తనాలు, ఎరువులు కొరత లేకుండా డీలర్లు చూడాలని అన్నారు. అదే విధంగా గ్రామంలో పంట నమోదులో భాగంగా ఏ ఏ పంటలు వేశారని తనిఖీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఏఈఓ శ్రీనివాస్, రైతులు పాల్గొన్నారు.

# దళితబంధును పగడ్బందీగా నిర్వహించాలి

**ఆసిఫాబాద్‌రూరల్,ప్రభాతవార్త**



ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన దళిత బందు పథకంను పగడ్బందీగా అమలు చేయాలని టీఎస్ ఎమ్మార్పిఎస్ జిల్లా అధ్యక్షుడు అంబాల రవి డిమాండ్ చేశారు. సోమవారం జిల్లా కేంద్రంలోని స్థానిక అంబేద్కర్ చౌక్ వద్ద నిరసన వ్యక్తం చేశారు. అనంతరం జిల్లా కలెక్టర్ రాహుల్‌రాజ్‌కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దళితబంధు ద్వారా దళిత కుటుంబానికి రూ. 10లక్షలు ఇచ్చి ఆర్థికంగా నిలబడేలా ప్రభుత్వం ఈ పథకం తీసుకొచ్చినట్లు తెలిపారు. కానీ ఈ పథకం మధ్యవర్తులు, ప్రజా ప్రతినిదులతో నిజమైన అర్హులకు అందడం లేదని ఆరోపించారు. ఈ పథకంను ఇల్లు, భూమి లేని వారికి అమలు చేయాలని , దళిత బంధు పథకంలో ఎమ్మెల్యేల ప్రమేయం తొలగించాలని పలు డిమాండ్‌లు చేశారు. ఈ కార్యక్రమంలో టీఎస్ ఎమ్మార్పిఎస్ రాష్ట్ర కార్యదర్శి మల్లేష్, జిల్లా నాయకులు ధర్మయ్య, లక్ష్మణ్,జయరాజ్, రంజిత్, రాజు, తదితరులు ఉన్నారు.

## కుమ్రంభీం ఆసిఫాబాద్ వార్త



# నేడు కొలాం వీర రత్న కుమ్రం సూరు వర్ధంతి

**- ఏర్పాట్లు పూర్తి, కార్యక్రమం విజయవంతం చేయాలని ఆయా సంఘాల పిలుపు**

**జైనూర్,ప్రభాతవార్త**

ఆదిమ గిరిజనుల ఆరాధ్య దైవం, వీర రత్న కుమ్రం సూరు వర్ధంతి మంగళవారం జంగాంలో నిర్వహించనున్నార.ఉ ఇప్పటికే ఏర్పాట్లు పూర్తి కాగ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఆయా సంఘాల నాయకులు పిలుపునిచ్చారు. సోమవారం తుడుందెబ్బ జిల్లా ప్రధాన కార్యదర్శి ఆత్రం శంకర్, కొలాం సంఘం జైనూర్, సిర్పూర్ యు మండలాల అధ్యక్షుడు ఆత్రం రాజులు వేరు వేరు సందర్భాల్లో విలేకరులతో మాట్లాడారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కొలాం గిరిజనుల ఆరాధ్య దైవం కుమ్రం సూరు వర్ధంతి మంగళవవారం మండలంలోని జంగాం గ్రామ చౌరస్తాలో నిర్వహించనున్నారని తెలిపారు. ఈ కార్యక్రమానికి అధిక సంఖ్యలో ప్రజలు, ఆయా సంఘాల నాయకులు, ప్రజా ప్రతినిధులు, కొలాం సమాజ పెద్దలు పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.

# సీజనల్ వ్యాధులు ప్రబలకుండా జాగ్రత్తలు తీసుకోవాలి

**ఆసిఫాబాద్‌రూరల్,ప్రభాతవార్త**

సీజనల్ వ్యాధులు ప్రబలకుండా ప్రజలు జాగ్రత్తలు తీసుకోవాలని డీఎంహెచ్ఓ ప్రభాకర్‌రెడ్డి పేర్కొన్నారు. జిల్లా కేంద్రంలోని స్థానిక డీఎంహెచ్ కార్యాలయంలో గ్లోబల్ అండ్ వాషింగ్ డేను పురస్కరించుకుని ఏర్పాటు చేసిన కార్యక్రమంలో పాల్గొని మాట్లాడారు. చేతులు పరిశుభ్రంగా ఉంచుకోవాలని, సబ్బుతో చేతులను కడగడం వల్ల ఆరోగ్యంగా ఉంటామని తెలిపారు. అదే విధంగా పరిసరాల పరిశుభ్రతను పాటించాలని సూచించారు. అనంతరం గ్లోబల్ అండ్ వాషింగ్‌డే కు సంబంధించిన వాల్ పోస్టర్లను సిబ్బంది కలిసి ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో డిప్యూటి డీఎంహెచ్ఓ సుధాకర్ నాయక్, డీక్యూఎం సాయికుమార్, కేర్ ఇండియా జిల్లా కో కన్వీనర్ సైదులు, సభ్యులు గౌతమ్, వెంకటేశ్వర్లు, సంజీవ్, ప్రశాంత్, తదితరులు పాల్గొన్నారు.



# పంచాయతీ అవార్డులకు పోటీ పడాలి

**- జిల్లాలోని 255 పంచాయితీలు పోటీలో పాల్గొనాలి**

**- రాజన్న సిరిసిల్ల జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి**

**సిరిసిల్ల బ్యూరో, అక్టోబర్ 17, ప్రభాతవార్త :** దేశ వ్యాప్తంగా పంచాయితీలకు ఏటా ఇచ్చే అవార్డులకు జిల్లాలోని అన్ని పంచాయితీలు పోటీ పడాలని జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి పిలుపునిచ్చారు. కలెక్టరేట్‌లో సోమవారం జాతీయ పంచాయితీ అవారునడ కార్యాచరణపై జిల్లా అధికారులతో కలెక్టర్ సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలోని 255 గ్రామ పంచాయితీలు ఈ పోటీలో పాల్గొనాలని 9 కేటగిరిల్లో అవార్డుల ఎంపిక ఉంటుందని తెలిపారు. గ్రామ, జిల్లా, రాష్ట్ర, జాతీయ స్థాయిలో పోటీలు ఉంటాయన్నారు. పేదరిక నిర్మూలన, మెరుగైన జీవన విదానం గల గ్రామ పంచాయితీ, ఆరోగ్య గ్రామ పంచాయితీ, పిల్లలకు స్నేహ పూర్వక గ్రామ పంచాయితీ, సమృద్ధి జలసిరుల గ్రామ పంచాయితీ, స్వచ్ఛ, హరిత గ్రామ పంచాయితీ, మౌలిక వసతుల్లో స్వయం సమృద్ధి గ్రామ పంచాయితీ, సామాజిక భద్రతలో గ్రామ పంచాయితీ, గుడ్ గవర్నన్స్(పాలనలో పారదర్శక గ్రామ పంచాయితీ), మహిళా స్నేహశీలి గ్రామ పంచాయితీ తదితర తొమ్మిది కేటగిరిల్లో పోటీలుంటాయని కలెక్టర్ వివరించారు. ఈ నెల 10 నుంచి ఆన్‌లైన్ ద్వారా దరఖాస్తుల ప్రక్రియ ప్రారంబమైందని 30న ముగుస్తుందని తెలిపారు. సంబందిత ప్రభుత్వ శాఖలు ఆయా ప్రగతి



నివేదికలతో పాట సంబందించిన పోటోలు, వీడియోలు, నివేదికలు ప్రశ్నావళి ఆదారంగా జోడించాలన్నారు. ఇంకా వర్షాలు కురుస్తున్న దృష్ట్యా సీజనల్ వ్యాదులు, జ్వరాలు రాకుండ ఉండేందుకు మున్సిపల్, పంచాయితీ అధికారులు క్రమం తప్పకుండ డ్రైడేను చేపట్టాలని అన్నారు. పారిశుద్యంపై ప్రత్యేక దృష్టి సారిస్తూ నీరు నిలువ లేకుండ చూడాలని కలెక్టర్ పేర్కొన్నారు. మన ఊరు మన బడి కార్యక్రమం కింద జిల్లాలోని పాఠశాలల్లో చేపట్టిన పనులు సాద్యమైనంత త్వరగా పూర్తి చేయాలని ఆదేశించారు. ప్రతి శుక్రవారం మండల ప్రత్యేక అధికారులు క్షేత్ర స్థాయిలో పనుల పురోగతిని పరిశీలించి వేగవంతం చేయ్యలన్నారు. ఇంకా ప్రారంబం కాని పనులు వెంటనే ప్రారంభం అయ్యేల చర్యలు తీసుకోవాలని కలెక్టర్ పెర్కోన్నారు.

# ప్రజావాణి దరఖాస్తులను వెంటనే పరిష్కరించాలి

**- జిల్లా కలెక్టర్ డాక్టర్ ఎస్.సంగీత సత్యనారాయణ**



**పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త:** ప్రజావాణిలో సమర్పించిన దరఖాస్తులను వెంటనే పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ ఎస్.సంగీత సత్యనారాయణ జిల్లా అధికారులను ఆదేశించారు. సోమవారం ప్రజావాణి కార్యక్రమంలో భాగంగా సమీకృత జిల్లా కలెక్టరేట్ సమావేశ మందిరంలో జిల్లా కలెక్టర్ డాక్టర్ ఎస్.సంగీత సత్యనారాయణ అదనపు కలెక్టర్లు వి.లక్ష్మినారాయణ, కుమార్ దీపక్‌లతో కలిసి ప్రజల నుంచి అర్జీలను స్వీకరించారు. ప్రజావాణి దరఖాస్తులను పెండింగ్‌లో ఉంచుకుండా వెంటనే పరిష్కరించాలని, తిరస్కరించిన పక్షంలో తిరస్కరణకు గల కారనాలను వివరంగా తెలుపుతూ అర్జిదారునికి అందజేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధికారులు తదితరులున్నారు.

# ప్రజావాణి సమస్యలను వెంటనే పరిష్కరించాలి

**- జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి**

**సిరిసిల్ల టౌన్ ప్రభాతవార్త:** ప్రజావాణిలో వచ్చిన ఫిర్యాదులను సంబంధిత అధికారులు వెంటనే పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి అన్నారు.సోమవారం జిల్లా సమీకృత కార్యాలయంలో నిర్వహించిన ప్రజావాణిలో 36 ఫిర్యాదులను జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి స్వీకరించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ సమస్యలను పరిష్కరించడంలో అధికారులు క్షేత్ర స్థాయిలో విచారించి పరిష్కరించాలని అన్నారు.ధరణి సమస్యలను రెవిన్యూ అధికారులు క్షేత్ర స్థాయిలో పరిష్కరించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ సత్యప్రసాద్, ఖీమాన్యనాయక్, అర్‌డివో శ్రీనివాస్‌రావు, పవన్‌కుమార్.

**- ప్రజావాణిలో ఔన్నత్యం చాటిన జిల్లా కలెక్టర్**

ప్రజావాణిలో నడవలేని వృద్ధ దంపతుల దగ్గరికి వెళ్లి వినతులు స్వీకరించారు.జిల్లా కలెక్టర్ కార్యాలయంలో జరిగే ప్రజావాణిలో కార్యక్రమంలో ఫిర్యాదు చేయడానికి వృద్ధ దంపతుల వచ్చారు.కనీసం నడవడం చేతగాని పరిస్థితుల్లో ఉన్న వారిని చూసి చలించిపోయిన జిల్లా కలెక్టర్ స్వయంగా వృద్ధదంపతులు వద్దకు వెళ్లి సమస్య అడిగి తెలుసుకున్నారు. పట్టణాంలోని సంజీవ్‌నగర్ చెందిన వృద్ధురాలు కాసర్ల లక్ష్మి



తన భర్త వెంకటేశం బ్రెయిన్‌లో రక్తం గడ్డ కట్టి పెరాలసిస్ బారిన పడ్డారని తెలిపారు.తలకు రెండు సార్లు ఆపరేషన్ జరిగిందని వివరించారు.ఆనారోగ్యం బారిన పడ్డ విషయం తెలుసుకొని తమ ఇంటికి అద్దెకు ఇచ్చిన యజమాని ఇంటి నుంచి వెళ్ళమని అన్నారని అన్నారు.గూడు ఆర్థిక ఆదారం లేని తమకు డబుల్ బెడ్ రూం ఇల్లు,పెన్షన్ మంజూరు చేయాలని విజ్ఞప్తి చేశారు. కలెక్టర్ వెంటనే స్పందించి మున్సిపల్ కమిషనర్ సమ్మయ్యకు అదేశించారు.





# డబ్బుతో రాజకీయాలు చేసే వాళ్ళం కాదు

**- ప్రజల మద్దతుతో ఉన్న పార్టీ తెరాస పార్టీ**

**- చండూరు మండలం బోడంగి పర్తిలో మంత్రి కొప్పుల ఈశ్వర్ ప్రచారం**



**జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :** మునుగోడు ఉప ఎన్నికల ప్రచారంలో భాగంగా టిఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డికి మద్దతుగా చండూరు మండలం బోడంగిపర్తిలో ప్రచారంలో పాల్గొన్న రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి కొప్పుల ఈశ్వర్ ప్రచారం చేపట్టారు. నేలపై కూర్చొని గ్రామస్తులు చెప్పిన సమస్యలు విన్న మంత్రి కొప్పుల.... ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ డబ్బుతో రాజకీయాలు చేసే వాళ్ళం కాదు,ప్రజల మద్దతుతో గెలిచామని మళ్లీ ఎన్నికలు వస్తాయి,మళ్లీ బిజెపి,కాంగ్రెస్ పార్టీలు ఓట్లు కొనవచ్చని అనుకుంటున్నాయి.ఈ ఎన్నికల్లో అలాంటి వారిని ప్రజలు నమ్మరన్నారు.తెలంగాణ రాష్ట్రం ఏర్పాటు కాకముందు గత పాలకులు ఫ్లోరైడ్‌తో బాధపడుతున్న నల్గొండ జిల్లాను పట్టించుకోలేదు.తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు కాకముందు గత పాలకులు ఫ్లోరైడ్‌తో బాధపడుతున్న నల్గొండ జిల్లాను పట్టించుకోలేదు.తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు అయిన వెంటనే ఫ్లోరైడ్ రహిత నీటిని అందించేందుకు ముఖ్యమంత్రి కేసిఆర్ మిషన్ భగీరథ అమలు చేసి,మంచి నీటిని అందించారు.ఒక విజన్ ఉన్న ముఖ్యమంత్రి కెసిఆర్ అని కొప్పుల అన్నారు.ఈ ఎన్నికలు ఎందుకు వచ్చాయో ప్రజలకు పూర్తిగా అర్థం అయింది,అందుకే రాజగోపాల్‌రెడ్డి ఎందుకు రాజీనామా చేయవలసి వచ్చిందో,ఎవరికోసం రాజీనామా చేశారని ప్రజలు నిలదీయాలని అన్నారు.18 వేల కోట్లు ప్రజలకు పంచి ఇస్తాడా,ఒక్కఓటు కూడా రాజగోపాల్‌రెడ్డికి వేయవద్దని మంత్రి అన్నారు.తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం వచ్చాక ముఖ్యమంత్రి కెసిఆర్ ప్రత్యేక చోరీలతో పేదలు ముఖ్యంగా దళిత వర్గాల విద్యార్థులు రెసిడెన్షియల్ స్కూల్స్ ప్రారంభించిన ఘనత తెలంగాణ ప్రభుత్వానికే దక్కుతుంది అని అన్నారు.ఈ ఉప ఎన్నికల్లో తెరాస అభ్యర్థి కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డిని భారీ మెజారిటీతో గెలిపించి,కెసిఆర్‌కు బహుమతిని ఇద్దామని మంత్రి అన్నారు.



# వాతావరణ కాలుష్యం ఏర్పడకుండా ఉండాలంటే తడిచెత్త, పొడిచెత్తలను వేరుచేసి ఇవ్వాలి

**- పట్టణంలోని అన్ని వార్డుల గృహిణులకు అవగాహన కల్పించాలి**

**- జగిత్యాల మున్సిపల్ చైర్‌పర్సన్ డా.భోగ శ్రావణిప్రవీణ్**

**జగిత్యాల బ్యూరో, ప్రభాతవార్త :** మున్సిపల్ శాఖ మంత్రి కల్వకుంట్ల తారక రామారావు ఆదేశాలు,కమిషనర్,డైరెక్టర్ ఆఫ్ మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్, హైదరాబాద్ యొక్క ఆదేశాల మేరకు "స్వచ్ఛ భారత్ మిషన్ అర్బన్" కార్యక్రమంలో భాగంగా తేదిః17-10-2022 నుండి 22-10-2022 వరకు పట్టణములోని ప్రజలకు వారి ఇంటి యందు తడి,పొడి చెత్త వేరుచేసి మున్సిపల్ పారిశుద్ధ్య వాహనములకు అందించుటకు ప్రజలకు అవగాహన కల్పించడానికి సోమవారం తేది:17-10-2022 రోజున పురపాలక సంఘ కార్యాలయంలోని సమావేశ మందిరంలో మెప్మా రిసోర్స్ పర్సన్‌లకు సమావేశం ఏర్పాటు చేసి తదనంతరం పాత బస్టాండ్ యందు ప్రజలకు అవగాహన కల్పించిన మున్సిపల్ చైర్‌పర్సన్ డా.భోగ శ్రావణిప్రవీణ్. చైర్‌పర్సన్ మాట్లాడుతూ తడి, పొడి చెత్త వేరు చేయడంలో గృహిణీల పాత్ర ప్రధాన భూమిక పోషిస్తుందని, వారికి అవగాహన కల్పించుటకు మెప్మా రిసోర్స్ పర్సన్లు, కౌనిలర్ల సహకారంతో మీమీ వార్డులల్లో ఉన్న గృహిణులకు వారి ఇంటి యందు తడి,పొడి చెత్త వేరు చేయుటకు





అవగాహన కల్పించుటకు కోరినారు.అదేవిధంగా పట్టణ ప్రజలందరూ తప్పనిసరిగా మీమీ ఇంటి యందు పురపాలక సంఘ కార్యాలయం నుండి మీకు ఇవ్వబడిన ఆకుపచ్చ రంగు డబ్బాలో తడి చెత్తను,నీలం రంగు డబ్బాలో పొడి చెత్తను వేరు చేసి మీ ఇంటి ముందుకు వచ్చు మున్సిపల్ పారిశుద్ధ్య వాహనాలకు అందించి పర్యావరణానికి హాని కలిగించకుండా సహకరించగలరని మనవిచేశారు. తడి,పొడి చెత్త వేరు చేసి ఇవ్వకపోవడం వల్ల డంపింగ్ యార్డులు మొత్తం నిండి పోయి పర్యావరణానికి హాని కలిగి, వాతావరణ కాలుష్యం ఏర్పడి దీని వలన ప్రజలు చాలా అనారోగ్యానికి గురయ్యే అవకాశం ఉంటుందని తెలియజేశారు.ఎమ్మెల్యే డా.సంజయ్ కుమార్ ఇదివరకే డంపింగ్ యార్డులను సందర్శించి డంపింగ్ యార్డులు పూర్తిగా నిండిపోయినవని గుర్తించి తడి,పొడి చెత్త వేరు చేయుటకు పట్టణంలోని అన్ని వార్డుల్లో ప్రజలకు అవగాహన కల్పించుటకు వివిధ కార్యక్రమాలను చేపట్టుటకు ఆదేశించారు. ఇట్టి కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ జి.గంగాధర్, టిపిఓ ప్రవీణ్, మెప్మా ఎఓ శ్రీనివాస్ గౌడ్, డిఎంసి సునిత, టిఎంసి. రజిత, కమ్యునిటీ ఆర్గనైజర్లు, రిసోర్స్ పర్సన్లు వీరి వెంట ఉన్నారు.